

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

29-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 150 పేజీలు: 8+16 వెల: 6.50


కెసిఆర్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు: తీర్పు రిజర్వు 2లో

'నీట్'పై దద్దరిల్లిన ఉభయ సభలు 5లో

### జస్టిస్ ఘోష్ విచారణ

# గడువు పొడిగింపు!

## రేపటితో ముగియనున్న కాళేశ్వరం విచారణ

**హైదరాబాద్, జూన్28,ప్రభాతవార్త:** జస్టిస్ పినాకిని చంద్రఘోష్ న్యాయవిచారణ గడువు పొడగించాల్సిన అనివార్యత నెలకొంది. జూన్ 30లోగా వందరోజుల్లో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరినప్పటికి లోక్‌సభ ఎన్నికలు దేశవ్యాప్తంగా ఏడు దశల్లో మే 7వరకు జరగడంతో ఎన్నికల కోడ్ కారణంగా విచారణ సకాలంలో ప్రారంభించలేకపోయారు. మేడిగడ్డ బ్యారేజి ఏడో బ్లాక్ కుంగి పియర్స్ గేట్లు దెబ్బతినడం, అన్నారం బ్యారేజికి బంగపడటం సుందిళ్ల బ్యారేజికి వూట వుబికి రావడం వంటి సమస్యలు తలెత్తడంతో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పిసి ఘోష్‌తో న్యాయ విచారణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఎన్నికల కోడ్ కారణంగా న్యాయ మూర్తికి సకాలంలో ప్రభుత్వ ఉత్తర్వులు అందించ డంలో రాష్ట్ర యంత్రాగం విఫలమైంది. సుమారు 41రోజులు ఆలస్యంగా పని మొదలు పెట్టడమే కాకుండా క్షేత్రస్థాయిలో కూడా ఎర్రటి ఎండను కూడా లెక్కచేయకుండా ఆయన వెళ్లి ప్రత్యక్షంగా మూడుబ్యారేజిలనుపరిశీలించారు.

సిడిఎస్ చీఫ్‌ఇంజనీర్ మోహన్‌రావును ఆ విభాగం లోని ఎస్ఇలను ఇఇలు, స్పెషల్‌న డిజైన్ ఇంజనీర్లను హైడ్రోలాజి ఇన్వెస్టిగేటర్లను బ్యారేజి నిర్మాణస్థల ఎంపిక, డిజైన్ల ఖరారు వంటి అంశా లపై ఆయన సమగ్ర విచారణచేశారు. నిర్మాణ సమయంలో జరిగిన ఆటంకాలు లేదా అభ్యంత రాలు వంటి అంశాలనుకూడా జస్టిస్ రికార్డు చేసు కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో అను సంధానమైన అన్ని రిజర్వాయర్లపై క్షేత్ర స్థాయిలో పూర్తిగా అవగాహన పెంచుకొని నీటిపారుదల ఉన్నతాధికా రులు, ఎన్‌డిఎస్‌ఏ, సిడబ్లుసి ఇంజినీర్లు ఇతర మేధావు లను ఆయన కలుసుకొని పూర్తిగా మేడిగడ్డపై సమీక్షచేశారు.

# మహిళకు పిసిసి పీఠం?



శుక్రవారం న్యూఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య-'2'లో

## తనకు అభ్యంతరం లేదన్న సిఎం రేవంత్

## బి-ఫాంపై గెలిచిన వారికే మంత్రి పదవులు

## విస్తరణలో నలుగురికే అవకాశం

## కేంద్ర బడ్జెట్ తర్వాతే రాష్ట్ర బడ్జెట్

## ఢిల్లీలో మీడియాతో సిఎం చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్28:** కాంగ్రెస్ బి-ఫామ్ మీద గెలిచినోళ్లకే మంత్రి పదవులు దక్కుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పిసిసి చీఫ్, కేబినెట్ విస్తరణ నిర్ణయాలు ఒకేసారి ఫైనల్ అవుతాయని వివరిం చారు. శుక్రవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ, కొత్త టిపిసిసి చీఫ్ నియామకంపై ఆయన క్లారిటీ ఇచ్చారు. పిసిసి చీఫ్ నియామకంపై సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్రానికి రూ.7లక్షల కోట్లకు పైగా అప్పులు ఉన్నాయని, వాటి వడ్డీల్లో ఏ మాత్రం తగ్గినా ప్రతి ఏటా వెయ్యి కోట్లు ప్రభుత్వానికి ఆదా అవుతుందని చెప్పారు. కెసిఆర్ చేసిన తప్పుడు తాము చేయబోమని, ఐఏఎస్,ఐపిఎస్ అధికారుల పోస్టింగ్స్ రూల్స్ బ్రేక్ చేయదల్చుకోలేదన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని, సర్‌ప్లస్ పవర్ కొంటున్నామని సిఎం వెల్లడించారు. ఫ్రీజర్నీ పథకంలో >>2



శుక్రవారం ఢిల్లీ విమానాశ్రయంలో కూలిన టెర్మినల్‌ను పరిశీలిస్తున్న పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు 2లో

# జులై 18 నుంచి డిఎస్సీ పరీక్షలు

## షెడ్యూలు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్28:** తెలంగాణలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్సీ(టిఎస్ డిఎస్సీ 2024) పరీక్షకు పూర్తి షెడ్యూల్ విడుదలైంది. జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డిఎస్సీ పరీక్షలు నిర్వహించ నున్నారు.

సిబిఆర్‌టీవ విధానంలో రోజుకు రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరగనున్నాయి. జులై 18న మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష, సెకండ్ షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్ష నిర్వహిస్తారు. జులై 19 నుంచి 22 వరకు వివిధ మాధ్యమాల ఎస్జీటీ పరీక్షలు జరుగుతాయి. జులై 20న ఎస్‌జిటీ,సెకండరీ గ్రేడ్ ఫిజికల్,స్పెషల్ ఎడ్యుకేషన్,జులై 22న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్, జులై 24న స్కూల్ అసిస్టెంట్ బయలాజికల్ సైన్స్, 25న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఉర్దూ,మరాఠీ పరీక్షలు, జులై 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష,జులై 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 2,79 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.



శుక్రవారం సౌత్‌గ్లాస్ కంపెనీలో బ్లాస్ట్ అయిన గ్యాస్ పరికరాలు 2లో

# గ్లాస్ కంపెనీలో భారీ పేలుడు

## ఐదుగురు దుర్మరణం, పదిమందికి తీవ్ర గాయాలు






ఢిల్లీలో కురుస్తున్న వర్షాలకు రోడ్లపైకి భారీగా చేరిన వరదనీరు

# జలదిగ్బంధంలో ఢిల్లీ

## దేశీయ విమాన సర్వీసులు రద్దు

### టెర్మినల్-1 పైకప్పు కూలడంతో ఆరుగురికి గాయాలు, ఒకరి మృతి

### ఢిల్లీ మంత్రుల నివాసాల్లోకి వరద నీరు

**న్యూఢిల్లీ,జూన్ 28:** దేశరాజధాని ఢిల్లీనగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజధాని నగరానికి నైరుతి తీవ్రత ఎక్కువగా ఉంది. పలుప్రాంతాల్లోకి పెద్ద మొత్తంలో వరదనీరు వచ్చింది. గడచిన 24 గంటల్లో సప్దర్‌జంగ్‌లో 228.1 మిల్లీమీటర్ల వానపడింది. ముందురోజరాత్రి కేవలం మూడు గంటల్లోనే 148.5 మిల్లిమీటర్ల వర్షంకురిసింది. చాలా కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. ఇందిరాగాంధీ విమానాశ్రయంలో రాకపోకలు నిలిచాయి. స్పైస్‌జెట్; ఇండిగో సర్వీసులను రద్దుచేసింది. దక్షిణ ఢిల్లీలో గోవిందపురం ప్రాంతంలో వరదనీరు భారీ స్థాయిలోచేరింది. మింటో రోడ్డులో ఒక ట్రక్కు పూర్తిగా నీటమునిగిపోయింది. మరోవారంరోజులపాటు ఇక్కడ వాతావరణం మేఘావృతంగానే ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. 30వ తేదీ భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. నగరంలో చాలా ట్రాఫిక్‌సమస్యలు తలెత్తడంతో ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందికరమైన మార్గాల వివరాలను సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. శాంతివన్‌నుంచి ఐఎస్‌బిటివరకూ ఔటర్‌రింగ్‌రోడ్డు రెండువైపులాప్రయాణించలేని పరిస్థితి ఉందని వెల్లడించారు. సబ్‌వేల్లో కూడా ట్రాఫిక్‌కు ఇబ్బందులున్నాయి. విమానాశ్రయంలోటెర్మినల్ వన్ పైకప్పు కొంతభాగం కూలిపోయింది. ఒకరు మృతిచెంది, ఆరుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఫైర్‌సిబ్బంది సకాలంలో అక్కడకు చేరుకుని శిథిలాల కింద ఉన్న వ్యక్తిని రక్షించారు. కాగా ఢిల్లీకి నీటి ఎద్దడి పరిష్కరించాలంటూ ఇటీవల నిరాహార దీక్షచేసిన ఆప్‌నేత ఢిల్లీ జలమంత్రి అతిశీ ఇల్లుకూడా వర్షపునీటమునిగింది. తన ఇంట్లోని సామాన్లన్నీ పాడయిపోయాయని కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు శశిథరూర్ ఎక్స్‌లో పోస్టుచేసారు. కరెంటు షాక్‌ల నివారణకు విద్యుత్‌సరఫరా నిలిపివేసారని డ్రైనేజీలు మూసుకుపోవడంతో వర్షపునీరు బయటకు వెళ్లేపరిస్థితి లేకుండాపోయిందని ఆయన అన్నారు.

**ఎంపిని ఎత్తుకొని తెచ్చి కారులో ఎక్కించారు**

సమాజ్‌వాదిఎంపి రామ్‌గోపాల్ యాదవ్‌నూయన సిబ్బంది ఎత్తుకునికారులో కూర్చోబెట్టారు. లోథిఎస్టేట్‌ప్రాంతంలోని ఆయన నివాసం వద్ద నీరు నిలిచిపోవడంతో సిబ్బంది ఆయన్ను ఎత్తుకెళ్లి కారులో కూర్చోబెట్టారు. పార్లమెంటుకువెళ్లేందుకే ఇదంతా అని యాదవ్ వెల్లడించారు. తన ఇల్లంతా నీటితో నిండిపోయిందని, రెండురోజులక్రితమే వేసినఫ్లోరింగ్ మొత్తం పాడయిందన్నారు. ఢిల్లీ కౌన్సిలర్ బిజెపి నేత రవీందర్‌సింగ్‌నేగి మాట్లాడుతూ అన్ని కాలువలు పొంగి పొర్లుతున్నాయని, వర్షాకాలానికిముందు వాటిలోపేరుకుపోయిన చెత్తను తీయకపోవడమే ఈపరిస్థితికి కారణమన్నారు.

# మహిళకు పిసిసి పీఠం?

>> ఆర్టీసి గటెక్కిందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత లేదని కేవలం పంపిణీలో అంతరాయాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. కేంద్ర బడ్జెట్ పెట్టిన రెండు రోజుల తర్వాత రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ఉంటాయని వెల్లడించారు.

**మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల పెరిగిన రెవెన్యూ**

మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల రెవెన్యూ పెరిగిందన్నారు. ఆర్టీసికి ప్రతి నెలా రూ.350 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. 30శాతం నుంచి ఆక్యుపెన్సీ రేషియో 80శాతానికి పెరిగిందని చెప్పారు. దీనివల్ల ఆర్టీసికి నిర్వహణ నష్టాలు తగ్గుతాయని అన్నారు. గత అప్పులతో సంబంధం లేకుండా చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక లాభాలతో ఆర్టీసి నడుస్తోందన్నారు. అలాగే రాష్ట్ర ఖాజానాకు ఆర్థిక భారం ఉన్నా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, రైతు రుణమాఫీ తర్వాత రైతుబంధు ఇతర పథకాలపై దృష్టి పెడతామన్నారు. మండలాలు రెవెన్యూ డివిజన్ విషయంలో కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. అసెంబ్లీలో చర్చించి బడ్జెట్ సమావేశాల తర్వాత కమిషన్ నియమిస్తామన్నారు. బీసీ కమిషన్ పదవీకాలం ఆగస్టులో పూర్తవుతుందని, కొత్తవారిని నియమించిన తర్వాత కులగణన చేస్తామన్నారు. రాష్ట్రం రూ.7లక్షల కోట్ల అప్పుల్లో ఉంది, మరో లక్ష కోట్ల వరకు పెండింగ బిల్స్ ఉన్నాయని, నెలకు రూ.7వేల కోట్ల అప్పులు కడుతున్నామన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు నెలకు రూ.6,500 కోట్లు కట్టేవారు, రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ వడ్డీకి తీసుకున్న రుణాలు తక్కువ వడ్డీకి మార్చుకునే పనిలో ఉన్నామన్నారు. ఇందుకు కేంద్రంతో సంప్రదింపులు చేస్తున్నామని, 7 నుంచి 11శాతం వడ్డీ వరకు రుణాలు తీసుకు వచ్చారని పేర్కొన్నారు. బడ్జెట్‌కు ముందే రాష్ట్రానికి కావాల్సిన అంశాలు కేంద్రం దృష్టిలో ఉంచి ఎక్కువ నిధులు పొందే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పంట రుణాలు మాత్రమే మాఫీ అవుతాయి తప్ప బంగారంపై తీసుకున్న రుణాలకు కాదని సిఎం స్పష్టం చేశారు.

మంత్రివర్గ విస్తరణ, పిసిసీ అధ్యక్ష ఎంపికపై చర్చలు ప్రారంభమయ్యాయని, పార్టీ పెద్దలు సమాలోచనలు చేస్తున్నారని, ఎవరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి, ఎవరికి పిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలి అనేది పార్టీ పెద్దలే నిర్ణయిస్తారని తెలిపారు. పిసిసి రేసులో ఎవరైనా ఉండొచ్చని, ఈ ఎంపికలో సామాజిక న్యాయం అనేది తప్పనిసరిగా ఉంటుందని, బీసీలు, ఎస్సీలు,ఎస్టీలు, మహిళలు, ఇబిసిల్లో ఎవరినైనా ఎంపిక చేయవచ్చు, మహిళకు పిసిసి అధ్యక్ష పదవి ఇస్తే బాగుంటుందన్న ప్రశ్నకు ఇస్తే బాగుంటుందని సిఎం చెప్పారు. కాంగ్రెస్ బీఫారం మీద గెలిచిన వారికి మంత్రి పదవుల్లో స్థానం ఉంటుందన్నారు. ఫిరాయింపులకు తెలంగాణ ఒక్కటే ప్రత్యేకం కాదు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్‌లో ఎమ్మెల్యేలు ఫిరాయించారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నలుగురు టిడిపి రాజ్య సభ ఎంపీలతో ఏకంగా పార్టీనే బిజెపి విలీనం చేసుకుందని చెప్పారు. ఉచిత పథకాలను తప్పు పట్టడం సరికాదని, అవసరం ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందాలి తప్ప సంపన్నులకు కాదని తెలిపారు. పదేళ్లలో రూ.16లక్షల కోట్లు కార్పొరేటర్లకు మాఫీ చేస్తే ఎవరు ప్రశ్నించరు. కానీ మహిళలు, రైతులకు, పేదలకు ఇస్తే మాత్రం తప్పుపడుతున్నారని వ్యాఖ్యానించారు.

కాగా ఓవైపు బిఆర్ఎస్‌నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్న తరుణంలో కాంగ్రెస్ బి-ఫామ్‌పై గెలిచిన వారికే మంత్రి పదవులు అన్న సిఎం వ్యాఖ్యలు ఆసక్తిగా మారాయి. బిఆర్ఎస్ నుంచి చేరిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మంత్రి పదవులు ఆశించినట్లు సమాచారం. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఫామ్ మీద గెలిచినవాళ్లకే మంత్రి పదవులు ఇవ్వాలన్న నిర్ణయాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం వెల్లడించడంతో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలు నిరాశకు గురయ్యే అవకాశం ఉంది. తనకు సమాచారం లేకుండా స్థానిక ఎమ్మెల్యేను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తాజాగా అలకవహించడంపై అధిష్ఠానం దృష్టి సారించింది. కాంగ్రెస్ ఎమ్మెల్సీల నుంచి ఒకరిద్దరికి మంత్రి పదవులు ఇస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో కేబినెట్ విస్తరణలో ఒకేసారి ఆరుగురికి చోటు కల్పించకుండా నాలుగు మంత్రి పదవుల భర్తీ చేసి, మరో 2 మంత్రి పదవుల భర్తీ పెండింగ్‌లో పెట్టనున్నట్లు సమాచారం.

**క్లయిమాక్స్‌కు పిసిసి చీఫ్ ఎంపిక ప్రక్రియ**

తెలంగాణకు కొత్త పిసిసి చీఫ్ ఎంపిక అంశం దాదాపు చివరి దశకు చేరినట్లు తెలుస్తోంది. రెండు, మూడు రోజులుగా రాష్ట్ర అగ్రనాయకులంతా ఢిల్లీలోనే ఉంటూ అదిష్ఠానంతో చర్చలు జరుపుతున్నారు. పిసిసి చీఫ్ పదవిని బీసీలకే ఇస్తారనే ప్రచారం రాష్ట్ర రాజకీయాల్లో జోరుగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ పదవిని దక్కించుకోబోతున్న లక్కీ లీడర్ ఎవరనేది చర్చగా మారింది. పిసిసి విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయాన్ని తీసుకున్న అధిష్ఠానం మిగతా సీనియర్ నేతల ఫీడ్ బ్యాక్‌ను సైతం సేకరిస్తోంది. పిసిసి రేసులో బీసీలతో పాటు ఎస్సీ నేతలు, ఎస్టీ నేతలు సైతంఉన్నారు. అయితే పిసిసి దక్కనివారికి ఎలాంటి పదవులు ఇవ్వాలనే దానిపై అధిష్ఠానం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.



పివి జయంతి సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి ఉత్తమ్ తదితరులు

## కాంగ్రెస్‌లో చేరిన చెవేళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్28:** బిఆర్ఎస్ పార్టీకి షాక్‌ల మీద షాకులు ఇస్తూ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు రోజురోజుకీ జోరందుకున్నాయి. వరుసగా ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. శుక్రవారం బిఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన అధికారి పార్టీలో చేరారు. కాలె యాదయ్యకు సిఎం రేవంత్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటికే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, తెలంగాణ మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఇప్పటి వరకు ఆరుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్‌కు ఇప్పటి వరకు ఉన్న 65 సభ్యుల బలం సిపిఐతో కలిపి 66కు చేరుకుంది. ఇప్పుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరుగురు చేరడంతో 72కి సభ్యుల బలం పెరిగింది. దీంతో అసెంబ్లీలో బిఆర్ఎస్‌కు 32 మంది, బిజెపికి 8 మంది, ఎంఐఎంపార్టీకి ఏడురుగు ఎమ్మెల్యేలుఉన్నారు. కాలె యాదయ్య చేవెళ్ల నుంచి వరుసగా మూడోసారి గెలిచారు. 2014లో ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించారు. ఆ తర్వాత బిఆర్ఎస్‌లో చేరారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరఫున విజయం సాధించారు. గత ఎన్నికల్లో సమీప కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్‌పై 268 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

# విద్యుత్ పంపిణీ ప్రైవేటుకు!

## అదానీ గ్రూప్‌కు అప్పగించనున్న రేవంత్ ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్28:** రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. హైదరాబాద్ పాతబస్తీలో విద్యుత్ పంపిణీ బాధ్యతలను పైలట్ ప్రాజెక్టుగా అదానీ గ్రూప్‌కు అప్పగించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పాతబస్తీలో కరెంట్ బిల్లులు సక్రమంగా చెల్లించడం లేదని, వసూలు చేసేందుకు వెళ్లే కరెంట్ సిబ్బందిపై దౌర్జన్యానికి దిగుతున్నారని సిఎం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో అన్నారు. అందుకే ఈనిర్ణయం తీసుకున్నట్లుపేర్కొన్నారు. ఆ తర్వాత హైదరాబాద్ నగరంలో, ఆపై రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ పంపిణీ బాధ్యతను అదాని గ్రూప్‌కు అప్పగిస్తామని తెలిపారు.

అదానీ గ్రూప్ ద్వారా వచ్చే ఆదా యంలో 75శాతం రాష్ట్ర ప్రభుత్వానికి, మిగిలిన 25శాతం అదానీ గ్రూప్‌నకు వెళ్తుందని చెప్పారు. దీనిపై ఇప్పటికే అదానీ గ్రూప్‌తో చర్చించామని, వారు అంగీకరించారని చెప్పారు. దీనికి సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టును సిద్ధం చేయాలని అదానీ గ్రూప్‌ను కోరినట్లు వెల్లడించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:28/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 327617
2nd Prize Rs.7000/- 46508
3rd Prize Rs.3500/-
07159 11756 25950 31802 37716
72504 76951 93141 95657 99849
4th Prize Rs.200/-
0429 1279 2684 4075 5358 5936 8262
8331 9023 9927
5th Prize Rs.100/-
0247 0405 0917 2728 3718 5152 6375
7811 7827 8711
6th Prize Rs.50/-
0022 0936 2405 4511 5806 7572 8750
0140 0993 2491 4583 6047 7592 8902
0192 1390 2505 4614 6067 7690 9316
0251 1451 2514 4648 6118 7772 9376
0333 1659 2650 4804 6177 7775 9412
0372 1739 2767 4910 6201 7933 9421
0421 1949 2817 4971 6222 7938 9586
0424 2060 3356 4976 6361 8145 9663
0651 2099 3466 5045 6419 8146 9691
0670 2145 3579 5202 6728 8226 9722
0763 2169 3885 5311 6862 8271
0786 2170 3929 5341 6914 8312
0789 2223 3933 5417 6978 8583
0806 2254 4054 5424 7225 8645
0935 2275 4129 5464 7273 8669

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 224499
2nd Prize Rs.7000/- 27859
3rd Prize Rs.3500/-
02063 14044 19430 37668 50724
65545 75703 85557 85753 95736
4th Prize Rs.200/-
1486 1587 2358 2913 3703 4273 4944
5481 6497 9748
5th Prize Rs.100/-
0140 0400 0426 1208 2258 4881 5617
7142 7716 9733
6th Prize Rs.50/-
0012 1509 3122 4580 6207 7872 9247
0041 1511 3123 4603 6236 7932 9360
0195 1617 3358 4651 6276 8028 9539
0230 1852 3404 4964 6294 8156 9576
0385 1958 3528 5050 6346 8163 9623
0428 2181 3529 5174 6440 8204 9634
0498 2334 3570 5258 6540 8273 9839
0604 2403 3644 5310 6596 8439 9873
0664 2551 3748 5389 7130 8454 9878
0687 2556 3800 5673 7204 8496 9918
0862 2644 3825 5770 7259 8606
0952 2652 3939 5984 7407 8680
1138 2655 4296 6005 7456 8803
1192 2700 4308 6139 7704 8929
1197 3008 4419 6151 7810 9044

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:28/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 485778
2nd Prize Rs.7000/- 84460
3rd Prize Rs.3500/-
09375 09771 11308 19957 27327
51703 57130 58777 80298 83463
4th Prize Rs.200/-
0272 0375 0679 2099 2372 4924 5159
6155 7361 8370
5th Prize Rs.100/-
0215 0963 3430 4414 6035 6224 7091
7768 8753 9134
6th Prize Rs.50/-
0274 2208 2988 4933 6111 7919 9022
0449 2338 3209 4938 6236 7958 9054
0462 2379 3368 4953 6246 8024 9174
0481 2450 3373 5036 6447 8096 9329
0673 2457 3375 5048 6514 8190 9380
0853 2575 3413 5144 6579 8221 9561
0968 2653 3527 5211 6638 8240 9564
1209 2659 3556 5321 6738 8447 9712
1229 2667 3644 5536 7060 8555 9734
1436 2713 3811 5708 7262 8698 9856
1502 2763 3818 5802 7313 8706
1560 2788 3919 5847 7513 8843
1815 2895 4109 5891 7682 8867
1828 2899 4119 6043 7765 8904
2010 2921 4623 6083 7821 8914

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 547537
2nd Prize Rs.7000/- 19792
3rd Prize Rs.3500/-
22641 26257 28213 33159 36409
43740 52072 69192 81644 99916
4th Prize Rs.200/-
0974 1900 2293 2337 3458 3903 4147
5028 5781 7213
5th Prize Rs.100/-
0318 0834 1043 2833 5727 6324 6725
9711 9806 9942
6th Prize Rs.50/-
0062 1492 2676 4187 5761 7434 8315
0128 1500 2707 4236 5844 7463 8332
0148 1573 2907 4314 5904 7614 8693
0156 1602 2925 4339 5952 7703 8977
0226 1611 3026 4565 5982 7767 9241
0756 1878 3032 4638 6263 7817 9269
0787 1933 3108 4680 6352 7956 9330
0880 1944 3124 5020 6394 7985 9460
1082 1963 3139 5035 6738 8014 9695
1221 1968 3371 5040 6752 8031 9703
1223 2157 3859 5336 7110 8065
1244 2189 3929 5362 7120 8101
1437 2334 4074 5468 7135 8136
1471 2435 4160 5485 7168 8250
1487 2616 4181 5718 7173 8279

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:28/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 862273
2nd Prize Rs.7000/- 50615
3rd Prize Rs.3500/-
02419 06013 17210 27352 30624
36156 36916 61389 65033 65928
4th Prize Rs.200/-
0332 2638 3808 3941 4124 6471 6664
7839 8117 8863
5th Prize Rs.100/-
0077 0937 1945 2893 4386 5857 6662
7711 8331 8890
6th Prize Rs.50/-
0206 1993 3124 4614 5485 6538 8458
0355 2040 3174 4723 5691 6692 8610
0516 2115 3218 4783 5793 6974 8723
0554 2118 3586 4883 5814 7162 8756
0597 2155 3814 4993 5932 7163 8875
0925 2246 3899 5011 5947 7402 9213
0931 2298 3958 5085 5995 7427 9825
1020 2501 3991 5111 6077 7652 9866
1388 2652 4011 5137 6224 7832 9967
1402 2678 4077 5235 6237 8100 9976
1428 2757 4118 5263 6309 8115
1502 2921 4351 5397 6370 8230
1527 2923 4390 5412 6387 8377
1540 2945 4554 5419 6480 8385
1644 3123 4599 5442 6510 8420

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 598654
2nd Prize Rs.7000/- 82664
3rd Prize Rs.3500/-
01592 03445 17277 25611 35174
40934 52237 55381 62679 74839
4th Prize Rs.200/-
2501 2853 3393 3402 5497 5608 5817
8184 8281 8729
5th Prize Rs.100/-
2995 3858 4423 5037 5918 6369 6386
7350 8070 9989
6th Prize Rs.50/-
0125 1882 3258 4335 5675 7041 8713
0169 1972 3406 4533 5753 7091 8888
0182 2025 3424 4609 5767 7384 8899
0235 2228 3457 4639 5883 7411 9054
0377 2377 3515 4693 5938 7584 9259
0511 2445 3612 4946 6009 7662 9280
0567 2461 3666 5031 6088 7771 9289
0731 2566 3667 5052 6338 8016 9372
0904 2607 3780 5064 6352 8022 9738
1007 2796 3870 5209 6544 8124 9929
1249 2863 3876 5423 6636 8127
1264 2865 3951 5532 6661 8227
1341 3016 3954 5610 6723 8249
1415 3058 4166 5636 6907 8476
1495 3132 4275 5655 7016 8593

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:28/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 117866
2nd Prize Rs.7000/- 77286
3rd Prize Rs.3500/-
08641 18308 26324 36596 65357
68648 72881 76964 97319 97582
4th Prize Rs.200/-
1098 1835 3070 4531 4713 5202 6617
7839 8896 9362
5th Prize Rs.100/-
1919 2350 2739 3515 3573 3708 4380
4510 6572 7817
6th Prize Rs.50/-
0269 2399 3725 5046 6204 7646 8978
0348 2438 3769 5068 6271 7664 9137
0581 2456 3791 5136 6329 7710 9155
1018 2506 3935 5329 6660 7950 9258
1063 2516 4157 5433 6668 8006 9323
1100 2702 4323 5444 6719 8045 9439
1181 2711 4369 5535 6729 8079 9497
1462 2943 4376 5553 6844 8153 9524
1494 2968 4383 5633 6988 8387 9760
1504 3063 4528 5840 7023 8431 9985
2049 3087 4613 5884 7177 8714
2109 3335 4728 5886 7246 8781
2204 3391 4884 5903 7287 8908
2278 3495 4947 6029 7383 8932
2318 3539 4998 6113 7640 8934

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 657651
2nd Prize Rs.7000/- 30006
3rd Prize Rs.3500/-
09395 35979 45470 47441 49934
51425 65129 66727 71422 72331
4th Prize Rs.200/-
3177 3512 4032 4610 6518 7460 8208
8536 9298 9669
5th Prize Rs.100/-
0472 0523 0678 1237 2449 3598 5091
6340 6791 7630
6th Prize Rs.50/-
0111 1486 2623 4168 5693 7302 8625
0151 1724 2713 4220 5717 7327 8758
0345 1750 2975 4262 5954 7448 8775
0349 1762 2995 4300 6115 7528 8895
0483 1834 3119 4378 6120 7620 9313
0747 1914 3335 4519 6239 7776 9479
0823 1918 3351 4818 6446 7783 9545
0840 2022 3495 4910 6558 7957 9671
0878 2074 3533 4965 6660 8011 9681
1041 2167 3730 4966 6730 8020 9993
1116 2177 3876 5258 6908 8131
1176 2262 3879 5465 6931 8223
1242 2352 3905 5520 6975 8254
1351 2361 4018 5530 7157 8256
1384 2480 4049 5653 7223 8441

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:28/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 329842
2nd Prize Rs.7000/- 45958
3rd Prize Rs.3500/-
06063 07812 14573 19255 49276
59849 74481 79354 86138 99735
4th Prize Rs.200/-
1343 1438 3324 4184 5258 5465 7456
8411 9340 9418
5th Prize Rs.100/-
0303 1621 2840 4648 5169 5791 6251
6805 7281 7662
6th Prize Rs.50/-
0213 1663 3418 4834 6563 7989 9074
0252 1685 3437 5147 6592 8012 9079
0335 1781 3470 5185 6719 8102 9120
0404 1800 3499 5201 6758 8290 9228
0442 1999 3650 5260 6942 8291 9278
0508 2191 3757 5274 7046 8362 9313
0664 2289 3902 5275 7130 8363 9318
0728 2456 3908 5414 7260 8409 9763
0817 2556 3944 5426 7431 8475 9884
0917 2557 3950 5764 7588 8543 9966
0987 2649 4174 5886 7682 8593
1079 2683 4442 6050 7730 8646
1185 2703 4469 6170 7787 8796
1463 3015 4545 6206 7815 8842
1596 3220 4779 6378 7913 9071

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 835922
2nd Prize Rs.7000/- 62211
3rd Prize Rs.3500/-
00470 03754 06660 19405 39024
45858 65868 73248 82922 86439
4th Prize Rs.200/-
1532 1757 1847 4423 5012 6235 8034
8298 9414 9542
5th Prize Rs.100/-
2873 3790 4159 4592 4718 5653 5947
8105 8899 9403
6th Prize Rs.50/-
0172 1621 2972 4927 5812 7832 9258
0184 1667 2974 4942 5888 7880 9426
0212 1854 3024 4960 6046 8119 9460
0214 1876 3108 4989 6132 8215 9548
0218 1893 3263 5006 6371 8247 9584
0275 1932 3599 5087 6603 8345 9607
0380 2002 3637 5118 6983 8382 9636
0831 2019 3826 5127 7402 8490 9762
1107 2075 3970 5205 7455 8748 9841
1124 2349 4154 5471 7488 8754 9904
1190 2475 4374 5500 7528 8965
1342 2509 4467 5502 7531 8993
1393 2538 4503 5601 7549 9053
1400 2546 4676 5625 7709 9085
1598 2790 4693 5810 7781 9128

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:28/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 192695
2nd Prize Rs.7000/- 81316
3rd Prize Rs.3500/-
13340 13655 24912 35593 46227
46970 57556 57965 68599 79193
4th Prize Rs.200/-
0751 3272 4132 4166 4206 5084 5594
6776 7243 9933
5th Prize Rs.100/-
0172 0711 1166 3157 3244 5360 7612
8223 8729 9313
6th Prize Rs.50/-
0055 1271 3420 5253 6938 7967 9136
0119 1689 3427 5520 6944 8012 9151
0124 1717 3645 5592 7139 8018 9277
0198 1746 3701 5620 7186 8319 9309
0295 1826 3744 5665 7199 8328 9351
0329 2033 3755 5705 7381 8398 9502
0471 2106 3976 5851 7394 8405 9615
0641 2168 4022 6007 7471 8462 9618
0694 2455 4064 6075 7483 8587 9735
0710 2628 4165 6126 7557 8615 9849
0778 2703 4529 6318 7597 8851
0904 2953 4665 6324 7622 8936
0954 3038 4936 6376 7736 8997
0973 3118 5040 6661 7770 9056
1021 3265 5048 6890 7905 9100

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 256220
2nd Prize Rs.7000/- 34423
3rd Prize Rs.3500/-
12679 23177 23464 34773 45175
56828 67878 78998 89332 91598
4th Prize Rs.200/-
1978 2567 3731 4976 5000 5241 5833
6678 7457 9837
5th Prize Rs.100/-
0486 0811 1032 1914 3091 3227 6523
6661 6739 7288
6th Prize Rs.50/-
0134 2011 3608 5097 6037 7225 9130
0137 2098 3629 5106 6072 7500 9311
0148 2101 3746 5126 6179 7792 9334
0219 2168 3780 5196 6211 7802 9467
0237 2463 4005 5270 6265 7899 9537
0345 2492 4052 5285 6311 8082 9562
0604 2493 4103 5292 6551 8122 9568
0680 2572 4132 5301 6554 8134 9669
0767 2573 4307 5386 6699 8200 9688
0874 2610 4309 5406 6709 8270 9964
1064 2806 4446 5433 6723 8323
1109 3135 4643 5659 6998 8515
1347 3267 4731 5733 7001 8548
1381 3335 4791 5867 7121 8958
1494 3607 4994 5949 7184 9116

# నేడు వరంగల్‌కు సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్28:** వరంగల్ టెక్స్‌టైల్ పార్క్, నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సిఎం రేవంత్‌రెడ్డి సందర్శించనున్నారు. హనుమకొండ ఐడిఓసి వద్ద మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిపై సమీక్షించనున్నారు. సాయంత్రం హనుమకొండలో మెడికోవర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొననున్నారు.

# గ్లాస్ కంపెనీలో భారీ పేలుడు

## ఐదుగురు మృతి, 10 మందికిపైగా గాయాలు

## విడిపోయిన కార్మికుల కాళ్లు, చేతులు

## మృతులు బీహార్, యుపి, ఒడిశావాసులు

## రంగారెడ్డి జిల్లా బుర్గుల గ్రామంవద్ద దుర్ఘటన



ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న క్షతగాత్రులు

**షాద్‌నగర్, జూన్ 28, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలంలోని బుర్గుల గ్రామం సమీపంలోని చింతగూడ శివారులో గల సౌత్ గ్లాస్ కంపెనీలో శుక్రవారం గ్యాస్ బ్లాస్ట్ జరిగి ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో సుమారు 15మందికి తీవ్ర గాయాలు కాగా 5 మంది మృతి చెందినట్లు అధికారులు ధృవీకరించారు. మృతులంతా బీహార్ రాష్ట్రానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. అనంతరం గాయపడిన కార్మికులను స్థానిక, శంషాబాద్, కొత్తూరు అసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికిచేరుకొని ఘటన వివరాలు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికుల శరీర బాగాలు వేరుఅయిచల్లాచదురుగ పడ్డాయి. ఎగిరిపడిన శరీరాల నుంచి ఒకవైపు కాళ్లు, మరోవైపు చేతులు విడిపోయి పడిన దృశ్యాలతో అసలు ఎంతమంది చనిపోయారు, ఎంతమందికి గాయాలు అయ్యాయో తెలియని పరిస్థితి నెలకొంది. మృతి చెందిన వారి మృతదేహాలను పోలీసులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# కెసిఆర్ రిట్ పిటీషన్‌పై ముగిసిన వాదనలు

## తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్28:** విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యుత్ కమిషన్ ఎక్కడకూడా ఏకపక్షంగా వ్యవహరించలేదని, కమిషన్ చైర్మన్‌కుఉన్న అధికారాల మేరకే నోటీసులు జారీ చేశారని అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి హైకోర్టుకు తెలిపారు. విద్యుత్ కమిషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను కొట్టివేయాలని, నోటీసులను రద్దు చేయాలని బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు వేసిన రిట్ పిటీషన్‌కు విచారణార్హత లేదని ఆయన వాదించారు. కెసిఆర్ పిటీషన్‌కు విచారణార్హతపై హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్ అనిల్ కుమార్ జూకంటిలతో కూడిన ధర్మాసనం విచారణ నిర్వహించింది. విద్యుత్ కమిషన్ ఏప్రిల్‌లో జారీ చేసిన నోటీసులకు సమయం కావాలని కెసిఆర్‌కు కోరడంతో, ఆ మేరకు అనుమతించిందని ఏజీ కోర్టుకు తెలిపారు. కమిషన్ చైర్మన్ ఎల్.నరసింహారెడ్డి విలేకరుల సమావేశంలో ఎలాంటి వివాదాస్పద అంశాలు మాట్లాడలేదని, పక్షపాతంగా ఎక్కడా వ్యవహరించలేదని ఏజీ పేర్కొన్నారు. తనకున్న పరిధి మేరకు కమిషన్ చైర్మన్ నోటీసులు జారీ చేశారన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో ఏమైనా అనుమానాలుంటే కమిషన్ ఏర్పాటు చేసుకోవచ్చని బిఆర్ఎస్ పార్టీయే గత అసెంబ్లీ సమావేశంలో సూచించిందని అడ్వకేట్ జనరల్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

కమిషన్ ఇప్పటికే 15 మందిని విచారించిందని, అందులో మాజీసిఎండి ప్రభాకర్ రావు కూడా ఉన్నారని ఏజీ ధర్మాసనానికి వివరించారు. విద్యుత్ కొనుగోళ్లకు సంబంధిందచి ఏదైనా సమాచారం ఉంటే ఇవ్వాలని కమిషన్ ప్రకటన కూడా ఇచ్చిందని, ఈ మేరకు ప్రొఫెసర్ కోదండరామ్, విద్యుత్ జెఎసి నేత రఘుతో పాటు కొంత మంది సాక్ష్యాలు కూడా సమర్పించారని సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. వాళ్లు సమర్పించిన సాక్ష్యాలపై వివరణ ఇవ్వాలని కెసిఆర్‌కు జస్టిస్ నరసింహారెడ్డి ఈనెల 19న మరో నోటీసు జారీ చేశారన్నారు. విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణాలపై కమిషన్ బహిరంగ విచారణ చేస్తోందని, ఇందులో పక్షపాత ధోరణి అనేదే లేదని ఏజీ తెలిపారు. ఇరువైపుల వాదనలు ముగిశాయి. మాజీ సిఎం కెసిఆర్ వేసిన పిటీషన్ విచారణార్హతపై హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## అసెంబ్లీ సమావేశాలు ప్రోరోగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్28:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి మూడవ అసెంబ్లీ, ఫిబ్రవరి 8న ప్రారంభమైన 2వ సెషన్ సమావేశాలకు ప్రోరోగ్ నోటిఫికేషన్ జారీ అయింది. ఫిబ్రవరి 8న ప్రారంభమైన శాసనమండలి 12వ సెషన్ సమావేశాలకు కూడా ప్రోరోగ్ నోటిఫికేషన్ జారీ అయింది. ఈ మేరకు గవర్నర్ సీపీ రాధా కృష్ణన్, అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు నోటిఫికేషన్లు జారీ చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 29-06-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి మ.2.20
ఉత్తరాభాద్ర ఉ.8.48,
వర్జ్యం రా.9.11-9.42,
దు.ఉ.5.44-7.25
రాహుకాలం : ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన కలహాలు తీరి ప్రశాంతత పొందుతారు. శ్రమమీద ఫలితం వేరొకరిది.

**వృషభం:** దూరప్రయాణాలు లాభిస్తాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి. ఆర్థిక ప్రగతి సాధిస్తారు.

**మిథునం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన వ్యాపారాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు.

**సింహం:** ఎంత శ్రమించినా ఫలితం ఉండదు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**కన్య :** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**తుల :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి సన్మానయోగాలు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలు లభిస్తాయి. వివాహ, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి.

**మకరం:** ముఖ్యమైన పనులలోజాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన నేత పివి



మాజీ ప్రధాని పివి నరసింహారావు 103వ జయంతి సందర్భంగాశుక్రవారం హైదరాబాద్‌లోని పివి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు, కుటుంబసభ్యులు తదితరులు

## 103వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 28, ప్రభాతవార్త :** దేశ రాజధానికి పంచెకట్టు హుందాతనాన్ని పరిచ యం చేసారు ఆయన. దారి తప్పిన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి మైనార్టీ ప్రభుత్వాన్ని ఐదేళ్ల సుస్థిరంగా నడిపిన అపర చాణుక్యుడు.పీ వీ తెలుగు వారి ఠీవి అంటూ ప్రతి తెలుగు వారు గర్వించేలా గుర్తింపు సంపాదించిన భారత రత్న,మాజీ ప్రధాని దివంగత పామల పర్తి వెంకట (పీ.వీ) నర్సింహారావు వరంగల్ జిల్లా లక్నేపల్లి లో 1921 జూన్ 28న రుక్మిణమ్మ సీతారామారావు దంప తులకు తొలి సంతానంగా పీ.వీ. జన్మించారు. పీ.వీ.నర్సింహారావు 103 జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డు పీ.వీ. ఘాట్‌లో ఆయన జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీ.వీ.ఘాట్‌ను సందర్శించిన తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలువురు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, పీ.వీ. కుటుంబ సభ్యులు, పీ.వీ.అభిమానులు,తదితరులు శుక్రవారం పీ.వీ.ఘాట్‌ను సందర్శించి ఆయన చిత్ర పఠం వద్ద పూలను ఉంచి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకటరరెడ్డి ముందుగా పీ.వీ.ఘాట్‌ను సందర్శించి పీ.వీ.కి ఘనమైన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నందున రాలేకపోయారని పీ.వీ. కుటుంబసభ్యులకు తెలియ జేసారు. తెలుగుజాతి ఎప్పటికీ గుర్తుంచుకునే తెలుగు వాడు, తెలం గాణా ముద్దు బిడ్డ పీ.వీ.నర్సింహారావు అని అన్నారు. ఆయన చేసిన సేవలను తెలుగు జాతి ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి చెప్పారు.పీ.వీ.కాంగ్రెస్ పార్టీ నేత అని చెప్పుకోవడాన్ని గర్వంగా భావిస్తున్నామని అన్నారు.ఆనాడు పీ.వీ. నర్సింహారావు భూ సంస్క రణలు అమలు చేయకుంటే దేశం ఇవాళ ఈ స్థితిలో ఉండేది కాదన్నారు.తెలుగు బిడ్డ,తెలంగాణా ముద్దు బిడ్డ పీ.వీ.కి శ్రద్ధాంజలి ఘటి స్తున్నా అని కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు.కాంగ్రెస్ సీనియర్ నేత వి.హను మంతరావు మాట్లాడుతూ భూ సంస్కరణలు అమలు చేయాలని పీ.వీ.ఇందిరా గాంధీకి చెప్పాడన్నారు. దివంగత మాజీ ప్రధాని భారత రత్న పీ.వీ.నర్సింహారావు సోషలిస్ట్ భావాలు కల్గిన నేత అని తెలంగాణా జన సమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు.ఆయన అమలు చేసిన భూసంస్కరణలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ మౌళిక స్వభావాన్నే మార్చేశాయని గుర్తు చేసారు.పీ.వీ.ఆర్థిక సంస్కరణల స్ఫూర్తిని తరువాతి కాలంలో వచ్చిన ప్రధానులు సైతం కొనసాగించరు అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి అన్నారు.తొలి తెలుగు ప్రధాని పీ.వీ.అని మనం రాసుకుంటున్నాం. మైనార్టీ ప్రభుత్వాన్ని చక్కగా పాలిస్తూ దేశాన్ని తీర్చిదిద్దారని, ఆర్థిక సంస్కరణలు అమలు చేసారని,పీ.వీ.తనయ,ఎమ్మెల్సీ సురభి వాణదేవి అన్నారు.పీ.వీ.కి నివాళులు అర్పించిన వారిలో హైకోర్టు న్యాయమూర్తి శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్యే వేముల వీరేశం, వారిలో వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు, మామిడి హరికృష్ణ, పీ.వీ. కుటుంబ సభ్యులు కుమారుడు పీ.వీ. ప్రభాకర్ రావు, కుమార్తె సురభివాణీదేవి, మనవడు శేఖర్ మారంరాజు, మనవరాలు అజిత, ఎన్.వీ.సుభాష్ పీ.వీ. అభిమానులు అన్ని పార్టీల నాయకులు పా ల్గొని పీ.వీ.కి ఘనంగా నివాళులు అర్పించారు.

## రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ అధికారుల పెన్‌డౌన్

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త :** తెలంగాణవ్యాప్తంగా రవాణా శాఖ అధికారులు పెన్ డౌన్ పాటించారు. హైదరాబాద్ జెటిసి రమేశ్‌పై దాడికి నిరసనగా అధికారురులు ఈ నిరసనలో పాల్గొన్నారు. రవాణా శాఖకు సంబంధించి అన్ని ఉద్యోగ సంఘాల నేతలు ఈ నిరసనలో పాల్గొన్నారు. గురువారం హైదరాబాద్ జేటీసీపై ఆటో యూనియన్ నేత ఒకరు దాడికి దిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, రవాణా శాఖ కమిషనర్‌తో చర్చల అనంతరం పెన్‌డౌన్ ఆలోచనను విరమించుకుని నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న జేటీసీపై దాడికి పాల్పడటం శోచనీయమన్నారు. ఈ ఘటనపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసిన వెంటనే పోలీసు కమిషనర్‌తో మాట్లాడి నిందితుడిని అరెస్టు చేసేలా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాగా, దాడికి పాల్పడిన ఆటో యూనియన్ నేత అమానుల్లాఖాన్‌ను పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు.

## కవితతో మాజీమంత్రి హరీశ్‌రావు భేటీ

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో రిమాండులో ఉన్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను మాజీమంత్రి హరీశ్‌రావు శుక్రవారం ములాఖత్‌లో భాగంగా కలిశారు. యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. గత మార్చి నెల 15న కవితను మొదట ఇడి ఆ తరువాత సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఆమె తీహార్ జైల్లోనే మగ్గు తుండడం విదితమే. జూలై 5 వరకు కవితకు సిబిఐ ప్రత్యేకకోర్టు న్యాయమూర్తి కావేరి బవేజా రిమాండును పొడిగించారు.

## ఎబివిపి విద్యార్థి నాయకులపై పోలీసులు దాడులు చేయడం దారుణం

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా.ఎన్.ప్రకాష్‌రెడ్డి

**హైదరాబాద్,నజూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించడం సరైంది కాదని బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా.ఎన్.ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఏబివిపి విద్యార్థి నాయకులపై ప్రభుత్వం పోలీసుల చేత విచక్షణారిహితంగా దాడులు చేయించడాన్ని ఖండించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయాలనిఅనేక సందర్భాల్లో వినతి పత్రాల రూపంలో ప్రత్యక్షంగా తెలిసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవేది పేద విద్యార్థులు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు, మౌలిక వసతులు కల్పించాలని అన్ని వర్గాల ప్రజలు విద్యార్థులు కోరుతున్న విషయంలో వాస్తవం కాదా? అన్నారు. ఏబివిపి విద్యార్థి నాయకులు గాయపరచడం జరిగిందన్నారు. విద్యార్థి నాయకులకు చెప్పుకోలేని విధంగా పోలీసులు గాయం చేశారన్నారు పోలీసులు విచక్షణారాహితంగా బయటకు కనిపించని విధంగా దాడులు చేయడం దుర్మార్గం. బూటు కాళ్లతో తన్నడం, ఎవరికి కనిపించకుండా విద్యార్థులు చుట్టు ముట్టి పిడిగుద్దులతో గుద్దడం పోలీసులు చేసిన పని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. నిరసన ప్రదర్శనపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియంతృత్వ నిరంకుశ ధోరణి విడనాడాలన్నారు.

## అనుమానాస్పదస్థితిలో రియల్‌ఎస్టేట్ వ్యాపారి మృతి

**హైదరాబాద్ (ఉప్పల్), జూన్ 28, ప్రభాతవార్త :** నగరానికి వచ్చిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఎపిలోని తిరుపతికి చెందిన సుబ్రహ్మణ్యరాజు కుమారుడు కోనామి లోకేశ్వర్ 47 రియల్ ఎసేట్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అయితే 20 రోజుల క్రితం ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీలోని ఆరోగ్య హాస్టల్‌కు వచ్చినట్లు తెలిపారు. గురువారం రాత్రి 11 గంటల సమయంలో వాంతులు కావడంతో రూమ్ మేట్స్‌తో కలిసి ఆసుపత్రి వెళ్లేందుకు యత్నించగా ఆయన నిరాకరించినట్లు తెలిపారు. ఉదయం గమనించగా చనిపోయి ఉన్నట్లు తెలి పారు. మృతుడికి గుండెపోటు వచ్చి మృతి చెంది ఉండవచ్చని పోలీసులు తెలిపారు. మృతుడికి పెళ్లి కాలేదని, అనారోగ్యంతో మృతి చెంది ఉండవచ్చని పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల్లో బదలీ అయిన తహసీల్దార్లను సొంత జిల్లాలకు పంపండి

### రెవెన్యూ మంత్రి పొంగులేటికి ట్రెసా విజ్ఞప్తి

### వెంటనే బదలీ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్,నజూన్ 28, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లను సొంత జిల్లాలకు పంపాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) విజ్ఞప్తి చేసింది. ఈమేరకు ట్రెసా అధ్యక్ష, కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, కె.గౌతమ్ కుమార్ నేతృత్వంలో మంత్రిని కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా ఎన్నికలలో బదిలీ అయిన తహసిల్దార్లు, నాయబ్ తహసీల్దార్లతో పాటు ఈనెలలో పదవీ విరమణ పొందుతున్న ఏడుగురు తహసీల్దార్లను సొంత జిల్లాలకు పంపాలనీ విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి వెంటనే ఈనెలలో పదవీ విరమణ పొందనున్న తహసీల్దార్లను స్వంత జిల్లాలకు పంపే ఉత్తర్వులు ఇవ్వాలని ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ఆర్ఐ వెంకటరెడ్డి సస్పెన్షన్‌ను వారంలోపు నిలుపుదల చేయడానికి హామీ ఇచ్చారు. అలాగే, ఎన్నికల బదిలీలను చేపట్టడానికి త్వరంలో సీఎం రేవంత్‌తో మాట్లాడి హామీ ఇస్తామని మంత్రి పొంగులేటి ట్రెసా ప్రతినిధులకు హామీ ఇచ్చారు. కాగా, ట్రెసా విజ్ఞప్తి మేరకు ఈనెలలో పదవీ విరమణ చేయనున్న ఏడుగురు తహసీల్దార్లను ప్రభుత్వం వెంటనే సొంత జిల్లాలకు బదిలీ చేసింది. ఇందులో భాగంగా మల్టీజోన్ 1 పరిధిలో కె.రాములు నిజామాబాద్ నుంచి మెదక్‌కు, కె.వేణుగోపాల్ మంచిర్యాల నుంచి పెద్దపల్లికి, డి.తిరుమలాచారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ఖమ్మంకు, టి.శ్రీనివాసరావు మెదక్ నుంచి సిద్దిపేటకు బదిలీ కానున్నారు. అలాగే, మల్టీజోన్ 2 నుంచి వి.రాంబాయి వనపర్తి నుంచి మహబూబ్‌నగర్, రసూల్ జోగులాంబ గద్వాల నుంచి సంగారెడ్డి, ఎన్.శ్రీనివాసులు నాగర్‌కర్నూలు నుంచి మహబూబ్‌నగర్‌కు బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.

## టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో 73.03 శాతం ఉత్తీర్ణత

### గతేడాది కంటే తగ్గిన ఉత్తీర్ణతా శాతం

### గత యేడాది 80.59 శాతం పాస్

### బాలికలు 76.37 శాతం..

### బాలురు 71.01 శాతం ఉత్తీర్ణత

### జూలై 8 వరకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తులు స్వీకరణ

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్‌లో నిర్వహించిన ఎస్ఎస్‌సీ-2024 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ఫలితాలను మధ్యాహ్నం 3 గంటల తరువాత పాఠశాల విద్య శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. పరీక్షల్లో 73.03 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో పాస్ పర్సంటేజ్ తగ్గింది. గత ఏడాది 80.59 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా..ఈ ఏడాది అదికాస్త 73.03 శాతానికి తగ్గింది. 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను జూన్ 03 నుంచి 13 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే.

వాటికి సంబంధించిన మూల్యాంకనాన్ని జూన్ 14 నుంచి 19 వరకు ముగించారు. రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 51,272 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 46,731 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలకి హాజరైన వారిలో 34,126 (73.03 శాతం) మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు ప్రకటనలో తెలిపారు. బాలుర ఉత్తీర్ణత శాతం 71.01 కాగా.. బాలికల ఉత్తీర్ణత 76.37 శాతంగా ఉంది. పరీక్షలకు బాలురు 29,142 మంది హాజరు కాగా వారిలో20,694 (71.01 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 217,589 మంది పరీక్షలకు హాజరైతే వారిలో 13,432 (76.37 శాతం) మంది పాసయ్యారు. షార్ట్ మెమోలను విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు జూలై 8 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. రీ కౌంటింగ్‌కి రూ. 500.. రీ వెరిఫికేషన్‌కి రూ. 1000 చెల్లించాల్సి ఉంటుం దని కృష్ణారావు తెలిపారు. రీవెరి ఫికేషన్‌కి దరఖాస్తు చేసుకున్న వారు రీ కౌంటింగ్‌కి దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## ఇన్‌కమ్ టాక్స్ పరిధిని పెంచండి

### సిపిఎస్‌ను రద్దు చేయాలి

### కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌కు తెలంగాణ ఎంప్లాయీస్ జెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్,నజూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, కార్మికులకి ఆదాయపన్ను పరిమితిని పెంచాలని తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదాయ పన్ను పరిమితిని రూ. 2.50 లక్షల నుంచి రూ. 10 లక్షలకి పెంచాలని, సీపీఎస్‌ని రద్దు చేసి.. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ జేఏసీ నేతలు శుక్రవారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావుతోపాటు జేఏసీ నాయకులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, కె లక్ష్మణ్‌లు కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న పన్ను విధానంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్లు దాదాపు మూడు నెలల వేతనాన్ని ఆదాయపన్ను పరిధి కింద కోల్పోతున్నారని.. కాబట్టి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకి వారి కుటుంబంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో అనేక ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్న సందర్భంలో మెడికల్ ఖర్చులు, విద్యా మీద పెట్టే ఖర్చులతోపాటు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నందున అదనంగా ఏడున్నర లక్షల వరకు ఆదాయ పన్ను పరిమితిని పెంచాలని కోరారు. అలాగే హౌసింగ్ లోన్ మీద వడ్డీని రూ. 4.50 లక్షలకి పెంచాలని, మెడికల్ ఇన్సూరెన్స్‌కి సంబంధించి రూ. 25వేల పరిమితినిక కాస్త రూ. 50వేలకి పెంచాలని వినతిపత్రంలో కోరారు. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులు 2004 నుంచి నూతన పెన్షనన విధానంలోకి మారడం జరిగిందని.. కాబట్టి వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పక్షాన ఉద్యోగులందరినీ కూడా పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావడం కోసం చర్యలు తీసుకోవాలని జేఏసీ తరపున కోరారు. ఇప్పటి వరకు ఉద్యోగులు తమ పెన్షన్ ఫండ్ జమ చేసిన మొత్తాలను కూడా ఉద్యోగుల ఖాతాలు వేస్తూ.. ఇక మీదట పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేటట్టుగా చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ మంత్రికి జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు.

## పిసిసి అధ్యక్ష పదవి బిసిలకే కేటాయించాలి

### మంత్రివర్గ విస్తరణలో 8 మందికి అవకాశం కల్పించాలి

### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్,నజూన్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి పిసిసి) అధ్యక్ష పదవి బీసీలకే కేటాయించాలని త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో బిసిలకు పెద్దపీట వేయాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో సామాజిక న్యాయం జరగాలని కానీ పదవులన్నీ ఒకే సామాజిక వర్గానికి కేటాయించడం సమంజసం కాదన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన పోస్టింగులును చూస్తే అత్యధికంగా రెడ్డి సామాజిక వర్గానికి పెద్దపీట వేసినట్లు కనిపిస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ వెలమలకు ప్రాధాన్యత ఇస్తే ..నేడు రేవంత్‌రెడ్డి రెడ్డిలకు అవకాశం కల్పిస్తూ 60శాతం జనాభా కలిగిన బిసి సామాజిక వర్గం నుంచి గెలిచిన నేతలకు మొండి చేయి చూపిస్తున్నారన్నారు. కావున అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం పోరాడిన నేతలతోపాటు బిసి ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇద్దరు బిసిలకు టికెట్లు ఇస్తామని చెప్పినప్పటికీ డబ్బులు లేవన్న నేపంతో చాలామంది నేతలను పక్కకు పెట్టారన్నారు. కానీ గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వడానికి డబ్బులు అవసరం లేదుకదా అని ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి అవకాశ వాదులను పార్టీలోకి తీసుకుంటే కాంగ్రెస్ కూడా బిఆర్ఎస్‌లాగానే అవుతుందన్నారు. మరికొద్దిరోజుల్లో ఢిల్లీకి వెళ్ళి రాహుల్‌గాంధీని కలిసి మేమెంతో మాకంత అనే నినాదాన్ని గట్టిగా వినిపిస్తామని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, కుల్కచర్ల శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌కు వరాలు కురిపించేనా?

### నేడు సిఎం రేవంత్ రాక

### కోటి ఆశలతో ఓరుగల్లు ప్రజలు

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** పార్లమెంట్ ఎన్నికల సమరం తర్వాత మొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి నేడు ఓరుగల్లు, హన్మకొండ జిల్లాలకు రానున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గత పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలలో భాగంగా ఓరగల్లు జిల్లా ప్రజలకు ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టగా ప్రజలకు ఇచ్చినహామీలు కొన్ని నెరవేర్చడం లేదనే విమర్శలను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటుంది. విపక్షాల నుండి విమర్శలే కాకుండా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఆలస్యం అవుతుండటంతో ప్రజలు నిరుత్సాహంగా ఉన్నవిషయం తెలిసిందే. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలలో రుణమాఫీ, రైతుబంధు, పెన్షన్స్ పెంపు గృహిణికి 2500 అమలు తదితర అంశాలపై ప్రజల నుండి కొంత వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో ఇటీవలనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతులకు రూపాయలు రెండు లక్షల రుణమాఫీపై కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కాగా రాష్ట్ర రాజదాని హైదరాబాద్ తర్వాత రెండో రాజదానిగా పిలువబడుతున్న ఓరుగల్లుకు గతపాలకులు వరాలు కురిపించి విస్మరించారనే విమర్శలు మెండుగా ఉన్నాయి. కాగా గత డిసెంబర్‌లో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో, లోక్ సభ ఎన్నికల సందర్భంలో సీఎం రేవంత్‌రెడ్డి రెండు మూడు పర్యాయాలు ఓరుగల్లుకు వచ్చిన సందర్భంగా ఓరుగల్లు నగర ప్రజలతో పాటు రూరల్ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాళిక సమస్యలపై దృష్టి సారిస్తానని పదే పదే చెప్పిన విషయం ఓరుగల్లు ప్రజలు నేటి సీఎం రేవంత్‌రెడ్డికి నేడు గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా వరంగల్ జిల్లాలోని సంగెం, గీసుగొండ పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పురోగాభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానికులకు, భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తామని నాటి మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్ పలుమార్లు భరోసా ఇచ్చినప్పటికి వందకు 70 శాతం మంది స్థానికేతరులకే ఉద్యోగ అవకాశాలు కల్పించారనే విమర్శలు వెల్లువెత్తాయి. నేడు మొట్టమొదటగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లా పర్యటన సందర్భంగా మొదటగా సంగెం మండలం చింతపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఎలిప్యాడ్‌లో ప్రత్యేక ఫ్లైట్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి విచ్చేసి మెగా టెక్స్‌టైల్ పరిశ్రమ పురోభివృద్ధిపై అధికారులతో చర్చించ నున్నారు. తదనంతరం వరంగల్‌లో నిర్మిస్తున్న అదునాతనమైన 24 అంతస్తుల ఆసుపత్రి పనులను పరిశీలించ నున్నారు. అనంతరం సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రి ఐడిఓసి సందర్శించనున్నారు. అనంతరం మహిళా శక్తి క్యాంటిన్‌ను ప్రారంభిస్తారు. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో సమీక్ష సమస్యల పరిష్కారానికి దిశా నిర్దేశం చేయనున్నారు. హన్మకొండ హంటర్‌రోడ్డులో నూతనంగా ఏర్పడిన మెడికోవ్ ఆసుపత్రిని ప్రారంభించనున్నారు. హన్మకొండ నగరంలోని నయిమ్‌నగర్ పెద్దమోరి పనులను సందర్శించిన అనంతరం ఓరుగల్లు నగర సమగ్రాభివృద్ధిపై హన్మకొండ కలెక్టరేట్‌లో కూడా, కార్పొరేషన్ అధికారులతో రివ్యూ నిర్వహించనున్నారు. ఓరుగల్లు నగరంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌లతో సమీక్ష జరుపనున్నారు. ముఖ్యంగా ఓరుగల్లు నగర వాసులు ఎదుర్కొంటున్న అండర్ డ్రైనేజీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది.



పనులను పరిశీలిస్తున్న దృశ్యం

## జమ్మికుంటలో సిఎంఆర్ వడ్ల మాయజాలం

### 125 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని.. అమ్ముకున్న మిల్లు యజమాని

### భార్య, భర్తలపై.. జమ్మికుంట, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లలో కేసు నమోదు

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాసంక్షేమానికి, రైతుల ఆర్థిక సాధికారితకు, పునాదులు వేస్తున్న కొత్త ప్రభుత్వానికి కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో రెండు రైస్‌మిల్లులకు ఒకే యజమాని కావడంతో 4లక్షల పైచిలుకు వరిధాన్యం బస్తాలను ఆంధ్ర, తమిళనాడు ప్రాంతాలు అమ్ముకుని, 125కోట్ల ప్రభుత్వధనాన్ని కుల్లగొట్టిన మహాశక్తి రైస్ ఇండస్ట్రీస్, శ్రీ సీతరామ రైస్ ఇండస్ట్రీస్ యజమానులు బండారి శారద, బండారి మారితిలపై గురువారం రాత్రి 9గంటల ప్రాంతంలో జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, ఇల్లందకుంట ఎస్సై రాజ్‌కుమార్‌లు, కరీంనగర్ సివిల్ సప్లై డిఎం రజనీకాంత్ ఫిర్యాదు మేరకు రెండు పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు అయినట్లు డిఎం ప్రభాతవార్తకు తెలిపారు.

పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను, కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని నాలుగు వందల పైచిలుకు రైస్‌మిల్లులలో సిఎంఆర్ (కస్టం మిలి ంగ్) కింద ప్రభుత్వానికి మిల్లర్లు బియ్యం పెట్టవల్సి ఉండగా, సుమారు 800కోట్ల రూపాయల వరిధాన్యం లెక్కలు ప్రభుత్వానికి అందకపోవడంతో, రాష్ట్ర సివిల్ సప్లై శాఖ అధేశాల మేరకు అధిక మొత్తంలో బకాయిలు ఉన్న మిల్లర్లపై కొరడ జులిపించడానికి, లోకల్ టాస్క్‌ఫోర్స్ బృందాలను పక్కనపెట్టి, బయటి జిల్లాల నుండి స్పెషల్ పార్టీ టాస్క్‌ఫోర్స్ బృందాలను గురువారం జమ్మికుంట మండల కేంద్రానికి తనిఖీలకు పంపించగా, కోరపల్లి గ్రామ శివారులో ఉన్న మహాశక్తి రైస్ ఇండస్ట్రీస్‌లో ప్రభుత్వానికి చెందిన ఒక లక్ష 96వేల 621 వరిధాన్యం బస్తాలను మిల్లు యజమాని బయటి ప్రాంతాలకు అమ్ముకోగా, వాటి విలువ 62కోట్ల 20లక్షల 64వేల 821 రూపాయలు ఉంటుందని, సివిల్ సప్లై అధికారులు తెలిపారు. అదేవిధంగా బండారి శారద, బండారి మారుతిలకు చెందిన సీతరామ ఇండస్ట్రీస్‌లో 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను, ఖరీఫ్, రబీ సీజన్‌లకు చెందిన వరిధాన్యం రెండు లక్షల 19వేల 338 వరిధాన్యం బస్తాలను పక్కదారి పట్టించి అమ్ముకు న్నారని, ఆ వరిధాన్యం విలువ 68కోట్ల 75లక్షల 22వేల 430 రూపాయల విలువ ఉంటుందని, సివిల్ సప్లై డిఎం ప్రభాత వార్తకు తెలిపారు. ఈ మిల్లుల యజమాని బండారి మారుతికి కరీంనగర్ జిల్లా మానకొండూర్, కరీం నగర్, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ప్రాంతాలలో మారు నాలుగు మిల్లులు ఉన్నట్లు తెలియవచ్చింది. ఒక్క జమ్మికుంట పట్టణంలోనే 125కోట్ల రూపాయల వరిధాన్యం అమ్ముకున్న ఈ కుటుంబం, మరో 2-3 వందల కోట్ల రూపాయల సిఎంఆర్ వరిధాన్యాన్ని మానకొండూర్, కరీంనగర్, సుల్తానాబాద్ ప్రాంతాలలో పక్కాదారి పట్టించి అమ్ముకున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. జమ్మికుంట మండల కేంద్రంలో మరో రెండు రైస్ మిల్లుల యజమానులు 50కోట్ల రూపాయల మేర వరిధాన్యాన్ని పక్కదారి పట్టించి, తమిళనాడు ప్రాంతానికి అమ్ముకున్నట్లు తెలుస్తుంది.

మక్తల్ మునిసిపాలిటీ, నారాయణపేట జిల్లా
కొటేషన్ ఆహ్వాన ప్రకటన
సం.No.47/E1/MCM/MKL/2024, తేది: 28.06.2024
పనుల పేరు: I) a). బ్యాక్‌హో లోడర్, 1.10 క్యూ.మీ లోడర్ బకెట్ మరియు 0.24 క్యూ.మీ. ఎక్స్‌కవేటర్ బకెట్, 74 HP @ 2200 RPM యొక్క వాటర్ కూల్డ్ నాలుగు సిలిండర్ డీసెల్ ఇంజన్ విద్యుత్‌తో నడిచేది మరియు హెవీ డ్యూటీ టైర్స్‌తో, టోర్క్ కన్వర్టర్, షటిల్, రివర్సర్ సింక్రోమెష్ గేర్ బ్యాక్స్ బిగింపబడినది. ఇన్సూరెన్స్ లైఫ్ ట్యాక్స్, TCS, TR మరియు రిజిస్ట్రేషన్ మరియు ఒక సంవత్సరం నిర్వహణ ఛార్జీలు కలిపి దాని తయారీ, సరఫరా & అందవేత b). 0.90 క్యూ.మీ. ఎక్స్‌కవేటర్ బకెట్, II) తయారీ, సరఫరా & అందవేత డ్యూయల్ క్లచ్ ట్రాక్టర్ డోజర్, 2wd ఫిక్స్‌డ్ ట్రాక్ ఫ్రంట్ యాక్సిల్, గ్రీజ్, కాలర్ షిఫ్ట్ 12 Fx4 Trm/12x4 స్పీడ్, ఓపెన్ op.Stn. హైడ్రాలిక్ స్టీరింగ్, సింగిల్ SCV, రివర్స్ PTO, JD స్టాండర్డ్ రాక్ షాఫ్ట్, సీటు, స్వైన్, TR విడి భాగాలు, ఇన్సూరెన్స్ వీల్ వెయిట్స్ కలుపుకొని. III) తయారీ, సరఫరా & అందవేత టాటా ACE గోల్డ్ డీసెల్ BS-VI నాలుగు వీలర్ల ఆటో మేగ్జిమమ్ పవర్ 2 సిలిండర్ 702 CC DI ఇంజిన్ యొక్క సరఫరా, గరిష్ఠ విద్యుత్ 14.60 KW (20 hp) @ 3600 RPM, గరిష్ఠ Torque 45 NM @ 1800-2000 RPM, గరిష్ఠ రెడియబిలిటీ 27.50% గేర్ బాక్స్ టైప్ GBS 65-4/6.31, 30.0 లీటర్లు ఫ్యూయల్ ట్యాంక్ సామర్థ్యం, DEF 10.00 లీటర్లు, క్లచ్ సింగిల్ ప్లేట్ డ్రైఫ్రిక్షన్ దయాఫ్రమ్ టైప్, బ్రేక్-ఫ్రంట్ డిస్క్ బ్రేక్స్, రేర్-డ్రమ్ బ్రేక్స్, సస్పెన్షన్-ఫ్రంట్ ప్యారా బోలిక్ లీఫ్ స్ప్రింగ్, రేర్-సెమీ ఎల్లిప్టికల్ లీఫ్‌స్ప్రింగ్ టైర్లు 145 R12LT 8 PR రేడియల్, 2100 వీల్ బేస్, 160 mm గ్రౌండ్ క్లియరెన్స్, 4300 mm కనీస టర్నింగ్ రేడియస్, గరిష్ఠ GVW 1670, పేలోడ్ 750, సీటింగ్ సామర్థ్యం డ్రైవర్+1. b). బిన్ సైజ్ పొడవు 7.3", వెడల్పు 4-9" ఎత్తు 2-6", మెయిన్ బాటమ్ ఫ్రేమ్ 75x40 MS ఛానల్, పొడి మరియు తడి పార్టిషన్, 40x40 పైప్‌లతో బ్యాక్ డోర్లు మరియు 18 G MS షీట్లు, లోపల ఎపోక్సీ పెయింట్/వెట్ డస్ట్‌లో ACP క్లాడింగ్, బయట వైపు ఆకుపచ్చ మరియు నీలం ASPA పెయింట్, OLUME 2.8 క్యూబిక్ మీటర్లు, GPRS సిస్టమ్, బ్రాండింగ్, హైడ్రాలిక్ డబుల్ యాక్టింగ్ సిలిండర్లు, 12V పవర్ ప్యాక్, బేటరీతో పని చేసేది, MIC సిస్టమ్, ఇన్సూరెన్స్, లైఫ్ ట్యాక్స్, TCS, TR మరియు రిజిస్ట్రేషన్ కలుపుకొని. బిడ్ దాఖలు ప్రారంభ తేది: 29.06.2024న ఉ.11.00 గం, బిడ్స్ దాఖలుకు చివరి తేది: 03.07.2024 ఉ.11.00 గం.వద్ద. బిడ్స్ తెరుచుట: 03.07.2024 ఉ.11.30 గం.వద్ద. తదుపరి వివరాలకు సంప్రదించవలసినది: 9652753790.
DIPR.No.1209-PP/CL/Advt/1/2024-25, తేది: 28.06.2024 సం/- కమిషనర్, మక్తల్ మునిసిపాలిటీ

వార్త

సమర్థులైనవారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులు అవుతారు. తక్కిన వారు వారినే అనుసరిస్తూ ఉంటారు.

-రాధాకృష్ణన్

# అప్రమత్తతే అసలైన ఔషధం!

'అప్పిచ్చువాడు, వైద్యుడు ఎప్పుడు ఎడతెగక పారు యేరు...' లాంటి ఊరునే నివాసానికి ఎంపిక చేసుకోవాలని ఏనాడో సుమతీశతకకారుడు చెప్పాడు. వైద్యానికి ఎంత ప్రాముఖ్యత ఉందో ఇంతకుమించిన ఉదాహరణ అక్కర్లేదు. జనారోగ్యమే జాతి మహాభాగ్యమని దేశప్రజలందరిని పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ రూపకర్తలు కూడా ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. అయినా ఆ కోణంలో ఆశించిన మేరకు అడుగులు పడడం లేదేమోననిపిస్తున్నది. దేశంలో ఇప్పటికీ ప్రజలందరికి సంపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు. కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. మొన్నటి కరోనా రక్కసి చేసిన బీభత్సంతో మన వైద్యఆరోగ్యరంగం డొల్లతనం బయటపడింది. ప్రాణవాయువు (ఆక్సిజన్) లేక వేలాది మంది మరణించారంటే ఏమనుకోవాలి. కనీస వసతులు, వనరులు లేక వేలసంఖ్యలోనే మరణాలు సంభవించాయి. ఊహించని విధంగా ఈ రక్కసి విరుచుకుపడడంతో ఈపరిస్థితి దాపురించిందని పాలక పెద్దలు మొదటిసారి కరోనా విజృంభణ ప్రారంభంలో సెలవిచ్చారు. కానీ రెండోసారి కూడా విజృంభించి బీభత్సమే సృష్టించింది. ఆనాడు కరోనా సోకి ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వెళ్లినా వైద్యం అందించలేని స్థితిలో డాక్టర్లు ఉన్నారు. బెడ్లు లేవు. అవసరం మేరకు వెంటిలేటర్లు లేవు. మందులు లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే కొవిడ్‌పై యుద్ధానికి అవసరమైన సాధన సంపత్తిని సమకూర్చడంలో యేడాది తర్వాత కూడా పాలక వర్గాలు విఫలమయ్యాయనే చెప్పొచ్చు. దేశ ఆరోగ్యవ్యవస్థలు ఎంతటి బలహీనంగా ఉన్నాయో ఆనాడు అందరికి బహిర్గతమైంది. ఈ కరోనా పోరులో సాక్ష్యాత్తు వేలాది మంది వైద్యసిబ్బందే బలైపోయారు.ఇంతటి భారీ ప్రాణ, ఆస్తి నష్టాలు చోటుచేసుకున్న తర్వాత కూడా గుణపాఠం నేర్చుకోకపోవడం దురదృష్టకరం. పాలకులకు ఎన్నో ప్రాధాన్యతలు ఉండొచ్చు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలకు వెచ్చిస్తున్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్నవారికి చేయూతనిచ్చి వారిని ఆ కూపం నుంచి బయటపడేసేందుకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ అదే సమయంలో ప్రజారోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు, తదితర అంశాల్లో అంతగా ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్రాలు వైద్యరంగానికి కేటాయిస్తున్న బడ్జెట్‌ను చూస్తే ఈ విషయం చెప్పకనే చెబుతుంది. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవద్దని చెప్పడం లేదు. కానీ అదే సమయంలో వైద్యరంగాన్ని విస్మరించడం ఎంతటి ప్రమాదానికి దారితీస్తుందో కరోనా కాలంలో బయటపడింది. కళ్లముందు ప్రాణాలు పోతున్నా కనీసం ప్రయత్నం కూడా చేయలేని నిస్సహాయకస్థితిలో ఉన్నారంటే ఏమనుకోవాలి. ఎన్నో విదేశాలతో పోల్చినా భారత్‌లో వైద్యరంగానికి కేటాయిస్తున్న నిధులు అంతంత మాత్రమనే చెప్పొచ్చు. ప్రైవేట్ వైద్యం అందుబాటులో ఉండడంతో కొంతవరకైనా ఖరీదైన వైద్యం లభిస్తున్నది. గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. మౌలిక వసతులు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆరోగ్యం,అవసరాల కోసం పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రామాణికాలకు ఏమాత్రం పోల్చడానికి వీలులేకుండా ఉన్నాయని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 2019 లెక్కల ప్రకారం ఒక్క భారత్‌లో దాదాపు ఏడు లక్షలకుపైగా గ్రామాల్లో తొంభై కోట్ల మందికిపైగా ప్రజలు నివసిస్తుంటే ముప్పైవేల ప్రాథమిక కేంద్రాలు సేవలు అందిస్తున్నాయి. అందులో అధిక శాతం ఆరోగ్య కేంద్రాలు ఒకే వైద్యుడికే పరిమితంచేశారు. ఐదు శాతం అసలు వైద్యుడు లేకుండా నడుస్తున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక దేశప్రజలు చేస్తున్న ఆరోగ్య వ్యయంతో రోగనిరోధక శక్తి కోసం 9.6శాతం వెచ్చిస్తుండగా, మూడులక్షల అరవైవేల కోట్ల రూపాయలు రోగ చికిత్స కోసం ఖర్చు చేస్తున్నారు. ప్రైవేట్ వైద్యం బీదా బిక్కిలకే కాదు సామాన్యుడికి కూడా అందుబాటులో లేకుండాపోయింది. ఫైవ్‌స్టార్ ఆస్పత్రుల కల్చర్‌లోకి అడుగుపెట్టే పరిస్థితిలో మామూలు ప్రజలు లేరు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో వెళ్లవలసి వస్తే ఆరోగ్యం మెరుగుపడినా ఆర్థికంగా మాత్రం కోలుకోలేకపోతున్నారు.మామూలు జ్వరం వచ్చినా, యూరిన్, బ్లడ్ వంటి చేయగలిగిన పరీక్షలన్నీ రోగి ఆర్థిక పరిస్థితిని బట్టిచేయిస్తున్నారు. అవసరమోలేదో రోగులకు తెలియదు కనుక ప్రశ్నించే అవకాశం లేదు. ఇలా అందరూ చేస్తున్నారని చెప్పలేకపోయినా అధికశాతం ప్రైవేట్ ఆస్పత్రులు ఇదే రకమైన వ్యాపార మార్గంలో పయనిస్తున్నారు. కొన్ని ఆస్పత్రులకు రోగుల అమాయకత్వం కల్పతరువుగా మారుతున్నది. ఇప్పటికైనా వైద్యరంగంపై పాలకులు ప్రత్యేక దృష్టిపెట్టాలి. డాక్టర్లను, సిబ్బందిని అవసరం మేరకు నియమించడమే కాదువారిని అక్కడికి పంపి ప్రజలకు అందు బాటులో ఉంచి సేవలు అందించినప్పుడే ప్రయోజనం ఉంటుంది. ఆరోగ్యం విషయంలో బాధ్యతంతా ప్రభుత్వాలపైనే వేయకుండా ప్రజలు కూడా స్వీయనియంత్రణ పాటించాలి. అన్నింటి కంటే మించినది అప్రమత్తతే అసలైన ఔషధం.

ఏ పని అయినా తరచు చేస్తుంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.



ఎడ్వర్డ్స్

మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.



వినోబా భావే

## ప్రజావాక్కు



### సంప్రదాయాలకు పట్టం కట్టాలి

ప్రజాతీర్పు స్ఫూర్తిని పార్లమెంట్ ప్రతిబింబించాలి. కాపురం చేసేకళ కాళ్ల కడుక్కున్నప్పుడే తెలుస్తుందంటారు. 18వ లోక్‌సభ కొలువుతీరిన వెంటనేఅధికార, ప్రతిపక్షాలు తమతమ రంగులు బయట పెట్టాయి. మాటలు పార్లమెంటు గోడలుదాటినా పనులుపాతవే అని నిరూపించాయి.ప్రోటెంస్పీకరు ఎంపికమొదలుకొని తమమధ్య ముందు ముందు విభేదాలు తప్ప ఏకాభిప్రాయం ఉండబోదని తెలియచెప్పాయి. సభలో అత్యంత సీనియర్‌ని ప్రోటెం స్పీకరుగా ఎంచుకొనిగౌరవిస్తారు. అలాఅయితే విపక్షానికి చెందిన సురేష్‌ని నియమించాలి. కానీ అధికార పక్షం తమ పార్టీకి చెందిన సభ్యుణ్ని నియమించింది.అలా పరిమిత అధికారం, రెండు,మూడు రోజులతాత్కాలిక పదవీ కాలం ఉన్న గౌరవ స్థానం విషయంలోనే అధికార పక్షం సంకుచితంగా ఆలోచించింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### పరీక్షాపే చర్చకాదు ముఖ్యం

విశ్వవిద్యాలయాలను సందర్శించడం అక్కడ ప్రారంభోత్సవాలను చేయడం విద్యా విషయాల గురించి నాలుగు మాటలు మాట్లాడటంలోనే అంతా అయిపోలేదు. విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే పరీక్షలను సక్రమంగా నిర్వహించగలిగాలి. పరీక్షలు వివాదాస్పదం కాకుండా చూడాలి. ఇందులో ఏ చిన్న తప్పు జరిగినా విద్యారంగం నిర్వీర్యమవుతుంది. విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు. చదువు పట్ల వారికి శ్రద్ధ తగ్గిపోతుంది. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే విద్యాధికారులు, పాలకులు అప్రమత్తంగా ఉండాలి. పరీక్షాపే చర్చ కార్యక్రమంనిర్వహిస్తున్నవారు ఆపరీక్షలు సక్రమంగా ఎలాంటి అక్రమాలకు, అవకతవకలకు ఆస్కారం లేకుండా జరిగేలా చూడడం చాలా ముఖ్యం.

-మిథునం, హైదరాబాద్

### షార్ట్‌కట్ రూట్లపై దృష్టి సారించాలి

దేశంలో చాలా వరకూ విమానాలు సుదీర్ఘ ప్రయాణాలు చేసి గమ్యస్థానం చేరుతుండడం లైట్‌పెట్రోల్, సమయం వృధా అవుతుంది. భారతావనిలో రోజుకు కొన్ని వందల కొద్ది ఏరోప్లేన్‌లురాకపోకలు సాగిస్తుంటాయి.విదేశీ ప్రయాణాలతోపాటు భారతదేశ ఆకాశమార్గంలో,కొత్త రూ ట్లతో రద్దీనిఅదుపుచేస్తూ, షాట్‌కట్‌పై దృష్టిపెట్టేదిశగా, సంబంధితనిపుణులతో సమావేశమై అడుగుముందుకు వేయాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### గుంతలు లేని రహదారులు

రాష్ట్రంలో వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్లకు చేసే మరమ్మతులు గత యేడాది నుంచి నిలిచిపోయాయి. ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే రోడ్లవిస్తరణ,అవసరమైన ప్రాంతాల్లో ఆర్‌వోబీలు, వంతెనల నిర్మాణాల పనులు మంజూరు చేసి వర్షాలు తగ్గుముఖం పట్టగానే అన్నిరోడ్లకు ప్యాచ్ వర్కులు, బాగా దెబ్బతిన్న రోడ్లకు అయితే బిటిలేయర్‌తో పునర్మించేవి.అయితే గతరెండేళ్ల నుంచి నామమాత్రంగా తప్పితే ఎక్కడా చెప్పుకోదగిన మరమ్మతులు చేయలేదని గతప్రభుత్వం సంక్షేమపథకాలకు మినహా అభివృద్ధి పనులకు బడ్జెట్‌ని విడుదల చేయకపోవడంతో కొత్తరోడ్ల నిర్మాణం మాట అటుంచి ఉన్న రోడ్ల మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదని వార్తలు వస్తున్నాయి. అధ్వానపు రోడ్ల కారణంగా నిత్యంవందల సంఖ్యలో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు.ఈరోడ్లదెబ్బకు లక్షలు ఖరీదుచేసే వాహనాలతోపాటు అమూల్యమైన ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### శిక్షణ ఇవ్వాలి

మన రాష్ట్రంలో చాలాకాలం నుండి ఆశావాలంటీర్లు ఆరోగ్యశాఖలో పనిచేస్తూ గర్భిణీ స్త్రీలకు ఇవ్వాల్సిన మందులు ఇతర అన్ని కార్యక్రమాలకు సమాచారం, అవసరమైన పనిచేస్తూ ఉపయోగకరంగాఉన్నారు. వీరిసేవలను గ్రామస్తులు వినియోగించుకోవాలి. ఎన్నికల సమయంలో వీరికి ఇవ్వాల్సిన భృతి అందలేదని బాధపడుతున్నారు. నెల వేతనం కూడా కొంత తక్కువ ఇస్తున్నట్లు నిరసన తెలిపారు.జిల్లా అధికారుల సమన్వయంతో చర్చించి వీరికి తగిన న్యాయం చేస్తే ఆరోగ్య సేవలు మరింత వృద్ధి చెందుతాయి.పిహెచ్‌సి స్థాయిలో శిక్షణ కూడా ఇవ్వొచ్చు.

-బొల్లోజు మేఘానథమ్, విశాఖపట్నం

### ప్రాణాలు కాపాడుకోవాలి

ఎన్నికల్లో పాము కాటుకు గురైతే మొదటి మూడు గంటల్లోనే బాధితులకు సరైన మందువేస్తే ప్రాణాపాయం తప్పుతుంది. మెదడులో రక్తం గడ్డకట్టడం, పక్షవాతం,కంటిచూపు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం తదితరాల్ని నివారించగల వీలుంటుంది. కాబట్టి మూఢనమ్మకాలైన నాటు మందుల్ని పాము మంత్రాల్ని నమ్ముకొని ప్రాణాలు పోగొట్టుకోకుండా వెంటనే ఆస్పత్రుల్ని ఆశ్రయించి ప్రాణాలు కాపాడుకోవాలి. నాటు మందులు, గృహ వైద్యం పై నమ్మకం పెట్టుకోకుండా డాక్టర్లను సంప్రదించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# చాపకింద నీరులా 'కిడ్నీ' వ్యాపారం!

**ముఖ్యంగా కిడ్నీ బాధితులు నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేసింది. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో, అందుబాటులో లేవనే చెప్పొచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.**

దామెర్ల సాయిబాబ

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది.అదే ఆశ మరో అడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతోకొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడు ఆలోచించడం లేదు. ఏమి చేసి అయినా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఇది అది అని కాదు ఎక్కడబడితే అక్కడ డబ్బుసంపాదనే ధ్యేయంగా కొందరు చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడంలేదు. మానవ అవయవాలు, జీవితాలతో వ్యాపారం చేసే దుస్సంప్రదాయానికి తెగపడుతున్నారు. ఈ డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి ఆ తర్వాత సదరు వ్యక్తిని హతమార్చి డబ్బు కాజేసే కార్యక్రమం గూర్చి వింటుంటుంటే ఆవేదన కలుగుతుంది. అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడుతున్నారు.కేసులు నమోదవుతున్నా ఇవేమీ వాటిని ఆపలేకపోతున్నాయి. మనుషుల ప్రాణాలు అత్యంత పాశవికంగా హత్యచేసి దాన్ని డబ్బుగా మార్చుకోవడంకంటే మరొక కిరాతకం ఉండదేమో. ఇక మానవ అవయవాల వ్యాపారం కూడా తెలంగాణలో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ చాపకింద నీరులా విస్తరిస్తున్నది. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. గుర్తుతెలియని మృతదేహాల నుండి అవయవాలను సేకరించి అమ్ముకునే ముఠా సంగతి గతంలో పోలీసుల దృష్టికివచ్చింది. కొందరు మెడికల్ కాలేజీల్లో విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ సంగతి అలా ఉంచితే నిరుపేద యువకులను, డబ్బును ఎరగాచూపి మాయమాటలతో నమ్మించి విదేశాలకు తీసుకువెళ్లి కిడ్నీలు అమ్మిస్తున్న ముఠాలు ఇటీవల దేశంలో చాపకిందనీరులా విస్తరిస్తున్నాయి. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. తాజాగా వెలుగుచూసిన అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ సూత్రధారి హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడుగా కేరళ పోలీసులు అనుమానిస్తున్నారు. కొచ్చి విమానాశ్రయంలో ఇటీవల పట్టుబడిన సబిత్ నాసిర్ ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఎర్నాకుళం రూరల్ ఎస్‌పి వైభవ్ సక్సేనా ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం ఇటీవల హైదరాబాద్‌కు వచ్చి దర్యాప్తు చేశారు. ఈ కిడ్నీ వ్యాపారంలో ముగ్గురు పాలుపంచుకోగా అందులో హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూసిందని చెప్తున్నారు. మొత్తం ఈ ముఠా ముప్పై,నలభై మంది యువకులను ఇరాన్ తరలించి కిడ్నీ మార్పిడి చేసినట్లు సమాచారం. అటు కర్ణాటక ఇటు తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పేద యువకులను ఇరాన్‌కు తీసుకువెళ్లి అక్కడ వారి కిడ్నీలను అమ్ముతున్నారు. ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్న పేద యువకులను గుర్తించి వారికి డబ్బు ఆశచూపి, వారికి కావాల్సిన పాస్‌పోర్టు, వీసాలు దళారులే సమకూర్చి ఇరాన్‌కు తరలిస్తున్నారు. ఎవరి కిడ్నీ ఏగ్రహీతకు సరిపోతుందో మెడికల్‌గా నిర్ధారించుకొన్న తరువాత ఈమార్పిడి కార్యక్రమం చేయిస్తున్నారు. ఆ తరువాత దాతను ఒక ప్రైవేట్ అపార్ట్‌మెంట్లో మూడువారాలు పైగా ఉంచి పూర్తిగా కోలుకొన్న తరువాత స్వస్థలాలకు పంపిస్తున్నారు. ఈ వ్యాపారంలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. ఇప్పుడే కాదు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు బయటపడ్డాయి. హైదరాబాద్‌కు చెందిన ఒక యువకుడు కొలంబోలో మృతిచెందడంతో ఈవ్యాపారం గూర్చి ఒక్కసారిగా అప్పట్లో గుప్పుమ

**ఒక్క మాట**

న్నది. పట్టభద్రుడైన ఆ యువకుడు ఉద్యోగ అన్వేషణలో విశాఖపట్నం వెళ్లుతున్నట్లు కుటుంబసభ్యులతో చెప్పి బయలుదేరి వెళ్లాడు. ఆ మరుసటి రోజే తాను కొలంబోలో ఉన్నట్లు తనతోపాటు మరికొందరు వ్యక్తులు కూడా ఉన్నట్లు సమాచారం అందించాడు.ఉద్యోగం కోసం కొలంబోకు వచ్చినట్లు మరో రెండుమూడు వారాల్లో హైదరాబాద్‌కు వస్తున్నట్లు సమాచారం ఇచ్చాడు. కానీ మరో రెండురోజుల తర్వాత కొలంబోలోని ఒక ఆస్పత్రి నుంచి ఆ యువకుడు మరణించినట్లు ఫోన్ రావడంతో కుటుంబమంతా దిగ్భ్రాంతికిగురైంది. ఏమీ చేయాలో పాలుపోని కుటుంబ సభ్యులు భారత హైకమిషన్‌ను ఆశ్రయించడంతో వారు సానుకూలంగా స్పందించి మృతదేహాన్ని తెప్పించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అప్పటికే ఆ యువకుడు మరణించి రెండువారాలకు పైగా కావడంతో శవం వచ్చిన రోజే హడావుడిగా అంత్యక్రియలు పూర్తిచేశారు. అంత్యక్రియలు పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు అనుమానాలు వచ్చాయి. వైజాగ్ వెళ్లతున్నట్లు చెప్పికొలంబోకు ఎందుకు వెళ్లినట్లు? ఎలా వెళ్లాడు? ఎవరు తీసుకువెళ్లారు? డబ్బు ఎక్కడిది? తదితర ప్రశ్నలు తలెత్తడంతో ఆ యువకుడికి సంబంధించిన ఈమెయిల్స్ చెక్ చేయడంతో కిడ్నీలు కొనుగోలు చేసే ఏజెంట్లతో సంప్రదింపులు జరిపినట్లు వారి దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మొత్తం వ్యవహారం బయటకు వచ్చింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠాను పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీ ఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీ పత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కిడ్నీలు అమ్మే ఇద్దరు వ్యక్తులను గతంలో పోలీసులు పట్టుకున్నారు. ఎందరో యువకులు దళారుల మాయలోపడి డబ్బుల ఆశలో ఈ వలలో చిక్కుకొంటున్నారు. మరోకపక్క కిడ్నీవ్యాధులు ప్రబలిపోతున్నాయి. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీ వ్యాధులు తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా బాగా పెరిగిపోయాయి. కొన్ని సందర్భాల్లో కిడ్నీ మార్పిడికి ప్యాకేజీ కింద ముప్పైనుంచి నలభై లక్షలవరకు చెల్లించాల్సి వస్తున్నది. వ్యవసాయరంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులతోపాటు కల్తీకూడా ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. దీనికితోడు వాతావరణ కాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్రపిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నట్లు వైద్యవర్గాల అంచనా. దాదాపు పదిలక్షల వరకు మూత్రపిండాలు మార్పిడి చికిత్స చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చేదాతలు ముందుకు రావడం లేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక దయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లో లేరు. మరొకపక్క ప్రభుత్వం నుండి ఈ విషయంలో పెద్దగా శ్రద్ధ కన్పించడం లేదు. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయ వాలు సేకరించి 'జీవన్ ధార్' పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్న వారికి సీనియార్టీ బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. అయితే దాత నుండి అవయవాలు వేరు చేసిన తర్వాత వీలైనంత త్వరగా రోగికి అమర్చాల్సి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఈ మార్పిడి చికిత్స సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన డాక్టర్లు కానీ, పరికరాలు, మౌలికవసతులు లేవు. తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో దయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మంచానికే పరిమితమై రోజురోజుకూ కృంగికృశించి అసువులు బాస్తున్న వేలాది కుటుంబాల వేదన వర్ణనాతీతంగా ఉంది. ముఖ్యంగా కిడ్నీ బాధితులు నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ దయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్సఅందించే ఏర్పాటు చేసింది. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో ,అందుబాటులో లేవనే చెప్పొచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది. •

# లౌకికవాద పార్టీలు లౌక్యం ప్రదర్శించాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో అధికార పక్షమైన బిజెపి మెజార్టీ తగ్గిపోవడానికి కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలపై సామాన్య ప్రజానీకంలో పెరిగిపోతున్న అసంతృప్తి, తొలగిపోతున్న భ్రమలు. ఆర్థిక సంస్కరణల పిమ్మట పారిశ్రామిక, ఐటి, ఆటో,రియల్ ఎస్టేట్ వంటి రంగాల అనూహ్య వృద్ధితో దేశం అభివృద్ధి చెందినా, ఆ ఫలాలు సమాజం మొత్తానికి లభించకపోగా కార్పొరేట్ సంస్థలకే మేలు చేస్తుంది. సంస్కరణల మొదట దశలో నష్టమొస్తున్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్నామని చెప్పినప్రభుత్వాలు,నేడు లాభాలు వస్తున్న సంస్థలను, పరిశ్రమలను, ఉపాధి పేరుతో ప్రకృతి, ప్రజాసంపదలను చౌకగా తమకి నచ్చిన కార్పొరేట్ పెద్దలకు కట్టబెడుతూ ఉన్నాయి. మరోవైపు ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది.అయినా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవడానికి కారణం కొంత లౌక్యం లోపించడం. కొన్ని చోట్ల ఆ పార్టీల్లో ఐక్యత లేకపోవడం కూడా. మరోవైపు బిజెపి దేశభక్తి నినాదంతో ఒకే దేశం, ఒకే ప్రజ అంటూఉమ్మడి పౌర చట్టం, త్రిపుల్ తలాక్, విద్యాలయాల్లో ఒకే యూనిఫాం వంటి విషయాల్లో అందరు సమానమే అని లౌక్యంగా ముందుకుపోతుంది. తాజాగా పౌరసత్వ సవరణ చట్టం విషయంలో కూడా పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి పొరుగుదేశాల్లో మత వివక్షతకు,దాడులకు గురి అవుతున్న హిందువుల రక్షణకు చట్టంతెచ్చామని ప్రభుత్వం చెబుతుంటే మతాలకతీతంగా పౌరసత్వం ఇవ్వాలనికాంగ్రెస్, వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అందరికీ పౌరసత్వం ఇస్తే అక్రమ వలసలు పెరుగుతాయని ప్రభుత్వం వాదిస్తుంది. ఈ క్రమంలో బిజెపి హిందువుల అనుకూలపార్టీగా, ఆ పార్టీలేమో హిందువుల వ్యతిరేక పార్టీలుగా కనిపిస్తూ వెనుకబడిపోతున్నాయి. ప్రజలు మాత్రం ఈ సమస్యలను తమకు సంబంధం లేనివిగా భావిస్తున్నారు. విద్యాపరంగా, ఆర్థికపరంగా అభివృద్ధి చెందే కొద్దీ మూఢనమ్మకాలు, చాందస భావాలు కూడా తగ్గిపోతున్నాయి. ఇప్పుడు కొన్ని గల్ఫ్‌దేశాల్లో ఇతర మతస్తులు ప్రార్థనాలయాలు నిర్మించుకునే మతసహనం కూడా వచ్చింది. అయితే నేటి కార్పొరేట్ అనుకూల విధానాలతో అక్రమ కుబేరులు, కుచేలుర సంఖ్య కూడా బాగానే పెరిగిపోతుంది. కనుక ఇప్పుడైనా ఆ పార్టీలు సామాన్య ప్రజలపై పడిన పన్నుల భారం తగ్గించి సామాజిక న్యాయం జరగాలని కోరుకుంటే కొందరు రాజకీయ నాయకులు సూచించినట్లు కొన్ని దేశాల్లో వలె మనదేశంలో కూడా కుబేరులపై వారసత్వ పన్ను,సంపద పన్నుల విధింపు కోసం డిమాండ్‌చేయాలి. పెరుగుతున్న ధరలు, అసంఘటిత రంగంలో ఉన్న నిరుద్యోగులు, రైతులు, గ్రామీణ ఉపాధి పథకాల కూలీల వంటి పేదల సమస్యలపైనా గట్టిగా గళమెత్తాలి.చివరిగా ఓటర్లు రాజకీయ పార్టీల మేనిఫెస్టోలు, వాటిలోని పథకాల వివరాలు చదివి ఓట్లు వేయరని నాయకులు గ్రహించాలి. ఎన్నికల సమయాన అధికారంలో ఉన్న ప్రభుత్వ పని తీరుతెన్నులు చూసి ఓట్లువేస్తారు. ఉదాహరణకు తాజాగా మన పొరుగున ఉన్న కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి జనాకర్షక పథకాలను ప్రవేశపెట్టినా, గత శాసనసభల ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం కూడా రాకపోగా అధికార పార్టీ బలంతగ్గింది. అంటే అధికశాతం ఓటర్లు ఆ పథకాలను పట్టించుకోలేదు.కనుక రాష్ట్రంలో కూడా అధికార తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడే అన్ని అంశాలపై హడావుడి నిర్ణయాలు తీసుకో కుండా పరిపాలన గాడిలో పెట్టే ప్రాధాన్యత గల అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలి. •

# కలుషితమవుతున్న మంచి నీటి వనరులు

మేకిరి దామోదర్

మొన్నటివరకు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేసి ఉడికించిన వేసవి కాలాన్ని తరిమేస్తూ చల్లటి చిరు జల్లులతో పలకరించే వానాకాలం ఉరుములు, మెరుపులతో వస్తుంటే ఎవరికి మాత్రం ఆనందంగా ఉండదు. అయితే మనకే కాదు. ఇది జబ్బులకూ ఆహ్లాదకరమైన కాలమే. కానీ ఈకాలంలో డెంగ్యూ, న్యుమోనియా, మలేరియా, వాంతులు, విరోచనాలు, కామెర్లు వంటి ఎన్నో జబ్బులు విజృంభిస్తుంటాయి. చాలా వరకు ఇవి మామూలుగా తగ్గిపోయే సీజనల్ వ్యాధులే. అయినా కొందరికి ప్రమాదకరంగానూ మారొచ్చు. మధుమేహం, అధిక రక్తపోటు వంటి జబ్బులతో బాధపడేవారికి, వృద్ధులకు, పిల్లలకు, గర్భిణులకు కొన్నిసార్లు ప్రాణాంతకంగా పరిణమించవచ్చు. కాబట్టి వానాకాలంలో దోమల విజృంభణ, బెడద నుంచి బయటపడటానికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత చాలా అవసరం. కనీస జాగ్రత్తలు తప్పనిసరి అవసరం. వ్యాధుల బారిన పడుతుంటారు జనం. వయసుతో నిమిత్తం లేకుండా పిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు ఎంతో మంది ఆస్పత్రుల్లో చేరటం చూస్తుంటాం. ఈ కాలంలో వాతావరణం మారటమే కాదు కలుషితమయ్యే నీరు, ముసురుకొచ్చే దోమల దండుతో వచ్చే జబ్బులు చాలాఎక్కువ. అంతేనా అప్పటికే ఉన్నకొన్ని జబ్బులు తీవ్రం కావచ్చు. ఎందుకంటే వర్షాకాలంలో వాతావరణం మారటం శ్వాసకోశ వ్యవస్థ మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. శ్వాసమార్గాలు సంకోచించడం వల్ల అలర్జీలు, ఆస్తమా, సైనసైటిస్, సిఓపిడీ వంటి సమస్యలు ఉధృతం అవుతాయి. అలాంటి సమస్యలతో బాధపడేవారు ముందే డాక్టర్‌ను సంప్రదించి మందులు మోతాదులను సరిచేసుకోవాలి. ఈ ఇన్ఫెక్షన్లను నిర్లక్ష్యం చేస్తే సరైన చికిత్స తీసుకోకపోతే తీవ్రమయ్యే ప్రమాదం ఉందని గమనించాలి. కాబట్టి ఈ వానాకాలంలో అకాల వర్షాలతో బయటికి వెళ్లి తడిసి రావడం మూలంగా రోజుల తరబడి విరామం లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వరద నీటి ద్వారా నీటి వనరులు కలుషితమవుతాయి. డ్రైనేజీ వ్యవస్థ స్తంభించడంతో మురుగు నీటిలో దోమలు పెరుగుతాయి. తాగునీరు కలుషితమవుతుంది. వర్షాకాలం ప్రవేశిస్తున్న తరుణంలో ఇలాంటి పరిణామాలు పరిపాటే. అయినా ప్రభుత్వాలు, స్థానిక, పురపాలక, నగర, నగరపాలక సంస్థలు డ్రైనేజీ వ్యవస్థల్లో పూడికతీతలు లేకుండా చేస్తూ, వర్షపు నీటి వరద సాఫీగా వెళ్లేలా చూడవలసిన అవసరం ఉంది. తాగునీరు కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత ఆయా సంస్థలపై ఉంది. ముఖ్యంగా ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్య, పారిశుధ్య శాఖలు దోమల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాల్సి ఉంది. అలాగే మరోవైపు ఏజెన్సీప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖలను అప్రమత్తపర్చాల్సి ఉంది. ఎందుకంటే ఆ కలుషితమైన నీరు తాగడం, దోమల విజృంభించిన వాతావరణ పరిస్థితుల మూలంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఒక్కోసారి గూడాలకు గూడా




లే డెంగ్యూ ఫీవర్, గ్రామాలకు గ్రామాలే వ్యాధులతో మంచం పట్టిన రోజులు చాలాఉన్నాయి. ఇవి జిల్లా కేంద్రాలకు దూరంగా ఉండటంతో నాణ్యమైన వైద్యసేవలు సత్వరమే అందించడం కష్టం. ముందస్తు జాగ్రత్త చర్యలే తక్షణ రక్షణ. గత అనుభవాల దృష్ట్యా చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని గమనించండి. ప్రపంచవ్యాప్తంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు 85 దేశాలను పీడిస్తూ ఉన్నాయి. యేటా 70కోట్ల మంది వీటి బారినపడుతున్నారు. అందులో 7.25లక్షల మంది చనిపోతున్నారు. భారత దేశంలో దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, జికా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. మనదేశంలో యేటా నాలుగు కోట్ల మంది దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల బారినపడుతున్నారు.రూ.4లక్షల మంది ప్రాణాలు కోల్పోతూ ఉన్నారని అంచనా. ఇది వానాకాలం కావడంతో వర్షాలు మొదలు కాగానే దోమల తాకిడి పెరుగుతుంది.వీటి బెడదను వదలించేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాయి. ఈ క్రమంలో భారత్‌కు చెందిన ఒక అంకుర సంస్థ వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చింది. నీటిలో దాగున్న దోమల లార్వాలను పసిగట్టేందుకు అధునాతన గూఢచర్య, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానాన్ని ఉపయోగించింది. ఈ జీవులకు చౌకలో సమర్థంగా చెక్కుపెట్టడానికి ఇది ఉపయోగపడుతుందని, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానంతో దోమలను లార్వా దశలోనే గుర్తించి మట్టుపెట్టడానికి ఇది ఉపయోగపడుతుందని చెపుతున్నారు. ఎక్కడెక్కడ నిలిచి ఉంటే నీటిలో దోమలు గుడ్లు పెట్టి వాటి సంతతని పెంచి మానవుల్లోకి అనేక వ్యాధులను వ్యాప్తిచేస్తాయో, ఆప్రదేశాలను, కాలువలు, చెరువులు,ట్యాంక్‌లు, మురుగునీటి ప్రాంతాలను గుర్తించి కీటక నాశనాలను ప్రయోగిస్తే లార్వా దశలోనే దోమల వ్యాప్తి అరికట్టవచ్చు అంటున్నారు. తద్వారా మలేరియా, డెంగ్యూ మరణాలను తగ్గించుకోవచ్చు. దీనివల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నాయి. మరోవైపు ప్రస్తుతం దోమల నివారణకు మందులను విచక్షణారహితంగా ఎక్కడపడితే అక్కడ పిచికారి చేస్తున్నారు. ఫలితంగా సంబంధిత నీటి వనరులు విషతుల్యమవుతున్నాయి.అందులోని జలచరాలు, పర్యావరణ వ్యవస్థలకు ఈ విధానం హానికరంగా మారింది. ఈ పోకడలకు చెక్ పెట్టడానికి తాజా పరిశోధన తోడ్పడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ప్రభుత్వాలు ఇలా అధునాతనంగా కనిపెట్టిన అంకుర సంస్థల పరిశోధనా విధానాలను సద్వినియోగపరచుకొని నిఘా ఉపగ్రహ పరిజ్ఞానంతో దోమలను వేటాడుతూ లార్వా దశలోనే మట్టుపెట్టగలిగితే మనం అనేక జబ్బులకు కారణమైన దోమలను నిర్మూలించుకొని సీజనల్ జబ్బులు, తీవ్రమైన జబ్బులకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోగలం. ఇది ఈ రాత్రికి రాత్రే జరిగే పనికాకపోయినప్పటికీ వర్షాకాలం ముంచుకొస్తున్నవేళ తగు జాగ్రత్తలతో అటు వైద్య ఆరోగ్య, పారిశుధ్య శాఖలను ఇటు ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, పట్టణ, నగర మహానగర, పంచాయతీలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి మురుగు నీరు నిల్వలేని, దోమల జాడే లేని సమాజాన్ని ఏర్పరచుటకు చిత్తశుద్ధితో వ్యక్తి కుటుంబం, సమాజం చైతన్యవంతులైన అవగాహనతో వ్యవహరిస్తేనే సీజనల్ వ్యాధులకు దూరం ఉండే అవకాశం మెండుగా ఉంది. ఆ వైపుగా సమాజం, పాలకులు ఉమ్మడిగా ప్రయత్నించాల్సి ఉంది. •

# ట్రంప్ దూకుడు.. బైడెన్ తడబాటు..



ఆసక్తి కరంగా అధ్యక్ష అభ్యర్థుల చర్చ



**వాషింగ్టన్, జూన్ 28:** అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు ప్రత్యక్ష చర్చ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. 2020 అధ్యక్ష ఎన్నికల గందరగోళం తర్వాత వీరిద్దరూ తొలిసారి ముఖాముఖి తలపడ్డారు. అట్లాంటాలోని సిఎన్ఎన్ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. చర్చలో బైడెన్, ట్రంప్ ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. ఒకానొక దశలో సంయమనం కోల్పోయిన నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగారు. మాజీ అధ్యక్షుడు దూకుడు ప్రదర్శించగా బైడెన్ కొన్ని చోట్ల తడబడినట్లు కనిపించారు. బైడెన్‌ను ట్రంప్ ఫెయిల్యూర్‌గా అభివర్ణించారు. ఇందుకు ప్రతిగా ట్రంప్‌ను బైడెన్ దోషి అంటూ ఆరోపణలు గుప్పించారు. చర్చలో నిర్వాహకులు తప్ప మరెవరూ లేకపోవడం గమనార్హం. పైగా ఈసారి ఒకరు మాట్లాడుతుండగా మరొకరి మైక్‌లను కట్ చేశారు. చర్చలో ట్రంప్ పైచేయి సాధించినట్లు సిఎన్ఎన్ పోల్‌లో మెజారిటీ వీక్షకులు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ సైతం బైడెన్ చర్చను నెమ్మదిగా ప్రారంభించినట్లు తెలిపారు. కానీ చివరకు హుందాగా, దీటుగా ముగించారని పేర్కొన్నారు. మొత్తం చర్చలో ట్రంప్ 23 నిమిషాల ఆరు సెకన్లు మాట్లాడగా బైడెన్ 18 నిమిషాల 26 సెకన్లు తీసుకున్నారు. ట్రంప్ హయాంలో అనుసరించిన ఆర్థిక విధానాలపై బైడెన్ విమర్శలు గుప్పించారు. సంపన్నులకు అనుకూలంగా ఉన్నారన్నారు. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. ఉద్యోగ కల్పన పూర్తిగా క్షీణించిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టాల్సిన బాధ్యతను ప్రజలు తనపై ఉంచారన్నారు. అందుకు బదులిస్తూ బైడెన్ హయాంలో అక్రమల వలసదారులకు మాత్రమే ఉద్యోగాలు లభించాయని, ద్రవ్యోల్బణం చుక్కలు చూపిస్తోందన్నారు. అఫ్ఘానిస్తాన్ నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ ఘోరంగా సాగినట్లు ట్రంప్ విమర్శించారు. తన హయాంలో చాలా గౌరవప్రదంగా సైనికులు బయటకు వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. దీనిపై బైడెన్ స్పందిస్తూ ట్రంప్ హయాంలో తాలిబన్లు అఫ్ఘాన్ సామాన్య పౌరులను చంపుతూనే ఉన్నారన్నారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు ఈ సందర్భంగా ఇరాక్‌లో పనిచేసి మరణించిన తన కుమారుడు బ్యూబైడెన్‌ను గుర్తుచేసుకున్నారు. ఇరువురు నేతల మధ్య సాగిన ముఖాముఖి చర్చలో వలస విధానం మరో కీలక అంశంగా మారింది. అమెరికా విధానాలపై ట్రంప్ కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బైడెన్ తెలిపారు. ట్రంప్ మాట్లాడుతూ దేశ దక్షిణ సరిహద్దులను భద్రంగా ఉంచడంలో బైడెన్ విఫలమయ్యారన్నారు. ఈసారి ఎన్నికల్లో గర్భవిచ్ఛిత్తి అంశం కీలకంగా మారింది. తాజా డిబెట్‌లోనూ ఈ విషయం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. గర్భవిచ్ఛిత్తి అనేది మహిళ, వైద్యులు తేల్చాల్సిన అంశమని రాజకీయ నాయకులు కాదని బైడెన్ వ్యాఖ్యా నించారు. ఇజ్రాయెల్‌కు తమ మద్దతు కొనసా గుతుందని బైడెన్ పునరుద్ఘాటించారు. ఇజ్రాయెల్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తూనే దీనికి ఒక ముగింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ట్రంప్ సైతం ఈ విషయంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచారు. అయితే బైడెన్ వైఖరిలో మార్పు వచ్చిందని, ఓ పాలస్తీనా వాసిగా వ్యవహరిస్తున్నారని ఆరోపిం చారు. వీటితో పాటు కొవిడ్ 19, సామాజిక భద్రత, మెడికేర్, పన్నులు, ట్రంప్‌పై కేసులు, 2020 క్యాపిటల్ దాడులు, మాజీ సైనికుల భద్రత, నాటో వంటి అంశాలు సైతం చర్చకు వచ్చాయి.



వర్షం కుండపోత కారణంగా శుక్రవారం రాజధాని ఢిల్లీలో భారీగా ట్రాఫిక్ జామ్ దృశ్యం

# 'నీట్'పై దద్దరిల్లిన ఉభయసభలు

## రాజ్యసభ వెల్‌లోకి దూసుకు వెళ్లిన విపక్షనేత ఖర్గే

## ఆయన వెంట నడిచిన విపక్ష సభ్యులు

## పార్లమెంటరీ సంప్రదాయం కాదన్న జగదీప్ ధన్‌ఖడ్





**న్యూఢిల్లీ,జూన్ 28:** నీటిపేపర్ లీకేజిపై రాజ్యసభలో ప్రభుత్వానికి విపక్షానికి మధ్య మాటల యుద్ధమే జరిగింది. రాజ్యసభలో విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే సభలో వెల్‌లోనికి దూసుకువెళ్లి మరీ విమర్శలుచేసారు. నీట్‌లీకేజిపై వెంటనే చర్చ జరగాలని విపక్షం పట్టుబట్టడంతో అటు ఛైర్మన్‌జగ్‌దీప్ ధంకర్; ఇటు ఖర్గేమధ్య మాటల యుద్ధమే జరిగింది. రాజ్యసభలో గతంలో ఏ ప్రతిపక్ష నాయకుడు చేయనివిధంగా ఖర్గేచేసారని ధంకడ్ విమర్శిస్తే పదినిమిషాలపాటు పదేపదే కోరినా ఛైర్మన్ పట్టించుకోపోవడంతోనే తాను అలాచేయాల్సి వచ్చిందని, పైగా ప్రతిపక్షాలపై సభా ఛైర్మన్ సవతిప్రేమ చూపిస్తున్నారని అన్నారు. పార్లమెంటు చరిత్రనే మార్చివేస్తున్నారని ఆరోపించారు. నీటి యుజి లీకులవల్ల 24 లక్షలమంది విద్యార్థులపై ప్రభావంచూపించిందని చెపుతూ ఖర్గేవెల్‌లోకి దూసుకుపోయారు. ఆయనవెంటే ఇతర విపక్ష నాయకులు కూడా వెళ్లినిరసన తెలిపారు. ఛైర్మన్‌స్థానంలో ఉన్న ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ స్పందిస్తూ పార్లమెంటరీ సాంప్రదాయాలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయని, ప్రతిపక్ష నేత వెల్లోకి దూసుకువస్తారని, డిప్యూటీ నాయకుడు కూడా రాజ్యసభ వెల్‌లోకి అకారణంగా దూసుకువస్తారని ధన్‌కడ్ హిందీలో ఎద్దేవా చేస్తూ వ్యాఖ్యలు చేసారు. తదనంతరం రాజ్యసభను రెండు గంటలవరకూ వాయిదావేసారు. ఈ పరిస్థితికి ఛైర్మన్ మాత్రమే బాధ్యులని తనను అవమానించడమే పనిగా పెట్టుకున్నారని ఖర్గే పార్లమెంటు బయట విమర్శించారు. తాను పూర్తిగా పార్లమెంటరీ నిబంధనలు పాటించానని, పది నిమిషాలపాటు తన చేయిని పైకిలేపి మాట్లాడేందుకు అనుమతించాలని కోరినట్లు చెప్పారు. అయితే ఛైర్మన్ కనీసం తనవైపు కూడా చూడలేదని, అందువల్లనే ఆయన చూసేటట్లు తాను వెల్‌లోకి దూసుకువెళ్లానన్నారు. తనవైపు కనీసం చూడకుండా అవమానించడంవల్లనే తాను నిరసనతెలుపుతూ వెల్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని ఖర్గే చెప్పారు. అయినా ఛైర్మన్ ప్రతిపక్షం అంటేనే సవతిప్రేమ కనబరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసారు. సీనియర్ నాయకుడు జైరామ్‌రమేష్ కూడా సోషల్‌మీడియాలో ధన్‌కడ్‌పైవిమర్శలు సంధించారు. మొట్టమొదటిసారి ఒక రాజ్యసభ విపక్షనేత వెల్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. రాజ్యసభతోపాటు లోక్‌సభలోను నీట్ లీకేజిలపై సభ్యులు నిరసనలు ప్రకటించారు. సభ మొత్తం విపక్షాల నినాదాలతో దద్దరిల్లింది. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కూడా ప్రభుత్వం నీట్‌పై చర్చించేందుకు పరారవుతోందని, దేశంలో నీట్ ఉపద్రవంపై తక్షణమే చర్చించాల్సి ఉంటే ప్రభుత్వం పరారవుతోందన్నారు. నీట్‌ప్రవేశం కోసం విద్యార్థులు లక్షలకొద్దీ వెచ్చించి చదివారని లీకేజితో వారి భవిష్యత్తుమొత్తం నాశనం అయిందని మండిపడ్డారు. ముందురోజు విపక్ష సమావేశంలో కూడా చర్చించామని, ఒకరోజు మొత్తం నీట్‌పై చర్చించాలని డిమాండ్ చేసేందుకు నిర్ణయించామన్నారు. శాంతియుతంగా చర్చలు జరిపేందుకు విపక్షం సిద్ధమేనని, అయితే అందుకు ప్రభుత్వం కలిసి రావడంలేదన్నారు. పార్లమెంటులో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే తనను అనుమతించలేదని రాహుల్ అన్నారు. రెండుకోట్లమంది విద్యార్థులు ఈపరీక్షవల్ల నిరాశకు గురయ్యారన్నారు. ఏడు సంవత్సరాల్లో 70సార్లు పేపర్ లీకేజి సంఘటనలున్నాయని ఇందులో భారీ ఎత్తున అవినీతి దాగుందని రాహుల్ ఆగ్రహం వ్యక్తంచేసారు. విద్యార్థులు ఈ సమస్యపై సత్వర పరిష్కారం కోరుతున్నారని అందువల్లనే చర్చకు పట్టుబడుతున్నట్లు రాహుల్ అన్నారు. నీట్‌పై చర్చ జరగడం ప్రధానికి సుతరాము ఇష్టంలేది విపక్షానికి ప్రభుత్వంతో యుద్ధంచేయాలన్నది కోరిక కాదని, తమ అభిప్రాయాలను సభముందుంచుతుందని అన్నారు. విద్యామంత్రిధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చకు సిద్ధమేనని అది ఇప్పటికే స్పష్టంచేసామన్నారు. ఎవ్వరిప్రమేయం ఉందని తేలినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రపతి తన ప్రసంగంలో కూడా స్పష్టంగా చెప్పారని, ఈ అంశంపై కఠిన చర్యలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇక ఇందులో సందిగ్ధం ఎక్కడ ఉందని సిబిఐ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించి అరెస్టులు చేస్తోందని, ఎవ్వరినీ ఉపేక్షించబోమని మంత్రి బదులిచ్చారు.



## భారత్ విదేశాంగ కార్యదర్శిగా విక్రమ్ మిస్రీ

## 15న బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, జూన్28:** ప్రస్తుతం భారత జాతీయ డిప్యూటీ భద్రతా సలహాదారుగా ఉన్న విక్రమ్ మిస్రిని భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం భారత విదేశాంగ కార్యదర్శిగా పనిచేస్తున్న వినయ్ క్వాట్రా పదవీ కాలం 2024 ఏప్రిల్ 30తో ముగిసింది. ఆయన పదవీ కాలాన్ని ఏప్రిల్ 30 నుంచి జులై 14వరకు పొడిగిస్తూ కేంద్రం2024 మార్చి 12 ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు ఆయన జులై 14 వరకు విదేశాంగ కార్యదర్శిగా కొనసాగనున్నారు. ఆ తర్వాత జులై 15న మిస్రీ ఆయన నుంచి బాధ్యతలు తీసుకోనున్నారు.

## దక్షిణ కొరియా నుంచి దిగుమతి..ఉత్తర కొరియాకు బహుమతి!



**న్యూఢిల్లీ, జూన్ 28:** ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ చిరునవ్వులు చిందిస్తూ ఒకే కారులో హుషారుగా షికారు చేసిన సంగతి తెలిసిందే. ఆ కారును కిమ్‌కు పుతిన్ గిఫ్ట్‌గా ఇచ్చిన విషయం తెలిసిందే. దానిపేరు ఆరుస్ లిమోసిన్. పుతిన్ కాన్వాయ్‌లో అది కీలకం. దీనిలో ఉపయోగించే విడిభాగాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి, దక్షిణ కొరియా నుంచి దిగుమతి చేసుకోవడం గమనార్హం. కస్టమ్ రికార్డులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా ఓ కథనాన్ని వెల్లడించింది. ఆరుస్ కార్లు, మోటార్ సైకిళ్ల విడిభాగాల కోసం 2018 నుంచి 2023 మధ్య రష్యా 34 మిలియన్ డాలర్లను వెచ్చించింది. కారు బాడీ పార్ట్స్, సెన్సార్లు, కంట్రోలర్లు, స్విచ్‌లు, వెల్డింగ్ పరికరాలతో సహా ఇతర భాగాలను దక్షిణ కొరియా నుంచి దిగుమతి చేసుకున్నందుకు 15.5 మిలియన్ డాలర్లను కేటాయించింది. మిగిలిన వాటిని చైనా, భారత్, తుర్కియే, ఇటలీ, ఐరోపా యూనియన్ నుంచి తెప్పించుకుంది. ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి సైనిక చర్య చేపట్టిన తర్వాత కూడా ఈ దిగుమతులు కొనసాగాయి. అయితే కిమ్‌కు బహుమతిగా ఇచ్చిన కారులో ఏ విడిభాగాలను వాడారో స్పష్టత లేదు. ఈ ఆరుస్ కార్లు రష్యా ప్రభుత్వ ఆధ్వర్యంలోని పరిశోధక సంస్థ ఎన్ఎఎమ్ఐ, కార్ల తయారీ సంస్థ సోలర్స్ భాగస్వామ్యంలో తయారవుతున్నాయి. ఆరుస్ కారు రెట్రోస్టైల్‌లో తయారుచేసిన సోవియట్ కాలం నాటి జిల్ లిమోసిన్. మరోవైపు కిమ్‌కు కార్లపై విపరీతమైన వ్యామోహం ఉన్న విషయం తెలిసిందే. ఆయనకు పుతిన్ రెండు ఆరుస్ లియోసిన్‌కార్లను బహూకరించిన సంగతి తెలసిందే. ఒకటి రష్యాలో కిమ్ పర్యటించిన సమయంలో ఇవ్వగా, తాజాగా పుతిన్ ఉత్తర కొరియాలో పర్యటించిన సమయంలో మరొకటి గిఫ్ట్‌గా ఇచ్చారు. ఇదిలా ఉంటే ఉభయ కొరియా దేశాల మధ్య నిత్యం పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత ఉద్రిక్తతలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా కథనం ఆసక్తిగా మారింది.

## పనితీరు లేకుంటే ఇంటికే... కేంద్ర డిఒపిటి మంత్రిత్వశాఖ సర్క్యులర్లు



**న్యూఢిల్లీ, జూన్ 28:** మంత్రిత్వశాఖల్లో సిబ్బంది, అధికారుల పనితీరును తరచూ సమీక్ష చేసుకోవాలని, పనితీరు సక్రమంగా లేని ఉద్యోగులు అధికారులను సర్వీసునుంచి ముందుగానే రిటైర్‌మెంట్ ఇచ్చేయడం శ్రేయస్కరమనికేంద్ర వ్యక్తిత్వశిక్షణాశాఖ అన్ని శాఖలకు సర్క్యులర్లు జారీచేసింది. డిఒపిటి జారీచేసిన సర్క్యులర్‌లో అనిన ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, స్వయంప్రతిపత్తిఉన్న సంస్థలు, చట్టబద్ధమైన ప్రభుత్వపరమైన సంస్థలు అన్నింటిలోనూ పాలనాపరంగా క్రమశిక్షణ మెరుగుపడాలని సూచించింది. అంతేకాకుండా క్రమానుగతంగా ఉద్యోగులు పనితీరును సమీక్షించాలని కోరారు. అలాగే వారి పనితీరుపై ప్రగతినివేదికలు కూడా అందచేయాలని కోరారు. వారిని సర్వీసుల్లో కొనసాగించాలా లేక సర్వీసునుంచి ముందస్తుగానే రిటైర్‌మెంట్ తీసుకోవాలని కోరాలా అన్నది నిర్ణయించాలని, ప్రజాప్రయోజనాల పరంగానే ఈ చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని గమనించాలని డిఒపిటి కోరింది. ఇందుకు సంబంధించి పాలనాపరమైన మంత్రిత్వశాఖలు, విభాగాలు మార్గదర్శకాలను కట్టుబడి పనిచేయాలని ఇందుకు సంబంధించి సమీక్షల అనంతరం డిఒపిటికి ఒక నివేదిక అందచేయాలని కోరారు. కొన్ని మంత్రిత్వశాఖలు, విభాగాలుప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను పట్టించుకోవడంలేదని, దీనివల్ల వారి పనితీరును అంచనావేసేందుకు కొంత సమస్యలు ఎదురవుతున్నట్లు డిఒపిటి చెపప్పింది. ప్రాథమిక నిబంధనలు ఎఫ్ఆర్-56(కె)(ఊ) నిబంధన 48కేంద్ర పౌరసేవలు లేదా సిసిఎస్ పింఛన్ నిబంధనలు ప్రస్తుతం సవరించిన 42 సిసిఎస్ పింఛన్ నిబంధనలు 2021 ప్రకారం వీరి విధినిర్వహణను సమీక్షించాల్సి ఉంటుందన్నారు. వీటి ఆధారంగానే ఒక ఉద్యోగి పనివిధానానిన సమీక్షించి కొనసాగించడమా లేక రిటైర్‌మెంట్‌కు సిఫారసుచేయడమా అన్నది నిర్ధారణ చేయాల్సి ఉంటుందని డిఒపిటి వివరించింది. ఇందుకు సంబంధించి అన్ని మంత్రిత్వశాఖలు, విభాగాలు కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రాథమిక నిబంధనలు, పింఛన్‌న ఇబంధన లప్రకారమే వారి పనితీరును అంచనావేసి నివేదికలివ్వాలని వాటిని రివ్యూకమిటీ సమీక్షించి తగిన చర్యలు సిఫారసుచేస్తుందని డిఒపిటి ఈనెల 27వ తేదీ అన్ని శాఖలకు సర్క్యులర్లు పంపించింది. డిఒపిటి ఉత్తర్వుల్లో నిర్దేశించిన కాలమానం కూడా విధిగా పాటించాలని ప్రభుత్వ ఉద్యోగులు పనితీరు పరిశీలించేందుకు డిఒపిటి గడువును కూడా పరిగణనలోనికి తీసుకోవాలని సూచించింది. సిసిఎస్ నిబంధనలు కేవలం పాలనా యంత్రాంగాన్ని మరింత కట్టుదిట్టం చేయడానికేనని, బాధ్యతాయుతమైని సమర్థవంతమైన పాలనా యంత్రాంగాన్ని అన్నిస్థాయిల్లో ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని సామర్థ్యం, పొదుపు పనుల్లో వేగవతం, ప్రభుత్వ ఫైళ్లను సత్వరమే డిస్పోజ్‌చేయడంవంటివికీలకంగా భావిస్తామని డిఒపిటి స్పష్టంచేసింది.

## పరీక్షల విధానంలో సంస్కరణలు.. సలహాల కోసం వెబ్‌సైట్ ప్రారంభం!

**న్యూఢిల్లీ, జూన్ 28:** నీట్ యూజీ, యూజీసీ నెట్ పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా తీవ్ర సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయికమిటీ కమిటీ కసరత్తు ప్రారంభించింది.ఇందుకోసం విద్యార్థులు,తల్లిదండ్రుల



నుంచి సలహాలు కోరింది. ఇందు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఇన్నోవేట్‌ఇండియా డాట్ మైజీ వోవి డాట్ ఇన్/ఎగ్జామినేషన్ రిఫామ్స్ ఎన్టీయే" వెబ్‌సైట్ ద్వారా తమ అభిప్రాయాలు,సూచనలు తెలియజేయవచ్చని తెలిపింది. 7జులై 2024 వరకు ఇది అందుబాటులో ఉంటుందని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. పరీక్షల నిర్వహణలో సంస్కరణకోసం జూన్ 22న కేంద్ర ప్రభుత్వం ఓ ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుచేసింది. దీనికి ఇస్రోమాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహిస్తుండగా ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డా.రణ్‌దీప్ గులేరియా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.జె.రావు, ఐఐటీ మద్రాస్ కె. రామమూర్తి, కర్మయోగి భారత్ సహ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సాల్, ఐఐటీ ఢిల్లీ డీన్ ప్రొఫెసర్ ఆదిత్య మిత్తల్, కేంద్ర విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైస్వాల్ సభ్యులుగా ఉన్నారు.

## మాల్దీవులు అధ్యక్షుడిపై చేతబడి!



**మాలె; జూన్ 28:** మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుపై చేతబడి (బ్లాక్ మ్యాజిక్) చేశారన్న ఆరోపణలతో ఇద్దరు మంత్రులను పోలీసులు అరెస్టు చేసినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. పర్యావరణ శాఖలో సహాయమంత్రిగా విధులు నిర్వహిస్తున్న షమ్నాజ్ సలీం, ఈమె మాజీ భర్త అయిన అధ్యక్షుడి కార్యాలయం మంత్రి ఆదం రమీజ్‌లతో పాటు మరో ఇద్దరిని ఈ ఆరోపణ కింద అరెస్టు చేసినట్లుగా పోలీసులు వెల్లడించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, పోలీసులు ఈ అరెస్టులపై బహిరంగంగా పెదవి విప్పడం లేదు. 'షమ్నాజ్ పాటు ఇద్దరిని అరెస్టు చేయగా, ఈ ముగ్గురికీ ఏడు రోజుల కస్టడీ రిమాండ్ విధించారు. పర్యావరణ శాఖ మంత్రి పదవి నుంచి తొలగించారు. అలాగే రమీజ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించారు' అని ఓ న్యూస్ పోర్టల్ వివరించింది. గతంలో ముయిజ్జు మాలె సిటీ మేయర్‌గా విధులు నిర్వహించినపుడు సైతం షమ్నాజ్, రమీజ్ కౌన్సిలర్లుగా ఆయనతో కలిసి పని చేశారు. తాజా పరిణామాలపై మాల్దీవులు ప్రభుత్వం కానీ అధ్యక్షుడి కార్యాలయం కానీ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.

## డిఆర్‌డిఒ మరో ఘనత.. అభ్యాస్ ట్రయల్స్ విజయవంతం



**న్యూఢిల్లీ, జూన్ 28:** డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ మెరుగైన బూస్టర్ కాన్ఫిగరేషన్‌తో హై-స్పీడ్స్ ఎక్స్‌పెండబుల్ ఏరియల్ టార్గెట్ (హెచ్ఇఎటి) 'అభ్యాస్' డెవలప్‌మెంటల్ ట్రయల్స్‌ను శుక్రవారం విజయ వంతంగా పూర్తి చేసింది. ఒడిశా రాష్ట్రం చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటిఆర్)లో ఈ ట్రయల్స్ జరిగాయి. తాజా ట్రయల్స్‌తో అభ్యాస్ మొత్తంగా 10 డెవలప్ మెంటల్ ట్రయల్స్‌ను విజయవంతంగా నిర్వ హించినట్టయింది. పరీక్షల్లో, ఈ విమానం సర్వైలెన్స్ టెలిమెట్రీ, రాడార్, ఎలక్ట్రో-ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్‌తో సహా వివిధ ట్రాకింగ్ సెన్సార్లను పరిశీలించారు. ఇది అందుబాటులోకి వస్తే భారత సాయుధ దళాల అవసరాలను తీరుస్తుంది.

**అభ్యాస్ ప్రత్యేకతలు..** ఎయిర్ వెహికల్‌ను ట్విన్ అండర్-స్లంగ్ బూస్టర్‌ల నుంచి ప్రారంభించారు. వాటి బూస్టర్‌లు సబ్‌సోనిక్ వేగంతో ప్రయాణించడంలో సహాయపడ్డాయి. ఈ ప్రక్రియ సెకనుకు 180 మీటర్ల వేగంతో జరుగుతుంది. అంటే ఒక సెకనులో అంత దూరాన్ని కవర్ చేస్తుందన్నమాట. దీన్ని ల్యాప్‌టాప్‌తో నియంత్రిస్తారు. ఇది గరిష్ఠంగా 5 కిలోమీటర్ల ఎత్తు వరకు ఎగరగలదు. కాబట్టి క్షిపణులను పరీక్షించవచ్చు. ఇది యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ వార్‌ఫేర్ ప్రాక్టీస్, సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులు, జామర్ ప్లాట్‌ఫామ్, డికాయ్, పోస్ట్ లాంచ్ రికవరీ మోడ్ వంటి మిషన్‌లలో ఉపయోగపడుతుంది. అభ్యాస్‌ను బెంగళూరుకు చెందిన ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్ మెంట్, ప్రొడక్షన్ ఏజెన్సీలు, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, లార్సెన్ అండ్ టర్బోసంస్థలు అభివృద్ధి చేశాయి. ఎగురుతున్న సమయంలో డేటాను కూడా రికార్డ్ చేసే ఫీచర్ అందులో ఉంది. బూస్టర్‌ను అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లాబొరేటరీ, నావిగేషన్ సిస్టమ్‌ను రీసెర్చ్ సెంటర్ ఇమారత్ రూపొందించారు. గుర్తింపు పొందిన ఏజెన్సీ లతో, అభ్యాస్ ఉత్పత్తికి సిద్ధంగా ఉంది. 'అభ్యాస్' ట్రయల్స్ విజయ వంతం కావడంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. డిఆర్‌డిఒ, సాయుధ దళాలను అభినందించారు.

## 'నీట్'పై లోక్‌సభలో గందరగోళం.. తమిళనాడు కీలక తీర్మానం



**చెన్నై, జూన్ 28:** దేశవ్యాప్తంగా వైద్య సీట్ల భర్తీ కోసం నిర్వహించే నీట్‌యుజీ 2024 పరీక్ష నిర్వహణపై దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. పరీక్షకు ముందే పేపర్ లీకేజీ జరిగినట్లు ఆరోపణలున్న నేపథ్యంలో ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ తరుణంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పరీక్షను రద్దు చేయాలని ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించింది. వైద్య సీట్లను భర్తీ చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించాలని, మునుపటిలా 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపులు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్య మంత్రి ఎంకె స్టాలిన్ సభలో తీర్మానాన్ని ప్రవే శపెట్టగా అధికారపక్షంతో పాటు విపక్ష నేతలు కూడా ఆమోదం తెలిపారు. ఇదే అంశంపై డిఎంకె ఎంపి కనిమొళి మాట్లాడారు. నీట్‌పరీక్ష నుంచి తమిళనాడుకు మినహాయింపు ఇవ్వాలని పునరుద్ఘాటించారు. నీట్ పరీక్ష వద్దని తమిళ నాడు పదే పదే చెబుతోందని గుర్తు చేసిన ఆమె నీట్ నిర్వహణ డొల్ల అని ఇప్పుడు రుజువైం దన్నారు. ఈ పరీక్ష వల్ల విద్యార్థులు ఎంతో కోల్పోతున్నారన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మే 5న నీట్‌యుజిసి 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా 4,579 కేంద్రాల్లో దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. అయితే 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం అనుమానాలకు దారితీ సింది. ఓ వైపు దీనిపై సిబిఐ దర్యాప్తు జరుగు తుండగా నీట్‌పిజి 2024 పరీక్షను ఎన్‌టిఎ వాయిదా వేసింది.



## 72 గంటల్లో 70 అడుగుల బెయిలీబ్రిడ్జి నిర్మాణం

## ఆర్మీ త్రిశక్తికాప్స్ ఇంజినీర్ల అద్భుతం

## ఉత్తర సిక్కింలో ట్రాఫిక్ పునరుద్ధరించేందుకు సైనిక సాయం

**గ్యాంగ్‌టక్,జూన్ 28:** సరిహద్దు రోడ్ల నిర్మాణ సంస్థ స్థానిక యంత్రాంగం ఉత్తర సిక్కింలో 70 అడుగుల బెయిలీబ్రిడ్జిని కేవలం 72 గంటల్లో నిర్మించి రోడ్డు కనెక్టివిటీని ఏర్పాటుచేసారు. ఉత్తర సిక్కింలోని డిక్చు సక్లాంగ్ రోడ్డుఇటీవలి భారీ వర్షాలకు విపరీతంగా దెబ్బతిన్నది. రాకపోకలు స్తంభించిపోయాయి. ఇటీవలి భారీ వర్షాలు వరదలకు రాష్ట్రనంలోని అనేకప్రాంతాల్లో కూడా ఇలాగే నష్టం జరిగింది. దీనిపై స్పందించిన త్రిశక్తి కార్ప్సు ఆర్మీ ఇంజనీర్లు ఈనెల 23వ తేదీ నిర్మాణ పనులుప్రారంభించారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్‌తోపాటు స్థానిక యంత్రాంగం కూడా ఈ నిర్మాణంలో భాగస్వాములు కావడంతోయుద్ధపాత్రిపదికన బెయిలీబ్రిడ్జిని నిర్మించి రాకపోకలు పునరుద్ధరించాయి. డిక్చుసక్లాంగ్ రోడ్డులోని డెట్‌ఖోలా వద్దఈ నిర్మాణంచేసారు. డిక్చునుంచి సకలాంగ్ మీదుగా ఛుంగ్‌తాంగ్‌వరకూ వెళ్లేందుకు ఈబ్రిడ్జి ఇపుడు ఉపయోగంలోకి వచ్చింది. తీస్తానది సమీపంలోని మంగాన్‌వద్ద 12 మంది యాత్రీకులు ఈనెల 16వ తేదీ చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఇలాంటిపరిస్థితుల్లోనే ఇలాంటి వంతెనలు ఉపయోకరంగా మారతాయని ఆర్మీ పిఆర్ఒ వెల్లడించారు. ఈ వంతెన ద్వారా తక్షణ వైద్య సాయం కూడా అందుతుందని, మంగాన్ జిల్లాలో మరిన్ని సేవలు మెరుగవుతాయని డిఫెన్స్ పిఆర్ఒ వెల్లడించారు. సిక్కిం అటవీ, పర్యావరణశాఖల మంత్రి పింట్సో నాంగ్యాల్ లేప్చా ఈనెల 27వ తేదీ వంతెన ప్రాంతాన్ని పరిశీలించి భారత సైన్యం కృషిని ప్రశంసించారు. కుంభవృష్టిగా కురుస్తున్న సిక్కింలో వర్షాలకు అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. డిక్చు, సంక్లాంగ్, తూంగ్, మంగన్ సంక్లాంగ్, సింగ్‌థమ్, రాంగ్రాంగ్, తూంగ్‌ప్రాంతాల్లో రోడ్లపైకి కొండచరియలు విరిగిపడ్డాయి. మరికొన్ని చోట్ల రోడ్లపైనే గుంతలుపడి ట్రాఫిక్ నిలిచిపోయింది. త్రిశక్తికాప్స్ 150 అడుగల వంతెనను అంతకుముందు 23వ తేదీ నిర్మించింది. ఉత్తర సిక్కింలోని గ్రామాలను కలిపేవిధంగా ఈ వంతెన నిర్మించింది.

ఇపుడు తాజాగా 72 మీటర్లవంతెనను రికార్డుకాలంలో నిర్మించింది.



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్

# వేగవంతంగా 'ప్రజావాణి' సమస్యల పరిష్కారం

## రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట), జూన్ 28, ప్రభాతవార్త :** ప్రజావాణికి వచ్చిన సమ స్యలను వీలైనంత వేగంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి అన్నారు.శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలు ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజా వాణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు వారి సమస్యలపై ప్రజావాణీలో దరఖాస్తు చేసుకుంటున్నారని,ఎప్పటి కప్పుడు సమస్యలు పరిష్కారం అయ్యేల చర్యలు తీసుకుంటున్నామన్నారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని, ప్రజాభవన్ అధికారులను కల్సి వినతి పత్రాలు అందజేసారు.శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 494 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో రెవెన్యూ పం ైన సమస్యలకు సంబంధించి 125,హౌసింగ్ 43, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 71, హోంశాఖకు సంబంధించి 45,పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించి 47, ఇతర శాఖలకు సంబంధించి 48 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్ ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతోపాటు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# అసెంబ్లీ, పరిపాలనలో భాగస్వామ్యం కోసం నూతనంగా ఎన్‌పిజెఎఫ్ ఆవిర్భావం

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని కులాలకు అసెంబ్లీలో, పరిపాలనలో భాగస్వామ్యం లభించాలనే ఆశయంతో 'నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్' (ఎన్‌పిజెఎఫ్) ఆవిర్భవించింది. ఈ మేరకు ఈ ఫ్రంట్‌ను ఈ నెల 26న ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి రోజున ఏర్పా టు చేసినట్లు ఫ్రంట్ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్రంట్ ఛైర్మన్ వి.జి.ఆర్.నారగోని మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఏక దాటిగా రెడ్లు, వెలమ కులస్తులు మాత్రమే పరిపాలన కొనసాగిస్తూ ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయంగా మార్పు జరగాలని, కొత్త విప్లవం రావాలని, అన్ని కులాలకు అసెంబ్లీలో, పరి పాలనలో ప్రాతినిధ్యం రావాలని, సీట్లు ఇవ్వని పార్టీలకు ఓట్లు నిరాకరించాలని సూచించారు. ఓట్లు నిరాకరణ ఉద్యమాన్ని జులై 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున సభలు, సమావేశాల ద్వారా నిర్వహిస్తామన్నారు.

# అధ్యాపకుల పోస్టుల భర్తీ కోరుతూ విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి

## ఎబివిపి కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు



ఎబివిపి కార్యకర్తలను అరెస్టు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 28, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎబివిపికి చెందిన వందలాది మంది కార్యకర్తలు సైఫాబాద్‌లోని పాఠశాల విద్యా శాఖ కమి షనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్ల డానికి ప్రయత్నించిన కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. అంతకు ముందు ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ, రాష్ట్ర నాయకుడు జీవన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని, నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫారం అమ్ముతున్న ప్రైవేటు యాజమాన్యాలపైన, గుర్తింపు లేని పాఠశాలలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు కమల్ సురేష్, శ్రీకాంత్, పృధ్వీ, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం తీర్మానాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం గోల్కొండ క్రాస్‌రోడ్స్‌లో సంఘం రాష్ట్ర కార్యాలయంలో కార్యవర్గసమావవేశం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంవి.రమణ మాట్లా డుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు చేయాలని, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఇప్పటికే వినతిపత్రాలు ఇచ్చినా ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదని, వృత్తిలో ప్రమాదం వల్ల వందలాది మంది గీత కార్మికులు చెట్టుపై నుంచి పడి 520 మంది ప్రమాదానికి గురి కాగా ఇందులో 76 మంది చనిపోవడం, మరికొంత మంది దివ్యాంగుల య్యారని, ప్రమాదాలు జరుగుతున్నా నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు.

ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా నెలరోజుల్లోపు ఇస్తామన్నారు, ఆరునెలలు కావస్తున్నా ఇవ్వలేదన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి రూ.4వేలు పెన్షన్ ఇవ్వాలని, ఏజెన్సీ ఏరియాలలో సొసైటీలను పునరుద్ధరించి సంక్షేమ పథకాలు వారికి వర్తింపచేయాలని సమావేశం తీర్మానించింది.

# మోడీ హయాంలో అప్రకటిత ఎమెర్జెన్సీ పాలన

## నల్ల చట్టాలతో రైతులపై అణిచివేత ధోరణి

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** దేశంలో పేదరికనిర్మూలనకు జాతీయకరణ చేసిన ఇందిరకు వ్యతిరేకంగా అరచకశక్తులు పెట్రేగిపోతుంటే యాభై సంవత్సరాల క్రితం భారతదేశంలో సామాజిక న్యాయం వర్థిల్లడానికి తప్పని సరి పరిస్థితిలో ఇందిరాగాంధీ అత్యవసరపరిస్థి విధిం చారని 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనం కోసం అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ అంతకంటే వందరెట్లు పేదలపై పీడనను కొసాగి స్తున్నదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయ ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బంగ్లాదేశ్ విముక్తి, బ్యాంకుల జాతీయకరణ, భూసంస్కరణలు చేసి ఇందిరాగాంధీ గరీబీ హటావో అనే నినాదంతో దేశంలో సుస్థిర ప్రగతి సాధించడానికి పంచవర్ష ప్రణాళికలను ఆమె సమర్థంగా ఆచరించిందని గుర్తుచేశారు. చైనా మీద యుద్ధం చేసి చైనా ఆదీనంలో ఉన్న భూమిని తిరిగి ఇందిర కైవసం చేసుకుంది ఇందిరగాంధీని మీ వాజ్‌పాయి అపర దుర్గా అని అభివర్ణించారని చరిత్రను గుర్తుచేశారు. మోడీ నల్లచట్టాలు చేసి రైతులను ఇబ్బంది పెట్టారు. నోట్ల రద్దుచేసి ప్రజలను వీధులలో నిలిపి ఆయన అనుయాయులకు మాత్రం కొత్తనోట్లు కంటైనర్లు పంపించాడు అని ఆరోపించారు. దేశభక్తులం అంటూ చెప్పుకొనే మీరు పుల్వామా దాడివెనుక కారణం ఆనాటి మీగవర్నర్ చేసిన ఆరోపణలపై పార్లమెంట్‌లో చర్చబెడుదాం మోడీసిద్ధమా అని అని జగ్గారెడ్డి సవాల్ విసిరారు. ఘోద్రాఘటన పై పార్లమెంట్‌లో సమాధానం ఇస్తారా అని జయప్రకాశ్ నిలదీశారు. మోడీ సిఎం గా ఉన్నప్పుడు రెండువేల మంది చనిపోయారు. కానీ ఇందిరాగాంధీ దేశ హితం కోసం ఎమర్జెన్సీ పెట్టారు ఆమె తరువాత కూడా మళ్ళీ 353 ఓట్లతో గెలుపొందారు అని చరిత్రను వివరించారు. దేశంలో రెండు జాతీయ పార్టీలు ఉన్నాయి అయితే కాంగ్రెస్‌కు అధికారం ఉన్నా లేకపోయినా ఇందిరవారసుల నాయకత్వం శాశ్వతంగా ఉంటుందని కానీ మోడీ ప్రధానమంత్రి దిగిపోగానే ఆయన నాయకత్వం పోతుందని ఎకసెక్కాలు చేశారు. బిజెపి ఒక ఎమర్జెన్సీపై మాట్లాడితే మేం నరేంద్రమోడీ అప్రకటిత ఎమర్జెన్సీతో చేసిన దురాగతాలను వందను ఉదహరిస్తామని హెచ్చరించారు. పిసిసి అధ్యక్షుడు ఎవరు అనే అంశంపై నాతో ఎవరు సంప్రదించలేదని అన్నారు, రాహుల్ గాంధీభవన్‌లో అటెండర్‌గా ఉండాలని నన్నుకోరితే అలాగే కొనసాగుతానని ఆయన తెలిపారు. నేను భవిష్యత్ పదేళ్ళలలో టిపిసిసి అధ్యక్షుడిని అవుతాను ముఖ్యమంత్రిగా కూడా అవుతానని ఆయన అన్నారు.

# బిజెపి పాలనలో పెరుగుతున్న ఆర్థిక అంతరాలు

## మతనోన్మాదులను హెచ్చరించిన ఎన్నికల ఫలితాలు

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జాతీయ కార్యదర్శి నారాయణ





శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్‌భవన్‌లో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 28, ప్రభాతవార్త:** బిజెపి పాలనలో దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని అతి కొద్ది మంది చేతుల్లో దేశ సంపద పోగుబడుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఆరోపించారు. భవిష్యత్తులో భారత ఆర్థిక వ్యవస్థ కొందరి గుప్పెట్లో చేరడం ద్వారా ఆర్థి కంగా దేశం ఇబ్బందికర పరిస్థితులను ఎదు ర్కొవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్‌భవన్‌లో పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు, మోడీ అనుకూల సంస్థలు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొడుతుంటే మరో పక్క పేదలు మరింత పేదలు అవుతు న్నారని ఆయన ఆరోపించారు. ఈ ఎన్నికలు మతోన్మాద శక్తులకు హెచ్చరిక లాంటివని నారాయణ తెలిపారు. బలమై ప్రతిపక్షం లోక్‌సభలో ఉండడాన్ని సిపిఐ స్వాగతిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన సమస్యల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలి వారు సూచించారు. భారత కమ్యూనిస్టు పార్టీ విస్తరణ బలోపేతంపై దృష్టి సారించనున్నామని నారాయణ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ క్యాడర్‌ను సంసిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా ఈసమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను జెన్‌కో ద్వారానే నిర్మించాలి

## ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండికి, రోనాల్డ్‌రోస్‌కు పవర్ ఎంప్లాయీస్ జెఎసి వినతి

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను జెన్కోచేతనే నిర్మించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు శుక్రవారం విద్యుత్ జేఏసీ చైర్మన్ సాయిబాబు, వైస్ వైర్మన్లు వజీర్, అనీల్‌కుమార్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ట్రాన్స్‌కో,జెన్‌కో సిండీ రోనాల్డ్‌రోస్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది.ఈసందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల టిజెన్‌కోకి చెందిన రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌ను మూసేసి సుమారుగా 580 ఎకరాల స్థలాన్ని సింగరేణికి అప్పగించి సింగరేణిచేత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్నారని దీంతో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. కావున ప్రభుత్వం చేపట్టే నూతన ప్రాజెక్టలన్నింటిని వందశాతం ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి జెన్‌కో ద్వారానే నిర్మించాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రైవేట్ పరం అవుతాయనుకున్న విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను గత కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రభుత్వ రంగంలో కొనసాగించి ప్రజలకు మేలు చేసిందన్నారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంస్కరణలో భాగంగా ట్రాన్స్‌కో,జెన్‌కో డిస్ట్రిబ్యూషన్ కంపెనీలుగా ఏర్పాటు చేసిందని అందులో భాగంగా తెలంగాణ జెన్కో ఆధ్వర్యంలో జల ,థర్మల్ విద్యుత్ కేంద్రాలను విజయవంతంగా నడుపుతూ దేశవ్యాప్తంగా ఎన్నో అవార్డులను సొంతం చేసుకు న్నాయన్నారు. ఇదే విషయాన్ని సిఎం డీకి వివరించడం జరిగిందన్నారు. కావున ప్రభుత్వం చేపట్టబోయే థర్మల్, జలవిద్యుత్, సోలార్ విద్యుత్ అన్ని ప్రాజెక్టలను జెన్కోద్వారా నిర్మించాలని కోరామనన్నారు. ఈసందర్భంగా సిఎండీ స్పందిస్తూ ఈవిషయంపై డిప్యూటీ సిఎం భట్టితో మాట్లాడుతామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సిఎండీని కలిసిన వారిలో జేఏసీ నాయకలు వెంకటనారాయణ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, నెహ్రూ, పి.సదానందం, ఎన్. సురేష్ కుమార్, పి.వి.రావు తదితరులు ఉన్నారు.

# నాలుగు రోజుల్లో రుణమాఫీ మార్గదర్శకాలు విడుదల

## పాస్‌బుక్ ఆధారంగా రూ.2 లక్షల రుణమాఫీ: సిఎం రేవంత్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 28:** రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభవార్త చెప్పారు. రైతురుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేయనున్నామని వెల్లడించారు. పంట రుణాల మాఫీకి రేషన్‌కార్డు ప్రమాణికం కాదని స్పష్టం చేశారు. రేషన్‌కార్డు కేవలం కుటుంబాన్ని గుర్తించడం కోసం మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలోని రైతులకు రూ.2లక్షల వరకు మాత్రమే రుణమాఫీ ఉంటుందని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. కేంద్ర బడ్జెట్ పెట్టిన రెండు రోజుల తర్వాత రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై దృష్టి పెడతామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల రెవెన్యూ పెరిగిందన్నారు. ఆర్టీసికి ప్రతి నెలా రూ.350 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. మరోవైపు రైతుబంధు దుర్వినియోగంపై కేబినెట్‌కు వ్యవసాయ శాఖ ఒక నోట్‌ను అందజేసింది. గత ప్రభుత్వ హయాంలో...12 విడతల్లో కలిపి రూ.26వేల 500 కోట్ల ప్రజాధనం దుబారా అయినట్లు గుర్తిం చింది. హైవేలు, వెంచర్లు, బీడు భూములకు కూడా గత ఆరేండ్లలో రూ.18వేల కోట్లు చెల్లించారని తెలిపింది. గత బిఆర్ఎస్ హయాంలో ప్రతి విడతలో.. రూ.2వేల కోట్లకుపైగా దుర్వినియో గం అయినట్లు కాంగ్రెస్ సర్కార్ గుర్తించింది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా లో ఎలాంటి తప్పిదాలు లేకుండా చర్యలు చేపట్టింది.

# కుక్కల దాడిలో బాలుడు మృతి

**పటాన్‌చెరు, జూన్ 28, ప్రభాతవార్త:** గ్రామ సంహాలైన కుకలు న్నపిల్లలపై దాడులు చేస్తూ ప్రాణాలను తీస్తున్నాయి. శక్రవారం ఒకేరోజు వేర్వేరు ప్రాంతాలలో ఇద్దరు చిన్నారులపై కుక్కలు దాడిచేయడంతో ఒక బాలుడు మృతి చెందగా, మరోపసికందు తీవ్రగాయాలపాలైంది. సంగారెడ్డి ల్లా పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్‌లో విశాల్(8)పై కుక్కలు దాడిచేయగా మృతి చెందాడు. ఇస్నాపూర్‌లోని మహీధర వెంచర్‌లో బీహార్‌కు చెందిన విశాల్ తల్లితండ్రులు లేబర్ క్యాంపులో ఉంటున్నారు. విశాల్ కాలకృత్యాల కోసం వెళ్లగా కుకలు ఒకసారిగా దాడి చేయడంతో అకడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉంటే ముత్తంగిలోని స్వాతి అనే ఏడు నెలల పసికందుపై కుక దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారిని నీలోఫర్ ఆసుపత్రికి తరలిం చారు. ఈ ఘటనలతో చుట్టుపకల గ్రామా ల్లో చర్చనీయాంశమైంది. న్నారుల జోలికి కుకలు వెళ్లకుండా తల్లితండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మనుషుల పైన కుకల దాడిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వాటికి సంబంధిన టీకాలను ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పెళ్లి పేరిట నమ్మించి బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి రిమాండ్





మీడియాతో మాట్లాడుతున్న ఎసిపి శంకర్ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 28, ప్రభాతవార్త:** ఇన్‌స్టాగ్రామ్‌లో 8వ తరగతి చదువుతున్న బాలికతో పరిచయం చేసుకుని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడిన బైక్ మెకానిక్‌ను నారాయణగూడ పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. శుక్రవారం నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన మీడియా సమావేశంలో సుల్తాన్‌బజార్ ఎసిపి శంకర్ మాట్లాడుతూ నారాయణగూడకు చెందిన బాలిక(13)ను ఆఘాపురకు చెందిన షేక్ అర్బాస్ (23) ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం చేసుకున్నారని చెప్పారు. ఈ నెల 24న స్కూల్‌కు వచ్చిన ఆ బాలికకు అతను కర్ణాటక లోని గుల్బార్గకు తీసుకువెళ్లాడని ఎసిపి తెలిపారు. ఆదేరోజున బాలిక ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు నారాయణగూడ పోలీస్ స్టేషన్ పోలీసులకు ఫిర్యాదు చేశారని, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారని చెప్పారు. అర్బాస్ ఆ బాలికను తీసుకువెళ్లినట్లు పోలీసులు గుర్తించారని, నిందితుడు ఆ బాలికను లైంగికంగా దాడిచేసి రెండురోజుల తరువాత హైదరాబాద్ నగరా నికి పంపించి పరారయ్యాడని, బాలికను భరోసా సెంటర్‌కు పంపించి వాంగ్మూలాన్ని రికార్డు చేశామన్నారు. ఆ వాంగ్మూలంతో నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేశామని ఎసిపి చెప్పారు. కాగా నిందితుడు నాంపల్లి రైల్వే స్టేషన్‌లో తిరుగుతునా న్నడన్న సమాచారం తెలుసుకున్న పోలీసులు అతన్ని పట్టుకొని విచారణ జరిపారని, విచారణలో నేరం అంగికరించడంతో రిమాండ్‌కు తరలించామన్నారు.

# కొలకలూరి సాహితీ సప్తాహం

## జూలై 1 నుంచి త్యాగరాయ గానసభలో వారంరోజులు నిర్వహణ

**హైదరాబాద్ (చిక్కడ పల్లి), జూన్ 28, ప్రభాతవార్త:** శ్రీవేంక టేశ్వర విశ్వవిద్యా లయం పూర్వ వైస్ చాన్స్ లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహి తీ ప్రక్రియల పై వారం రోజుల పాటు 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్య క్రమాన్ని జూలై ఒక టవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో నిర్వహించనున్నట్లు గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి వివరించారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిం చారు. గానసభలోని కళాసుబ్బారావు కళా వేదికలో ప్రతిరోజు సాయంత్రం ఈ సప్తాహం ఉంటుందని, జూలై ఒకటవ తేదీన ఆచార్య ఇనాక్ కథానిక సాహిత్యం, 2న పరిశోధన సాహిత్యం, 3న కవిత సాహిత్యం, 4న నవలా సాహిత్యం, 5న నాటక సాహిత్యం, 6న విమర్శన సాహిత్యం, 7న అనువాద సాహిత్యంపై వరుసగా ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి సభాపతి ఎస్.మధుసూ దనాచారి, పూర్వ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్,



వివరాలు వెల్లడిస్తున్న త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి

ఎపి శాసన సభ పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎపి మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాదరావు, బెంగ ళూరు వర్సిటీ ఆంధ్రచార్యులు శాఖాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి పాల్గొంటారని, ప్రధాన వక్తలుగా వరుసగా ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, డాక్టర్ డి. సురేఖ, డాక్టర్ పాటిబండ్ల ఆనందరావు, డాక్టర్ కోయి కోటేశ్వరరావు, డాక్టర్ దీర్ఘసి విజయ భాస్కర్ ప్రసంగాలుం టాయన్నారు. ప్రసంగాలకు ముందు తొలుత శాస్త్రీయ నృత్య సంగీత కారక్రమాలుంటాయన్నారు.

# సైబర్ నేరగాళ్లు రూ.18 లక్షలు కాజేస్తే.. సైబర్ క్రైం పోలీసులు 11 నిమిషాల్లో జప్తు చేశారు

## హైదరాబాద్ పోలీసుల మరో ఘనత

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** మీరు బుక్ చేసిన కొరియర్‌లో డ్రగ్స్ వుంది, దీనికి సంబంధిం చిన పత్రాలు పంపుతున్నాము, వెంటనే చూడండి, మీపై ముం బాయిలో కేసు నమోదయ్యింది, దీనిపై పోలీసులు లైన్‌లో వున్నారు, స్కైప్ ద్వారా మాట్లాడండి, అంటూ హైదరాబాద్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బెదిరించి నిమిషాల వ్యవధిలో 18 లక్షల రూపాయలను కాజేశారు. అయితే బాధితుడు వెంటనే తేరుకుని ఏమాత్రం ఆలస్యం చేయకుండా నేరుగా సైబర్ క్రైం పోలీసుల వద్దకు వెళ్లగా అక్కడ వున్న ఓ కానిస్టేబుల్ దీనిపై ఆరాతీసి సదరు బ్యాంకు ఉద్యోగి నుంచి 18 లక్షల నగదును కాజేసిన సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతాలో వున్న డబ్బును కేవ లం 11 నిమిషాలలో జప్తు చేశారు. సైబర్ నేరగాళ్ల ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ వారి మోసాలకు చెక్ పెడుతున్న హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు సాధించిన ఈ విజయం గురువారం జరిగింది. సైబర్ క్రైం డిసిపి ధార కవిత దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి (31)కి గురువారం సాయంత్రం 6.30 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఫెడ్ ఎక్స్ కొరియర్ ఏజెన్సీ నుంచి మాట్లాడుతున్నట్లు తెలిపారు. మీరు ముంబాయి నుంచి ఇరాన్‌కు పంపిన కొరియర్‌లో మాదకద్ర వ్యాలు భారీగా వున్నాయి, ఇలా చేయడం అక్రమం, నేరం అని బెదిరించారు. దీనిపై ముంబాయి సైబర్ క్రైం పోలీసులతో స్కైప్ ద్వారా వెంటనే మాట్లాడండి అంటూ బెదిరించారు. అనంతరం ఈ కేసు నుంచి బయట పడాలంటే 18 లక్షల రూపాయలు చెల్లించండి అంటు హెచ్చరించారు. దీంతో బెదిరిపోయిన సదరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అంబర్‌పేట్‌లోని ఐసిఐసిఐ బ్యాంకు నుంచి తనకు తెలిసిన మేనేజర్ ద్వారా అత్యవసరంగా 18 లక్షల రూపాయల రుణం తీసుకుని తనను బెదిరించిన వ్యక్తులకు ఫోన్‌ద్వారా వారు చెప్పిన ఖాతాలకు పంపాడు. దీని తరువాత బాధితుడికి ఎందుకో అనుమానం కలిగి దీనిపై వెంటనే సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఆ సమయంలో అక్కడ డ్యూటీలో వున్న కానిస్టేబుల్ శ్రీకాంత్ నాయక్ బాధితు డి ఫిర్యాదు స్వీకరించి పై అధికారులకు సమాచారం అందించి కేసు నమోదు చేశాడు. ఎన్‌సిఆర్‌పి పోర్టల్ ద్వారా బాధితుడి రూ. 18 లక్షలపై ఆరా తీయగా ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లినట్లు తేలింది. సైబర్ క్రైం కానిస్టేబుల్.. నేరగాళ్ల బ్యాంకు ఖాతాల్లోని వున్న బాధితుడి నగదును 11 నిమిషాల వ్యవధిలో జప్తు చేశారు. కాగా ఈ కేసులో బాధితుడి నగదు మరో చోట బ్యాంకు ఖాతాల్లో భద్రంగా వుందని, దీనిని త్వరలో బాధితుడికి అందచేస్తామని అధికారులు తెలిపారు. ఈ తరహా మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిసిపి కవిత కోరారు.

# డిజె ముసుగులో డ్రగ్స్ విక్రయాలు

## 15.13 గ్రాముల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త :** డీజేల ముసుగులో డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్న ముగ్గురు నిందితులను శుక్రవారం ఎన్‌ఫోర్స్ మెంట్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద లభించిన 15.13 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పలు పబ్బుల్లో రీమిక్స్, డీజే నిర్వహించే వ్యక్తులు డ్రగ్స్ అమ్మకాలు చేపడుతున్నారనే సమాచారంతో ఎన్‌ఫోర్స్ మెంట్ ఈఎస్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. అఖిల్ అనే డీజే నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని డ్రగ్స్ ఎక్కడి నుంచి తీసుకొచ్చావని ప్రశ్నించగా, ఇబ్రహీంపట్నంలోని సన్నీ అనే వ్యక్తి ఇచ్చినట్లు సమాచారం ఇచ్చాడు. దీంతో అతని ఇంట్లో సోదాలు నిర్వహించి 12.48 గ్రాముల ఎండిఎంఏను స్వాధీనం చేసుకున్నారు.

# గ్రూప్స్, టీచర్ పోస్టులను పెంచి భర్తీ చేయండి

## సిఎస్ శాంతికుమారికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి



ఛీఫ్ సెక్రటరీ శాంతికుమారికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** గ్రూప్ 1,2,3,4 పోస్టులను, అలాగే టీచర్ పోస్టులను 25వేలకు పెంచాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం 2లక్షల ఉద్యోగాల భర్తీకి వెంటనే చర్యలు చేపట్టలని డిమాండ్ చేశారు. కొందరు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటాలో భర్తీ చేయాల్సిన గ్రూప్1,2,3,4 సర్వీస్ ఉద్యోగాలను పూర్తిస్థాయిలో లెక్కించకుండా నామమాత్రంగా లెక్కించి ప్రభు త్వానికి ప్రతిపాధనలు పంపి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారన్నారు. పిఆర్‌సి రిపోర్టు ప్రకారం టీచర్‌పోస్టులు 25వేల ఖాళీలు ఉన్నాయని తెలిపారు. సమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, గొరిగె మల్లేష్ యాదవ్, వేముల రామకృష్ణ, మోడీ రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలోని పెండింగ్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

### కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి ఎంపి ఈటల వినతి



**హైదరాబాద్,నజూన్ 28, ప్రభాతవార్త:** మల్కాజిగిరి పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులను కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని ఎంపి ఈటల రాజేందర్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కారిని కోరారు.
శుక్రవారం మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కారిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. కొంపల్లి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్, నత్తనడకన సాగు తున్న ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్, శామిర్‌పేట రహదారి, ఎల్‌బినగర్ అండర్‌పాస్, హుజురాబాద్ రోడ్డు సమస్యలపై చర్చించారు. హైదరాబాద్‌లో నిర్మించేవి అన్ని అండర్‌పాస్‌లు కాకుండా ఫ్లైఓవర్‌లు నిర్మించాలని కోరినట్లు తెలిపారు. హుజురాబాద్‌లో సింగపూర్, రాంపూర్, రంగాపూర్, పెద్దపాయపల్లిలో రైతులకు ఇబ్బంది లేకుండా సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ విషయాలపై మరోసారి సమావేశం ఏర్పాటుచేస్తామని కేంద్ర మంత్రి హామి ఇచ్చినట్లు ఈటల రాజేందర్ తెలిపారు.

# సంస్కరణలతో దేశప్రగతిని పరుగులు పెట్టించిన పివి

### పివికి ఘనంగా నివాళులు
### ఢిల్లీలో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి ఉత్తమ్ నివాళులు
### గాంధీభవన్‌లో విహెచ్ ఆధ్వర్యంలో పుష్పాంజలి సమర్పణ

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** సంస్కరణలతో దేశ ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత మాజీ ప్రధానమంత్రి పివి నర్సింహా రావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి పివి నరసింహారావు 103వ జయంతి ఘనంగా కాంగ్రెస్ శ్రేణులు న్యూఢిల్లీలో, హైదరాబాద్‌లో శుక్రవారం జరుపుకున్నాయి. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి పివి నరసింహారావు చిత్రపటంకు పూలమాలవేసి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా కేంద్రంలో వివిధ శాఖల మంత్రిగా, ప్రధానమంత్రిగా పివి చేసిన సేవులు మరువ రానివని అన్నారు. ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో ఎంపిలు మల్లురవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి కుందూరు రఘువీర్‌రెడ్డి గడ్డం వంశీలు పివి చిత్రపటంకు పుష్పాంజలి ఘటించారు. హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కు వేణుగోపాల్ పివిఘాట్‌కు వెళ్లి జోహార్లు అర్పించారు. గాంధీ భవన్‌లో మాజీ ఎంపి హనుమంతారావు నాయకత్వంలో పివి జయంతిని జరిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, సంగిశెట్టి జగదీష్, అల్లం భాస్కర్, భవానిరెడ్డి, రాపోలుజయప్రకాష్, ప్రేమలత, అగర్వాల్ లింగంయాదవ్ తదితరులు పాల్గొని పివి చిత్రపటానికి నివాళులు అర్పించారు.



## రేపు రాష్ట్రపతినిలయం నుంచి పెడల్ ఆఫ్ ది ప్లానెట్ సైక్లోథాన్

### పర్యావరణం పరిరక్షణ అవగాహన కోసం వెయ్యి మందితో సైక్లింగ్ మారథాన్

**హైదరాబాద్ (అల్వాల్), జూన్ 28, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణపై పౌరులులో అవగాహన కల్పించేందుకు బొల్లారం రాష్ట్రపతి నిలయం వర్గాలు సైక్లింగ్ మారథాన్‌ను నిర్వహించనున్నది. రాష్ట్రపతి నిలయం నుంచి ఇసిఐఎల్ వరకు సాగే సైక్లింగ్‌లో వెయ్యి మంది పాలు పంచుకోనున్నారు.
నగరంలో ఇంత పెద్ద స్థాయిలో సైక్లింగ్ మారథాన్ జరగడం ఇదే మోదటి సారని రాష్ట్రపతి భవన్ ప్రత్యేక అధికారులు శశి, స్వాతి నిలయం ఎస్టేట్ మేనేజర్ రజని ప్రియలు మీడియా సమావేశం తెలిపారు. రాష్ట్రపతి నిలయం, మినరల్ డవలప్‌మెంట్ కార్పొరేటర్, హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్‌లు సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జూన్ నెలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో బాగంగానే ఈ మారథాన్ అని వివరించారు. మారథాన్‌లో పాల్గొనడానికి ఇప్పటికే 850 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించారు. ఈ నెల 30 తేది ఆదివారం ఉదయం 6 గంటలకు కార్యక్రమం ప్రారంభవుతుందని తెలిపారు. సైక్లింగ్‌లో పాలు పంచుకునే ప్రతి ఒక్కరికి ఆల్పాహారం అందుతుందన్నారు. ఔత్సాహిక పర్యావరణ ప్రేమికులు సైక్లింగ్‌లో పాల్గొనవచ్చని తెలిపారు.

## ట్రీ రీలొకేషన్‌తో వేగంగా జాతీయ రహదారుల నిర్మాణం..
## మూసీ ప్రక్షాళనతో మరో మెట్టుపైకి తెలంగాణ

### పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
### ఆర్‌అండ్‌బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాను సారంగా జాతీయరోడ్ల నిర్మాణం చేపట్టాలని మన్నెగూడ రోడ్డు విస్తరణలో ఉన్న 930 చెట్లను రీలొకేషన్ చేయడం ద్వారా జాతీయరోడ్ల నిర్మాణం వేగం పెంచాలని ఆర్‌అండ్‌బి సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం హైటెక్‌సిటీలోని నాక్ ఆఫీసులో ఆయన జాతీయ రహదారులపై సమీక్ష చేశారు. ట్రీట్రాన్స్‌ప్లాంటేషన్ కాంట్రాక్టు సంస్థలతో ఒప్పొందాలు చేసుకొని 330 చెట్లను తొలిదశలో వెంటనే చేయాలని మిగితా చెట్లకోసం మరో వారం పదిరోజుల్లో ఒప్పొందం తయారు చేసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఎన్‌హెచ్ 65, ఎన్‌ఎహెచ్ 645 గ్రీన్‌ఫీల్డ్ రహదారుల నిర్మాణంకు డిపిఆర్‌లు కూడా సిద్ధంగా ఉన్నాయనిఆయన తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్ పూర్తి అయితే డిస్నీలాండ్ వంటి ప్రఖ్యాత సంస్థలు వస్తాయని ఆయన తెలిపారు. ట్రాన్స్‌పోర్టు హబ్‌లు, పారిశ్రామిక కారిడార్లు దాని చుట్ట వస్తాయని వివరించారు. వచ్చే వారం ఎన్‌హెచ్‌ఏ బృందం రాష్ట్రానికి రానున్నదని మొత్తం రాష్ట్రంలో విస్తరించే రోడ్ల వివరాలతో నివేదిక తయారు చేయాలని కోరారు. ఆర్మూర్-మంచిర్యాల రహదారిలో 630 హెక్టార్ల భూమికి గాను 530హెక్టార భూమిని సేకరించామని మిగితాది నెలరోజుల్లో పూర్తిచేయాలని సూచించారు. ఉప్పల్-ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ కొత్తటెండర్లు పిలుస్తున్నారని జాగ్రత్తగా సంస్థలను ఎంపిక చేసి పనులు త్వరగా జరిగేలా చూడాలని కోరారు. ఎల్బీనగర్-మల్కాపూర్ రోడ్డులో మన్నెగూడలో ప్రమాదకరమైన ములుపును భూసేకరణతో విస్తరించి ప్రమాదాలు జరగకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి స్పెషల్ ఆఫీసర్ దాసరి హరిచందన,సెక్రటరీ హరీస్, ఆర్‌ఓర జాక్ ఎంఆర్‌టిహెచ్ రీజినల్ ఆఫీసర్ కుష్వా పాల్గొన్నారు. మూసి ప్రక్షాళనతో రాష్ట్రంలో మరోమెట్టుఎక్కతుందని మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ రీజినల్ చాప్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎగ్జిబీషన్ మంత్రి ప్రారంభించారు. ఎగ్జిబీషన్‌లో ప్రతిస్టాల్‌ను ఆయన పరిశీలించారు.

## దేశ గతిని మలుపు తిప్పిన మహానేత

### పివికి మంత్రులు జూపల్లి, కొండా సురేఖ నివాళి

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త :** మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ నివాళులు అర్పించారు. మంత్రి జూపల్లి మాట్లాడు తూ దేశాన్ని ప్రగతి పథంలో నడపడంలో పీవీ తీసుకున్న నిర్ణయాలు, చేసిన సేవలను భారత జాతి ఎప్పటికీ మరువదన్నారు. ప్రధానిగా పీవీ చేపట్టిన సంస్కరణల ఫలితంగా దేశం ఆర్థికంగా అత్యంత వేగంగా పురోగమిస్తుందన్నారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో దేశ గతిని మలుపు తిప్పిన మహానేత అని కొడియాడారు.


### భూ కుంభకోణం కేసు..
## జార్ఖండ్ మాజీ సిఎం సోరెన్‌కు బెయిల్!

**రాంచీ, జూన్ 8:** భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణ ఎదుర్కొంటున్న జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు ఆ రాష్ట్రం హైకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 'ప్రాథమిక ఆధారంగా పరంగా ఆయన ఏ నేరానికి పాల్పడలేదు. బెయిల్‌పై ఉన్నప్పుడు నేరం చేసే అవకాశాలు కూడా లేవని కోర్టు గుర్తించింది. అందుకే ఆయనకు బెయిల్ ఇస్తున్నాం' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. భూకుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో జార్ఖండ్ ముక్తిమోర్చ కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరెన్‌ను ఈ ఏడాది జనవరి 31న ఈడీ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆయన బిర్సా ముండా జైల్లో ఉన్నారు. అరెస్టుకు కొన్ని గంటల ముందు ఆయన నాటకీయ పరిణామాల నడుమ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయగా నూతన సీఎంగా చంపై సోరెన్ బాధ్యత చేపట్టారు. రాంచీ లో 8.86 ఎకరాలకు సంబంధించిన భూకుంభకోణం కేసులో హేమంత్ సోరెన్ అరెస్టుయ్యారు. ఆయన ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో అధికారిక రికార్డులు తారు మారు చేయడం, కల్పిత లావాదేవీలు, నకిలీ పత్రాలతో కోట్లాది రూపాయల విలువైన భూమిని సంపాదించి.. అక్రమ ఆదాయాన్ని పొందారని ఇడి ఆరోపించింది.

## పార్టీని వీడేవారి గురించి ఆలోచించొద్దు: కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 28:** పార్టీని వీడి దొంగల్లో కలిసిన వారి గురించి బాధలేదని, అంతకన్నా మెరుగైన,మెరకల్లాంటి యువ నాయకులను పార్టీ సృష్టిస్తుందని బిఆర్‌ఎస్ అధినేత,మాజీ సిఎం కెసిఆర్ అన్నారు.ఎర్రవల్లిలోని ఫామ్‌హౌజ్‌లో జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల నుంచి వచ్చిన నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పార్టీని వీడిన నేపథ్యంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకరు పోతే 10 మంది నాయకుల్ని పార్టీ తీర్చిదిద్దుకుంటుంది. తెలంగాణ ఆత్మను అర్థం చేసుకుంటూ సమస్యలను లోతుగా పట్టుకోగలిగి పరిష్కరించ గలిగే సత్తా బిఆర్‌ఎస్‌కే ఉందని, రెట్టించిన ఉత్సాహంతో భవిష్యత్తులో ఇంకా బాగా ప్రజల కోసం పనిచేయాల్సి ఉందన్నారు. ఏ హోదాలో ఉన్నా ప్రజల కోసం పనిచేయాల్సిందే, అంతిమ లక్ష్యం తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి మాత్రమేనన్నారు. నాడైనా,నేడైనా నాయకులను తయారు చేసుకునేది పార్టీనే అని కెసిఆర్ వ్యాఖ్యానించారు. అంతకు ముందు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో ప్రత్యేకంగా సమావేశమైన కెసిఆర్, పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

# ఎపికి జీవనాడి పోలవరం




శుక్రవారం పోలవరంపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా ప్రాజెక్ట్ గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తున్న ఎపి సిఎం చంద్రబాబునాయుడు

### ఇంత అసాధారణ ప్రాజెక్టును ధ్వంసం చేసిన జగన్
### గత ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే దెబ్బతిన్న డయాఫ్రంవాల్
### జగన్ ప్రమాణం చేస్తూనే పోలవరం ఆపేశారు..
### గత ఐదేళ్లలో 3.84% పనులే జరిగాయి
#### ప్రాజెక్టు శ్వేతపత్రంలో వివరించిన ఎపి సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** నదుల అనుసంధానానికి పోలవరం గుండెవంటిదని సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు.రాష్ట్ర అభి వృద్ధికి జీవనాడి ఈ బృహత్తర ప్రాజెక్ట్ అన్నారు. బహుశా ఇంత ప్రాజెక్టు ఎక్కడా ఉండదన్నారు. ఇటువంటి పోలవరానికి శాపంగా గత ముఖ్య మంత్రి జగన్ పాల్పడ్డారన్నారు.ఆయన జాతికి తీవ్ర విఘాతం కలిగించారన్నారు. ఒక వ్యక్తి మూర్ఖత్వం వల్ల జాతికి ఎంత నష్టం వాటిల్లు తుందో పోలవరం విషయంలో జగన్ వ్యవహరిం చిన తీరు స్పష్టం చేస్తుందన్నారు. వ్యవస్థలన్నిం టినితో పాటు గత ఐదేళ్లలో ఇరిగేషన్ సిస్టమ్‌ను ఆయన విధ్వంసం చేసారన్నారు. పోలవరం అం శంపై మేధావులు,నిపుణలు,మీడియా,ప్రజాభిప్రా యం తీసుకున్న తరువాతనే ఒక నిర్ణయం తీసు కోగలమన్నారు. ఇప్పుడొక అనిశ్చితి ఉందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్‌పై శ్వేతపత్రం విడుదల చేసారు. ఈ సం దర్భంగా ఆయన గత అయిదేళ్లలో పోలవరం నిర్మాణంలో చోటు చేసుకున్న అనేకంశాలపై సమ గ్రంగా వివరించారు.రాష్ట్రానికి విభజన కంటే జగన్ వలనే ఎక్కువ నష్టం జరిగిందన్నారు. ఎటు వంటి అవగాహన లేకుండా ప్రాజెక్ట్ విషయంలో వ్యవహరించాలన్నారు. నిజాలన్ని దాచిపెట్టి ప్రాజెక్ట్ నిర్మాణం ఇప్పుడు పూర్తవుతుంది, అప్పుడు పూర్తవుతుందంటూ అబద్దాలు చెప్పారన్నారు. గతంలో జగన్ శాసనసభలో చేసిన ప్రసంగాలను ఆయన ఈ సందర్భంగా మీడియాకు చూపించారు. అయిదేళ్లలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు సంబంధించిన పురోగతిని రాష్ట్ర ప్రజల ముందుంచాలన్న ఉద్దేశ్యంతో శ్వేతపత్రం విడుదల చేసామన్నారు. తాను అధికారం చేపట్టిన వెంటనే పోలవరం వెళ్ళానన్నారు.అక్కడి పరిస్దితులు చూస్తుంటే కళ్ళవెంట నీరు వచ్చిందన్నారు.పోలవరంపై తాము మొదటి శ్వేతపత్రాన్ని విడుదల చేస్తున్నామన్నారు.సాగునీటి ప్రాజెక్టులపై రెండో శ్వేత పత్రం ఇస్తామన్నారు.రాష్ట్ర అభివృద్ధికి మనం జీవనాడికి పోలవరాన్ని భావిస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ విషయంలో జగన్ క్షమించరాని నేరం చేసారు. రాష్ట్రాన్ని నాశనం చేసే హక్కు ఎవ్వరికి లేదన్నారు. పోలవరం ధ్వంసం జాతికి జరిగిన విద్రోహం అన్నాడు. రాష్ట్ర అభివృద్ది జల విద్యుత్తు కీలకం,ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే వ్యవసాయరంగానికి ఊతం వస్తుంది. 2014-19 మధ్య పోలవరానికి 11,762 కోట్లు ఖర్చు చేసామన్నారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేవలం రూ.4,167 కోట్లు మాత్రమే ఖర్చుచేసింది. జగన్ మూర్ఖత్వం వల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. జగన్ ప్రమాణం చేస్తూనే పోలవరం పనులు ఆపేసారు. ప్రత్యామ్నాయంగా లేకుండా కాంట్రాక్టర్లును తొలి గించారు. సమర్దులైన అధికారులను బదిలీ చేసారు. జగన్ చేసిన విధ్వంసంతో పోలవరం ప్రాజెక్టు భౌగోళిక పరిస్దితులు మారాయన్నారు.

## ఆగి ఉన్న ట్రక్కును ఢీకొన్న టెంపో

### 13 మంది మృతి, నలుగురికి గాయాలు

**హావేరి(కర్ణాటక),జూన్ 28:** రాష్ట్రంలోని బ్యాడగి తాలూకలోని గుండెనహల్లి క్రాస్‌వద్ద ఒక ట్రక్కును వాన్ ఢీకొనడంతో వ్యాన్‌లోప్రయాణిసునతన్న 13 మంది చనిపోయారు. ఈప్రమాదం తెల్లవారుజామున 3.45 గంటలకు జరిగిందని, హైవేపక్కన పార్కింగ్‌చేసి ఉన్న ట్రక్కును వాన్ ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. హావేరి జిల్లా బ్యాడగి వద్ద 48వ జాతీయ రహదారిపై ఈప్రమాదం జరిగి ఏకంగా 13 మంది ప్రాణాలను బలితీసుకుంది. వ్యాన్‌లో మొత్తం 17 మందిప్రయాణీకులున్నారు. వారిలో 11 మంది స్పాట్‌లోనే చనిపోగా మరో ఇద్దరు ఆసుపత్రిలో చనిపోయారు. నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఇద్దరిని ఆసుపత్రిలోని ఐసియులో చేర్చినట్లు తెలిపారు. చించోలి మాయమ్మ దేవస్థానంనుంచి బయలుదేరి వారి స్వస్థలం యెమెహట్టి గ్రామానికి వెళుతున్నారని కాగా హైవేపై రోడ్డుపక్కన ఒక ట్రక్కు నిలిచి ఉందని, వీరుప్రయాణిస్తున్న టెంపో ఆ ట్రక్కును వెనుకనుంచి ఢీకొట్టిందని హావేరి ఎస్పీ అన్షుకుమార్ శ్రీవాస్తవ చెప్పారు. మృతదేహాలనున మార్చురీకి తరలించామని, తీవ్ర గాయాలపాలయినవారిని హావేరి ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్స కోసం చేర్పించామని ఎస్పీ తెలిపారు.

## మహిళా ప్రయాణికులకు ఆర్టీసీ బంపర్ ఆఫర్

### ప్రయోగాత్మకంగా హనుమకొండ హైదరాబాద్ మార్గంలో..

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త :** మహాలక్ష్మి పథకంతో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరో బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. పూర్తి టికెట్ కొనాల్సిన డీలక్స్ బస్సుల వైపు వారిని మళ్లించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా తాజాగా, డీలక్స్ బస్సు ఎక్కితే మహిళలకు బహుమతులు ఇస్తామంటూ కొత్త స్కీంను ప్రారంభించింది.
ముందుగా ప్రయోగాత్మకంగా జనగామ డిపో నుంచి హనుమకొండ హైదరా బాద్ మార్గంలో మూడు డీలక్స్ బస్సులను ప్రారంభించింది. ఈ బస్సుల్లో ప్రయా ణిస్తే ప్రతీ 15 రోజులకు ముగ్గురు మహిళలకు బహుమతులు ఇస్తామని ప్రకటించింది. గతంలో ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో సగటున 70 నుంచి 75 శాతం మాత్రమే నమోదయ్యేది. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అములలోకి వచ్చాక దాదాపు వంద శాతంగా నమోదవుతోంది. అయితే, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అది 120 దాటుతోంది. ఇదే అంశం ఆర్టీసీకి ఆర్థికంగా సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో పలు మార్పులకు శ్రీకారం చుట్టింది.

## మోహర్రంకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు

### అధికారులు, షియా మతపెద్దలతో మంత్రి పొన్నం సమీక్ష

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త :** మొహర్రం పవిత్ర మాసంలో నిర్వహించే కార్యక్రమాలు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొహర్రం ఏర్పాట్లపై శుక్రవారం మంత్రి పొన్నం తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి వివిధ శాఖల అధికారులు, షియా మతపెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేఆయలని సూచించారు. అశుర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలనీ, పరిసర ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజ్, రోడ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలనీ, ఏనుగు ఊరేగింపు జరిగే మార్గాలలో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలనీ, అలాగే, వాటర్ బోర్డు అధికారులు తాగునీరు, జీహెచ్ఎంసి అధికారులు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని సూచించారు. సంతాపం తెలిపేందుకు అశుర్ ఖానాలకు వచ్చేవారికి ఇబ్బందులు కలకకుండా అన్ని ఏర్పాటు చేయాలని షబ్బీర్ అలీ సూచించారు.

## చేగుంట రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం

### నలుగురు దుర్మరణం, మరో నలుగురి పరిస్థితి విషమం



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన లారీ

**రామాయంపేట మున్సిపాలిటీ, (చేగుంట) జూన్ 28, ప్రభాతవార్త :** మెదక్ జిల్లా చేగుంట 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం చేగుంట మండల పరిధిలోని వడియారం బైపాస్ రోడ్డు వద్ద శుక్రవారం ఉదయం 4 గంటల ప్రాంతంలో మహారాష్ట్ర లోని నాగ్‌పూర్ నుండి హైదరాబాద్‌కు మేకల లోడ్‌తో వెళ్తున్న లారీ ముందు వెళ్తున్న వేరొక లారీని ఢీకొట్టింది. దీంతో వెనుక లారీ ముందు బాగం నుజ్జునుజ్జు అయింది. లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఈరోడ్డు ప్రమాదం జరిగిందని తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి తెలిపారు. ఈరోడ్డు ప్రమాదంలో వెనుక లారీలో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన పేర్కొన్నారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## హుక్కా కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

### తొమ్మిది మంది అరెస్టు.. హుక్కా పైపులు, సామాగ్రి జప్తు



టాస్క్‌ఫోర్స్ దాడుల సందర్భంగా అరెస్టయిన నిందితులు, వారి వద్ద జప్తు అయిన సామాగ్రి

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** నగరంలో చాటుమాటుగా కొనసాగుతున్న నిషిద్ద హుక్కా కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిది మందిని అరెస్టు చేయడంతో పాటు పెద్ద ఎత్తున హుక్కా పైపులు, ఇతర సామాగ్రిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర శుక్రవారం నాడు మీడియాకు వెల్లడించారు. హుక్కా కేంద్రాలపై నిషేధం వుండడం తెలిసిందే. ఈ తరహా కేంద్రాలపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురు వారం రాత్రి పలుచోట్ల ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా టోలిచౌకిలోని బృందావన్ నగర్ కాలనీలో పార్లర్ పేరిట కొనసాగుతున్న హుక్కా కేంద్రాన్ని జప్తు చేయగా దీని యజయాని మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ ఖాన్ (25)ను అరెస్టు చేశారు. పార్శిగుట్టలో హుక్కా పార్లర్ పేరిట కొనసాగుతున్న హుక్కా కేంద్రాన్ని జప్తు చేయగా దీని యజయాని మద్దె శ్యాంసుందర్ (36)ను అరెస్టు చేశారు. రైన్‌బజార్ లో హుక్కా పార్లర్ పేరిట కొనసాగుతున్న హుక్కా కేంద్రాన్ని జప్తు చేయగా దీని యజయాని మహమ్మద్ అష్ఫాక్ (35)ను అరెస్టు చేశారు. మె హదీపట్నంలో హుక్కా పార్లర్ పేరిట కొనసాగు తున్న మరో హుక్కా కేంద్రాన్ని జప్తు చేయగా దీని యజయాని మహమ్మద్ అస్లాం (34)ను అరెస్టు చేశారు. ఎంఎస్ మక్తాలో పార్లర్ పేరిట కొనసాగుతున్న నాలుగు హుక్కా కేంద్రాలను జప్తు చేయగా ఇక్కడ ఉద్యోగులుగా వున్న నందకిశోర్ ధన్ (25) మల్యా కుమార్ ధన్ (25), దీపక్ సాహు (20), రాణీ కోస్టా (22)ను అరెస్టు చేశారు. మెహదీపట్నంలో పార్లర్ పేరిట కొనసాగుతున్న హుక్కా కేంద్రాన్ని జప్తు చేయగా ఉద్యోగి అల్తాఫ్ రాజా (25)ను అరెస్టు చేశారు. హుక్కా ఫ్లేవర్ బాక్సులు 28, హుక్కా కుండలు 48, హుక్కా చిమ్నీలు, ఎలక్ట్రిక్ హీటర్లు 36, ఏడు చిన్నపాటి కుండలు, 200 హు క్కా ఫిల్టర్లు, నాలుగు బొగ్గు డబ్బాలు, రెండు సిల్వర్ ఫాయిల్స్, ఏడు స్వీపింగ్ యంత్రాలు, రెండు వైర్‌లెస్ సెట్లు, 2670 రూపాయల నగదును జప్తు చేశారు. పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసు బృందం ఈ దాడులు నిర్వహించింది. పట్టుబడ్డ నిందితులను ఆయా ప్రాంతాల పోలీసులకు అప్పగించారు.

## అరెస్టులే కాదు, శిక్షలూ పడాలి

### డ్రగ్స్ కేసు నిందితులపై సర్కారుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాల కట్టడికి నూతన ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయంగానే వుందని, అయితే కేసుల నమోదు వ రకే పరిమితం కాకుండా నిందితులకు కఠిన శిక్షలు పడేలా చేస్తేనే మెరుగైన ఫలితాలు వుంటాయని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పేర్కొంది. ఈ విషయంలో విఫలమైతే సమాజంలో ఆశించిన మార్పులు రావని ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి ప్రభుత్వానికి రాసిన ఒక లేఖలో వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మాదకద్రవ్యా లకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తెస్తుండడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. యువతలో దీనివల్ల మార్పు వచ్చే వీలుందని ఆయన తెలిపారు. అయితే డ్రగ్స్‌కు సంబంధించి కేసుల నమోదుకే పరిమితం కాకుండా నిందితులకు కోర్టులో శిక్షలు పడేలా చేయాలని ఆయన కోరారు. ఇలా చేయకుండా కేవలం కేసుల నమోదుకే పరి మితం అయితే ఎలాంటి ప్రయోజనం వుండదని ఆయన పేర్కొన్నారు. 2017లో వెలుగు చూసిన టాలీవుడ్ డ్రగ్స్ కేసును ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. అ ప్పట్లో వెలుగు చూసిన డ్రగ్స్ కేసు టాలీవుడ్‌ను కుదిపేసిందని, మాదకద్రవ్యాలు తీసుకున్నారనే ఆరోపణలపై పలువురు సినీ తారలతో పాటు ప్రముఖులకు అబ్కారీ శాఖ నోటీసులు ఇచ్చి విచాకణకు పిలిచిందని, కొందరికి వైద్య పరీక్షలు కూడా నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. తీరా కోర్టులో ఈ కేసు వీగిపోయిందని, ఇలా ఎ ందుకు జరిగిందనే దానికి అధికారులే సమాధానం చెప్పాలని పద్మనాభ రెడ్డి కోరారు. ప్రాసిక్యూషన్ వైఫల్యం వల్ల టాలీవుడ్ డ్రగ్స్ కేసు నీరుగారిందని స్వయానా జడ్జి వెల్లడించడాన్ని ఆయన ఉదహరించారు. గతంలో నమోదైన అనేక డ్రగ్స్ కేసులు కేసులు సరైన సాక్ష్యాలు, ఆధారాలు లేకపోవడంతో ప్రస్తుతం వరుసగా వీగిపోతున్నాయని, దీనిపై వెంటనే దృష్టి సారించి, పరిస్థితులను చక్కదిద్దాలని ఆయన కోరారు. ఇక తాజా కేసుల్లో ఇకముందైనా అధికారులు అన్నికోణాల్లో విచారించి నిందితులకు శిక్షలు పడేలా చేయాలని ఆయన సూచించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కిసాన్ సంయుక్త మోర్చా జాతీయ నాయకులు

## ప్రధాని రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### కిసాన్ సంయుక్త మోర్చా జాతీయ నేతల డిమాండ్

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** మూడు నల్లచట్టాలను ఉపసంహ రించుకుంటున్న సమయంలో రైతులకు ప్రధానిమోదీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో రైతు ఉద్యమ ప్రభావిత ప్రాంతాల్లో 38 పార్లమెంట్ స్థానాల్లో ఓటమిని చవిచూశారని కిసాన్ సంయుక్త మోర్చా జాతీయ నాయకులు విమర్శించారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు ఉద్యమనేతలు జగ్జీత్‌సింగ్ దళేవాల (పంజాబ్), అభిమన్యు (హర్యానా), శాంతకుమార్ (కర్ణాటక), పాండ్యన్ (తమిళనాడు) నల్లమల్ల వెంకటేశ్వర్‌రావు (తెలంగాణ), చెంగల్ రెడ్డి (ఏపీ), సుర్జీత్‌సింగ్ (ఉత్తరప్రదేశ్)నుంచి హాజరై ప్రసంగించారు. నల్లచట్టాల ఉపసంహరణ సమయంలో మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. దీనికి నిరసనగా వచ్చేపార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢీల్లీలో 10వేలమందితో రైతు సదస్సును నిర్వహించి రైతు వ్యతిరేక చర్యలను ఎండగడుతామన్నారు.

# 'దీక్ష' మూవీ షూటింగ్ పూర్తి..



ఆర్.కె.ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'దీక్ష'. పినిశెట్టి అశోక్ కుమార్, మదాడి కృష్ణా రెడ్డి నిర్మాతలు. కిరణ్‌కుమార్, అలేఖ్యరెడ్డి జంటలుగా నటిస్తున్నారు. ఇటీవల తెలంగాణ ఫిలిం ఛాంబర్‌లో చిత్ర ప్రోగ్రెస్‌ను తెలిపే కార్యక్రమంలో ఆర్‌కే గౌడ్, కిరణ్, నటి తులసి, రైటర్ రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌కె.గౌడ్ మాట్లాడుతూ – 'దీక్ష' సినిమా షూటింగ్ పూర్తయింది. డబ్బింగ్ జరుగుతోంది. 'దీక్ష' ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్‌తో మూవీని తెరకెక్కించాం. ఈ మూవీలో హీరో కిరణ్ చేసిన స్టంట్స్, భీముడు, ఆంజనేయుడు వంటి గెటప్స్‌లో ఆకట్టుకునే సీన్స్ హైలైట్ అవుతాయి. ఈ సినిమాలో నలుగురు హీరోయిన్స్‌ను పరిచయం చేస్తున్నాం. 'దీక్ష' సినిమా పూర్తిచేసి త్వరలోనే మీ ముందుకు తీసుకొస్తాం. మూవీ పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాం. అలాగే 'మహిళా కబడ్డీ' అనే మరో చిత్రాన్ని 18 భాషల్లో తెరకెక్కించబోతున్నాం. కబడ్డీ ఆడగల యంగ్ హీరోయిన్స్ ఎవరైనా ఇంట్రెస్ట్ వుంటే మమ్మల్ని సంప్రదించండి. మహిళా కబడ్డీలో నటించే హీరోయిన్స్‌కు నేషనల్ కబడ్డీ జట్టు కోచ్‌తో శిక్షణ ఇప్పిస్తాం అన్నారు. యంగ్ డైరెక్టర్ లా చాలా అప్డేటెడ్‌గా, ప్లానింగ్‌తో 'దీక్ష' మూవీ రూపొందిస్తున్నారు. గతంలో నేను తెలుగులో పది, తమిళం రెండు సినిమాలు హీరోగా చేశాను. ఈ సినిమాతో నాకు మంచి పేరుతో పాటు అవార్డు వస్తాయిని ఆశిస్తున్నాను. మూవీ షూటింగ్ కంప్లీట్ అయ్యింది. రియలిస్టిక్‌గా ఒక భారీ ఫైట్‌స్వీక్వెన్స్ చేశాం. స్టంట్ మాస్టర్ రవికుమార్ చాలా బాగా అఫైట్ చేయించారు. ఒక నిమిషం పాటు ఉండే డైలాగ్ ఒకటి. ఆ డైలాగ్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. నా లాంటి యంగ్ హీరోలకు అవకాశాలు ఇస్తున్న ఆర్‌కే గౌడ్‌కి థ్యాంక్స్, అలాగే మా ప్రొడ్యూసర్స్‌కు థ్యాంక్స్. మహిళా కబడ్డీ సినిమాను ఆర్‌కే గౌడ్ 18 భాషల్లో రూపొందిస్తున్నారు. ఆ మూవీ కూడా బాగా రావాలని కోరుకుంటున్నానని అన్నారు. రైటర్ రాంప్రసాద్ మాట్లాడుతూ, గతంలో ఎన్‌టీఆర్ నటించిన 'దీక్ష' టైటిల్ ఈ చిత్రానికి కరెక్టుగా యాప్ట్ అవుతుంది. కృషి ఉంటే మనుషులు.. రుషులవుతారు మహా పురుషులవు తారు.'దీక్ష'తో ఏదైనా సాధ్యమే అన్నదే ఈ కథ అన్నారు. నటి తులసి మాట్లాడుతూ–ఈ సినిమాలో హీరో కిరణ్,హీరోయిన్ అలేఖ్య రెడ్డితో పాటు మరో లీడ్ రోల్‌లో నేను నటించాను.నాకు మంచి డైలాగ్స్ ఉంటాయి. కథ కూడా ఆకట్టుకునేలా ఉంటుంది. అన్నారు.

# బాలయ్య 109వ సినిమా


నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా బాలీవుడ్ స్టార్ నటులు ఊర్వశి రౌటేలా అలాగే బాబీ డియోల్‌లు ముఖ్యపాత్రల్లో దర్శకుడు బాబీ సాలిడ్ యాక్షన్ చిత్రం కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం బాలయ్య కెరీర్‌లో 109వ సినిమాగా తెరకెక్కిస్తుండగా చాలా కాలం గ్యాప్ తర్వాత మళ్లీ షూటింగ్‌ని అయితే ఆరంభించారు. ఇక ఇపుడు షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతుండగా గత కొన్ని రోజుల నుంచి ఈ సినిమా టైటిల్ విషయంలో ఒక బజ్ వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి మొదటగా వీర మాస్ అనే టైటిల్‌ని ఫిక్స్ చేసారంటూ కొన్ని రూమర్స్ వచ్చాయి. అయితే ఇది కాకుండా ఇప్పుడు మరిన్ని వైరల్‌గా మారాయి. టీజర్ గ్లింప్స్‌లో చెప్పినట్టుగా అసురుడు తరహాలో ఒక టైటిల్ పెట్టే ఛాన్స్ ఉందని



లేటెస్ట్ వినికిడి కాగా దీనితో పాటు డెమోన్ అనే టైటిల్ కూడా బాగుంటుందని అభిమానులు అనుకుంటున్నారు. మొత్తానికి అయితే బాబీ ఏ టైటిల్‌ని ఫిక్స్ చేశారు అనేది ఇంకొంత కాలం ఆగి చూడాలి.

## అర్జునుడి పాత్రలో ఆకట్టుకుంటున్న విజయ్ దేవరకొండ

రెబల్ స్టార్ కల్కి సినిమా ప్రేక్షకుల ముందు కొచ్చి రికార్డ్ స్థాయిలో ఓపెనింగ్స్ అందుకుంది. వైజయంతి మూవీస్‌లో దర్శకుడు నాగ్ అశ్విన్



ప్యూచరిస్టిక్ ఇండియన్ సినిమాగా కల్కిని రూపొందించాడు. ఈ సినిమాలో అనేక గెస్ట్ రోల్స్ ఉన్నాయి. వాటిలో హైలైట్ అవుతోంది విజయ్ దేవరకొండ నటించిన అర్జునుడి పాత్ర. ఈ క్యారెక్టర్‌లో విజయ్ పర్ఫెక్ట్‌గా సరిపోయారు. అర్జునుడు కురుక్షేత్ర యుద్ధ సందర్భంలో చూపించే బలమైన ఎమోషన్స్ తన నటనతో పలికించారు. విజయ్ దేవరకొండ. నిడివి తక్కువే అయినా అర్జునుడిగా విజయ్ మేకోవర్, చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్స్ కల్కిలో ఒక హైలైట్‌గా నిలుస్తున్నాయి. విజయ్ క్యారెక్టర్ స్క్రీన్ మీదకు వచ్చినప్పుడు ప్రేక్షకుల నుంచి హ్యూజ్ అప్లాజ్ వస్తోంది. విజయ్‌ను మైథాలజీ పాత్రల్లో చూసే అవకాశం అరుదు కాబట్టి కల్కి సినిమా ఆయన కెరీర్‌లోనూ ఓ స్పెషల్ మూవీ అనుకోవచ్చు.

# 'డియర్ నాన్న' ఆహాలో స్ట్రీమింగ్

యంగ్ ట్యాలెంటెడ్ చైతన్యరావు, యష్ణ చౌదరి లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'డియర్ నాన్న'. సూర్యకుమార్ భగవన్‌దాస్, సంధ్య జనక్, శశాంక్, మధునందన్, సుప్రజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. అంజి సలాది దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాకేష్ మహంకాళి నిర్మించారు. ఫాదర్ డే స్పెషల్‌గా ఈ చిత్రం జూన్ 14న నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే విడుదలైన డియర్ నాన్న ట్రైలర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. కరోనా బ్యాక్ డ్రాప్, ఫాదర్ ఎమోషన్, చైతన్య రావ్, సూర్య కుమార్ భగవాన్ దాస్ మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ చాలా క్యూరియాసిటీని పెంచాయి. ప్రొడక్షన్ వాల్యూస్, కంటెంట్ యూనిక్‌గా వున్నాయి. ఫ్యామిలీ ఎమోషన్స్, ముఖ్యంగా ఫాదర్ అండ్ సన్ మధ్య వచ్చే సీన్స్ మనసుని హత్తుకున్నాయి. ఫాదర్స్ డేకి డియర్ నాన్న పర్ఫెక్ట్ ట్రీట్. ఈ చిత్రంలో సివిఎల్ నరసింహ, ఆదిత్య వరుణ్,వినీల్ ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు. అనిత్‌కుమార్ మాధాడి డివోపిగా పని చేస్తున్న ఈ చిత్రానికి గిఫ్టన్ ఎలియాస్ మ్యూజిక్ డైరెక్టర్. శ్రవణ్ కటికనేని ఎడిటర్. కృష్ణ చైతన్య లిరిక్స్ అందిస్తుండగా పివిఎన్ఎస్ రోహిత్ సింగర్.



# స్ట్రీమింగ్‌కు 'సత్యభామ'

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటించిన 'సత్యభామ' సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు వచ్చేసింది. నేటి నుంచి ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంలో నవీన్‌చంద్ర, ప్రకాష్‌రాజ్, నాగినీడు, హర్షవర్ధన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ నెల 7వ తేదీన థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చింది సత్యభామ. పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ సత్యభామగా కాజల్ అగర్వాల్ నటన ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది.

ఓ హత్యకేసులో ఎమోషనల్ అయిన సత్యభామ ఆ కేసును ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఎలా సాల్వ్ చేసింది. బాధితురాలికి ఎలా న్యాయం చేసింది అనేది ఈ సినిమాలో హార్ట్ టచింగ్‌గా, ఇంటెలిజెంట్‌గా చూపించారు. సత్యభామలో కాజల్ అగర్వాల్ యాక్షన్ సీక్వెన్సులు హైలైట్ అయ్యాయి. సత్యభామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాస్ తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. థియేటర్ కంటే ప్రైమ్ వీడియోలోనూ మరింత మంచి రెస్పాన్స్ వస్తుందని మూవీ టీమ్ ఆశిస్తున్నారు.



## రకుల్ ప్రీత్ సింగ్ నయా లుక్



# కోలీవుడ్ నుంచి భారీ సినిమాలు

ప్రస్తుతం కోలీవుడ్ నుంచి కూడా పలు భారీ సినిమాలు రానున్నాయి. వాటిలో ఆల్రెడీ తలైవర్ రజినీకాంత్ హీరోగా అమితాబ్, రానా లాంటి స్టార్స్ కలయికలో దర్శకుడు టిజి జ్ఞానవేల్ తెరకెక్కిస్తున్న అవైటెడ్ సినిమా 'వెట్టైన్' కూడా ఒకటి. మరి జైలర్ హిట్ తర్వాత రజిని నుంచి వస్తున్న స్ట్రెయిట్ సినిమా ఇది కాగా దీనిపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమాని మేకర్స్ అల్రెడీ అక్టోబర్ రిలీజ్‌కి ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది అని స్ట్రాంగ్ బజ్ ఉంది. కానీ ఇదే డేట్‌లో స్టార్ హీరో సూర్య నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'కంగువ'ని లేటెస్ట్‌గా అనౌన్స్ చేశారు. కోలీవుడ్‌లో ఎప్పుడు నుంచో ఎదురు చూస్తున్న ప్రాజెక్ట్ ఇది. ఇలా రెండు సినిమాలపై కూడా ఓ రేంజ్ అంచనాలు నెలకొన్నాయి. మరి ఒకే డేట్‌లో ఈ రెండు సినిమాలు పడితే భారీ క్లాష్ తప్పదని చెప్పాలి. ప్రస్తుతం అయితే కోలీవుడ్‌లో ఇదే హాట్ టాపిక్‌గా నడుస్తోంది. ఇక సూర్య సినిమాని దర్శకుడు శివ తెరకెక్కిస్తుండగా స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ వారు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.





## 'రారాజా' టెర్రిఫిక్ ట్రైలర్ విడుదల

సుగి విజయ్, మౌనిక మగులూరి హీరో హీరోయిన్స్‌గా నటించిన యూనిక్ హారర్ థ్రిల్లర్ 'రా రాజా' శ్రీ పద్మిని సినిమాస్



బ్యానర్‌పై బి. శివప్రసాద్ స్వీయ నిర్మాణ దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదల చేసిన ఈ సినిమా టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. యూనిక్‌కాన్సెప్ట్, ఎక్స్ ట్రార్డినరీ టేకింగ్, బ్రిలియంట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో ట్రైలర్ అదిరిపోయింది. క్యారెక్టర్ ఫేస్‌ని రివిల్ చేయకుండా డిజైన్ చేసిన కాన్సెప్ట్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. హారర్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ చాలా క్యురియాసైటీని పెంచాయి. రారాజా కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులు చాలా డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుందని ట్రైలర్ చూస్తేనే అర్థమౌతోంది. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తుండగా రాహుల్ శ్రీవాస్తవ్ డీవోపీగా పనిచేస్తున్నారు. ఉప్పు మారుతి ఎడిటర్ కాగా, రామంజనేయులు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ నందు మాస్టర్. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. బ్యానర్: శ్రీ పద్మిని సినిమాస్ తారాగణం: సుగివిజయ్, మౌనిక మగులూరి అండ్ ఇతరులు, నిర్మాత అండ్ దర్శకుడు: శేఖర్ చంద్ర, ఎడిటర్: ఉప్పు మారుతి, డీవోపీ: రాహుల్ శ్రీవాత్సవ్, ఆర్ట్ డైరెక్టర్: రామాంజనేయులు, యాక్షన్: నందుమాస్టర్, పీఆర్వో : తేజస్వి సజ్జా, డిజిటల్: రెయిన్బో మీడియా తదితరులు.

# 'భజే వాయువేగం' స్ట్రీమింగ్

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన 'భజే వాయువేగం' సినిమా గత నెల 31న థియేటర్స్‌లో రిలీజై సూపర్ హిట్ అయ్యింది. ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. నుంచి నెట్ ఫ్లిక్స్‌లో 'భజేవాయువేగం' సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. 'భజేవాయువేగం' సినిమాను నెట్ ఫిక్స్‌లో చూస్తున్న ఆడియెన్స్ మూవీలో తమకు నచ్చిన సన్నివేశాల స్క్రీన్ షాట్స్‌సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. 'భజేవాయు వేగం' సినిమాలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించింది. హ్యాపీడేస్ ఫేమ్ రాహుల్‌టైసన్ కీలక పాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. అజయ్‌కుమార్ రాజు. పి.కో. ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. థియేటర్స్‌లో మంచి సక్సెస్ అందుకున్న 'భజేవాయువేగం' నెట్ ఫ్లిక్స్‌లోనూ టాప్‌లో ట్రెండ్ అయ్యేలా కనిపిస్తోంది. నటీనటులు: కార్తికేయ గుమ్మకొండ, ఐశ్వర్యమీనన్, రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్వ



తదితరులు. టెక్నికల్ టీమ్ : మాటలు: మధు శ్రీనివాస్, ఆర్ట్: గాంధీ నడికుడికర్, ఎడిటర్: సత్యజి, సినిమాటోగ్రఫీ: ఆర్.డి. రాజశేఖర్, మ్యూజిక్ (పాటలు) – రధన్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ – కపిల్‌కుమార్, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ – శ్రీనివాస్), కో ప్రొడ్యూసర్ – అజయ్ కుమార్ రాజు. పి, ప్రొడ్యూసర్: యూవీ కాన్సెప్ట్స్, దర్శకుడు: ప్రశాంత్ రెడ్డి చంద్రపు తదితరులు.

# 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సెకండ్ లుక్ రిలీజ్

స్టార్ హీరో అజిత్ కుమార్‌తో భారతీయ చలన చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్మాణ సంస్థలలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఈ తెలుగు – తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఫ్యాన్స్‌కి మరో బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సెకండ్ లుక్ రిలీజ్ చేశారు. అజిత్ బ్లాక్ షెడ్స్ ధరించి ప్రిజనర్ యూనిఫామ్‌లో ఎలక్ట్రిఫైయింగ్ న్యూ అవతార్‌లో కనిపించిన ఈ పవర్ ప్యాక్డ్ లుక్ అదిరిపోయింది. అజిత్ చేతిపై వున్న టాటూ, బ్యాక్ గ్రౌండ్‌లో మ్యాసీవ్ గన్ ఫైరింగ్ స్టన్నింగ్‌గా వున్నాయి. అందరినీ ఆకట్టుకున్న ఈ ఎలక్ట్రిఫైయింగ్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియా ట్రెండ్ అవుతుంది. ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా రూపొందనున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు. అభినందన్ రామానుజం డీవోపీగా పనిచేస్తుండగా, విజయ్ వేలుకుట్టి ఎడిటర్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రం 2025 సంక్రాంతికి విడుదల కానుంది.

తారాగణం: అజిత్, సాంకేతిక సిబ్బంది: రచన అండ్ దర్శకత్వం: అధిక్ రవిచంద్రన్, డీవోపీ: అభినందన్ రామానుజం, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: జి ఎం శేఖర్, స్టంట్స్ : సుప్రీం సుందర్, కలోయన్ వోడెనిచరోవ్, స్టైలిస్ట్: అను వర్ధన్ / రాజేష్ కమర్సు, పీఆర్వో: సురేష్‌చంద్ర, పీఆర్వో (తెలుగు): వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో, మార్కెటింగ్: ఫస్ట్ షో, మార్కెటింగ్ (తమిళం): డి'వన్, సౌండ్ డిజైన్: సురేన్, స్టిల్స్: జి. ఆనంద్‌కుమార్, పబ్లిసిటీ డిజైన్స్: ఎడిఎఫ్ఎక్స్ స్టూడియో, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: దినేష్ నరసింహన్, సీఈవో: చెర్రీ, నిర్మాతలు: నవీన్ యెర్నేని – వై రవిశంకర్ తదితరులు.



# వంటిల్లు అందంగా, సౌకర్యంగా..



**ఇంటి అలంకరణ అంటే.. హాలు, వరండా, పడకగది బాల్కనీ మాత్రమే కాదు.. వంటగది కూడా.** ఎందుకంటే ఆడవాళ్లు ఎక్కువ సేపు గడిపేది అక్కడే. కాస్త ఆలోచిస్తే అందంగానే కాదు, సౌకర్యంగానూ మార్చుకోవచ్చు. అప్పుడే వంట శుచిగా, శుభ్రంగానే కాదు.. మనమూ ఆరోగ్యంగా ఉండొచ్చు.

వంటగదిలో గోడల రంగుల గురించి పెద్దగా పట్టించుకోం. కానీ, గ్రాస్‌గ్రీన్, పసుపు, గ్రే, బ్రీజీ బ్లూ, సాఫ్ట్‌గ్రే వంటివి ఎంచుకుంటే.. మనసుకి ఉత్తేజాన్ని కలిగిస్తాయి. గది చిన్నగా ఉన్నా విశాలంగా అనిపిస్తుంది. ఇక్కడ వాల్ ఆర్ట్ అంతగా నప్పదు. వంట సామాన్లు ఎన్ని ఉన్నా.. అవసరానికి ఏదో వెలితిగానే అనిపిస్తుంది. అలాగని ఇల్లంతా వస్తువులతో నింపేయకండి. ఎప్పుడో ఒకసారి వాడే పాత్రల్ని అక్కడి నుంచి తరలించి మరో చోట సర్దండి. పారదర్శకంగా ఉండే కంటైనర్లలో పోస్తే ఏ పప్పు ఎక్కడుందో ఇట్టే తీసుకోవచ్చు. అలానే మీరు వినియోగించే పదార్థాల పరిమానాన్ని బట్టి వాటికి అవసరమైన డబ్బాలను ఎంచుకుంటే స్థలం సరిపోవడం లేదనే సమస్య ఉండదు.

ఇక, ఇప్పుడు పనిని సులువు చేసే మార్గాలెన్నో ఉన్నాయి. ఇందుకోసం గ్యాసు వెనక గోడపై జిడ్డు చేరకుండా లింట్ ఫ్రీ షీట్స్ దొరుకుతున్నాయి. వాటిని వేసుకుంటే త్వరగా శుభ్రం చేసేయొచ్చు. అలానే షెల్ఫ్ ర్యాకుల్లో వేసుకునేందుకు, ఆయిల్, వాటర్ ఫ్రీ, పేపర్స్‌ని ఎంచుకోండి. ఇవి అందంగా కనిపించడమే కాదు.. తరచూ మార్చాల్సిన అవసరమూ ఉండదు. టీ, కాఫీ పొడులూ, పంచదార వంటివాటితో పాటు పచ్చళ్లు, మసాలాలు వంటివాటిని వేడివేడిగా పెట్టే బదులు ఆర్గనైజింగ్ ట్రేల్లో పెట్టేస్తే సరి. అవసరమైనప్పుడు అన్నీ ఒకే చోట దొరికేస్తాయి. ఒద్దికగానూ ఉంటాయి. వంట గదికి అనుకుని బాల్కనీ ఉంటే. అక్కడ చిన్న చిన్న కుండీల్లో మనకు కావాల్సిన కొత్తిమీర, పాలకూర, పుదీనా వంటి మొక్కల్నీ పెంచుకోవచ్చు. ఇవి వేగంగా పెరుగు తాయి. తాజా ఆకులు వంటకాలకు రుచినీ పెంచుతాయి. □

**చెలి చిట్కా**

ధర్మోడైనమిల్ చికిత్స జారిపోయిన చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. ఈ విధానంలో విశేషమైన మూలికలను తయారుచేస్తారు. ఎండిపోయిన తర్వాత ముఖాకృతిలో ఊడివస్తుంది. ఈ చికిత్స వల్ల వయస్సును పదినుండి 5 సంవత్సరములకు తగ్గినట్టు చేయవచ్చును. □

# సైక్లింగ్ సరి కొత్త విప్లవం..

**'మగరాయుడిలా ఆ సైకిల్ సంగతి నీకెందుకు' అప్పట్లో సైకిల్ అంటే సరదాపడే అమ్మాయిలకు ఇంట్లో ఇదే అనుభవం ఎదురయ్యేది. మగపిల్లలకు మాత్రమే సైకిల్ అని భావించేవారు. దీంతో తండ్రి, సోదరుడు లేదా భర్త నడిపితేనే సైకిల్‌పై కూర్చొని తన కలను ఆడపిల్ల తీర్చుకోవాల్సి వచ్చేది. అయితే సైకిల్ మహిళలూ నడపొచ్చు.** ఇది ఆమె హక్కు కూడా అనే పిలుపు మూడున్నర దశాబ్దాల క్రితం మొదలైంది. దీనికి తమిళనాడు పుదుక్కోటై జిల్లా వేదికైంది. చరిత్రలోనే ఇదొక సామాజిక ఉద్యమంగా నిలిచింది. ఈ ఘనత 'అరివోలి ఇయక్కం' ప్రాజెక్టును ప్రవేశపెట్టిన అప్పటి జిల్లా కలెక్టర్ షీలారాణి ఛుంకత్‌ది. సైకిల్ నేర్చుకొని ఆర్థిక పురోగతిని సాధిచాలంటూ మహిళలందరిలో చైతన్యాన్ని నింపారీమె.

1980ల్లో ఆసక్తి ఉంటే అన్నయ్య లేదా తమ్ముడివద్ద ఆడపిల్లలు సైకిల్ నేర్చుకోవడం రహస్యంగానే జరిగేది.

ఆ తర్వాత నడపాలన్నా కూడా నిర్మానుష్యమైన ప్రాంతాలనే ఎంచుకోవాల్సి వచ్చేది. ఈ సంప్రదాయాన్ని మార్చాలనుకున్నారు షీలారాణి. అలా పుదుక్కోటై జిల్లాలో ప్రారంభమైంది. 'అరివోలి ఇయక్కం' ప్రాజెక్టు గ్రామీణ ప్రాంతాల మహిళలకు సైకిల్ శిక్షణనివ్వడానికి శిబిరాల ఏర్పాటుతోపాటు కో ఆర్డినేటర్స్‌ను నియమించారు. సైకిల్ తొక్కడం ద్వారా పొందే ప్రయోజనాలను మహిళలకు అవగాహన కలిగించడంలో జిల్లా యంత్రాంగం ఉత్సాహంగా పనిచేసింది. విద్య, ఉద్యోగం ఉపాధి వంటివి ఎలా సాధించొచ్చో పాటల రూపంలో కో ఆర్డినేటర్స్ అవగాహన కలిగించేవారు. స్వీయసామర్థ్యాలను పెంపొందించుకోవడంలో సైకిల్ శిక్షణ ఎలా ఉపయోగపడుతుందో చెప్పేవారు. సైకిల్ మహిళల హక్కు అనే పిలుపు అందరినీ మేల్కొనేలా చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా నేర్చుకొని రహదారుల్లో ధైర్యంగా, స్వేచ్ఛగా సైకిల్ తొక్కుతూ తమ హక్కును ప్రదర్శించేవారు. ఒకరిద్దరితో మొదలైన ఈ ఉద్యమం ఏడాది తిరకుండానే లక్షమందికిపైగా చేరింది. ఉపాధ్యాయులు, నర్సులు, మహిళారైతులు, కూలీలు, విద్యార్థులు, గృహిణులు.. ఇలా అన్ని స్థాయులవాళ్లూ తాము సైతం అంటూ సైకిల్‌పై ప్రయాణించి సాధికారతను సాధించారు. ఈ 'సైక్లింగ్ మూవ్‌మెంట్' మహిళలందరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది. అంతేకాదు. వీరందరికీ సొంతంగా సైకిల్ కొనుగోలుకు బ్యాంకు రుణాలు వచ్చేలా చేశారు షీలారాణి.

**మరవలేను...** సైక్లింగ్‌ను ఓ విప్లవంగా మార్చగలిగా.



లక్షలమంది శిక్షణపొంది జీవితంలో చక్రాన్ని తిప్పారు. విద్యార్థులు కాలేజీలకు, ఉద్యోగులు సొంతంగా సైకిల్‌పై



ఆఫీసులకు వెళ్లడం మొదలైంది. రహదారుల్లో ఎక్కడ చూసినా మహిళలు సైకిళ్లపై కనిపించేవారు. గృహిణులు కూడా నిత్యావసర వస్తువులు తేవడానికీ దీన్నే ఉపయోగించేవారు. మొత్తంమీద మహిళలకు సైకిల్ సాధికారతను సాధించేలా చేయగలిగింది. 1992 మహిళాదినోత్సవానికి తమ సైకిల్ బాక్స్‌లో జాతీయపతాకాన్ని ఉంచి, బెల్ కొడుతూ వేలమంది మహిళలు చేసి ర్యాలీ మరవలేనిది. అదే ఏడాది 'అరివోలి' నేతృత్వంలో నిర్వహించిన ఎగ్జిబిట్ అయాన్-కం-కాంటెస్ట్‌లో వారమంతా 70వేల మందికి పైగా మహిళలు సైక్లింగ్‌లో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఇది తమ హక్కు అన్నట్లుగా మహిళల కళ్లల్లో అప్పుడు తొణికిన ఆత్మవిశ్వాసం నాకింకా గుర్తుందంటారు షీలారాణి. □

# డిజైనర్ లాంగ్ ఫ్రాక్ నైటీస్



వంటింట్లో ఫలానా వస్తువు అయిపోయింది. అర్జెంటుగా కావాలి, కొద్దిగా తెచ్చిపెట్టండి. పిల్లలను కాస్త వ్యాను వరకూ ఎక్కించి రావొచ్చుగా. ఇలా ఏం అడిగినా కొన్నిసార్లు అవతలి నుంచి నువ్వేం చేస్తున్నావ్? నువ్వే వెళ్లొచ్చుగా' అనే సమాధానం వచ్చేస్తుంది. నేను నైటీలో ఉన్నా. దుస్తులు మార్చుకోవడానికి సమయం పడుతుంది అన్నామంటే చాలు..ఎప్పుడు చూడా ఆ నైటీనే! నైటీలో మడ్డిగా ఉండక.. చక్కగా రెడీ అవ్వొచ్చుగా.. అనేస్తుంటారు. అనడానికేం సులువుగా మాట అనేసానతరు.ఉదయాన్నే లేచి అందంగా ముస్తాబవుతూ కూర్చుంటే పనులెలా సాగుతాయి? ఎంత చకచకా కదిలినా ఆఖరి నిమిషం వరకూ ఊపిరి సలపనంత పని చేసుకోవడం సులువు..పనులు చేసుకోవడానికీ అనువుగా ఉంటుందని మనమేమో నైటీలు వేసుకుంటాం. వాటిని చూసి ఇదిగో రోజూ ఇలా ఏదో ఒక మాట అనిపించుకోవాలి. ఇంట్లో అనువేగానీ.. కొన్నిసార్లు బయటికి వెళ్లాల్సొ సే మనకీ కష్టమే. అకస్మాత్తుగా ఎవరైనా ఇంటికి వచ్చినా ఆ దుస్తుల్లో కాస్త ఇబ్బందిగానే తోస్తుంది. అందుకే అప్పటికప్పుడు హడావుడిగా దుస్తులు మార్చుకుంటాం. ఈ ఇబ్బందులకు చెక్ పెడుతూ.. అన్ని అనుకూలంగా ఉండే నైట్‌వేర్ ఉంటే ఎంత బాగుంటుందో కదా! అయితే ఈ 'నైటీకమ్‌లాంగ్ ఫ్రాక్'లను ఓసారి చూసేయండి. నైటీలేకానీ డిజైనర్ లాంగ్ ఫ్రాకుల్లా కనిపిస్తాయం. ఫంక్షన్లకైతే వెళ్లలేం కానీ.. చక్కా అర్జెంటు పనులు చక్కబెట్టేసుకోవచ్చు. డ్రెస్ మార్చుకోవాలన్న బెడద ఉండదు. పని చేసుకోవడానికీ సౌకర్యం. భలేగున్నాయి కదూ! కాటన్, రేయాన్, సిల్క్.. కాలానికి తగ్గట్టుగా క్లాత్‌ను ఎంచుకుంటే చాలు. సౌకర్యంగా గడిపేయొచ్చు మీకూ నచ్చాయా? ఇంకేం ఓ నాలుగు తెచ్చేసుకుంటే సరి.











# సగ్గుబియ్యం హల్వా

దహీ.. కేసర్..కోవాతోపాటు పొటాటో తోనూ కలసిపోతుంది. ఈవెనింగ్ స్నాక్ అవుతుంది. లంచ్‌లో మెయిన్ కోర్స్ అవుతుంది. భోజనం తర్వాత డెజర్ట్‌గానూ సర్దుకుపోతుంది. అలాంటి సగ్గుబియ్యంతో సాబుదానా హల్వా చేద్దామిలా ! తయారీకి కావాల్సిన

**పదార్థాలు :** సగ్గు బియ్యం- కప్పు, చక్కెర- కప్పు, నెయ్యి- 3 టేబుల్ స్పూన్‌లుఫుడ్ కలర్-చటికెడు, ఏలకుల పొడి-అర టీస్పూన్, జీడిపప్పు-2 టేబుల్ స్పూన్, పాలకొవా-టేబుల్ స్పూన్‌లు లేదా చిక్కటిపాలు కప్పు, నీరు-2 కప్పులు.



**తయారీ విధానం :** సగ్గు బియ్యాన్ని కడిగి నీరు పోసి ప్రెషర్ కుక్కర్‌లో రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. బాణలిలో నెయ్యి వేడి చేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించాలి. వేగిన జీడిపప్పు, కిస్‌మిస్‌ను తీసి పక్కన పెట్టి అదే బాణలిలో ఉడికిన సగ్గుబియ్యం, చక్కెర, ఫుడ్ కలర్ వేసి, కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం దగ్గరయ్యేటప్పుడు పాల కోవా వేసి కలపాలి.లేకపోతే పాలు పోసి, ఏలకుల పొడి వేసి దగ్గరయ్యే వరకు కలుపుతూ ఉడికించాలి. చివరగా వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేసి కలిపితే సాబుదానా హల్వారెడీ. □

**ఆరోగ్య భాగ్యం**

# కార్డియో వాస్క్యులార్ ట్యూబర్క్యులోసిస్-2



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

**వ్యాధి లక్షణాలు :** దీనివల్ల వ్యాధి లక్షణాలు వ్యాధి తీవ్రతను బట్టి మారుతూ ఉంటాయి. ఆయాసం, పడుకున్న ఛాతీలో బరువుగా ఉండడం, ఛాతీనొప్పి, వళ్ళునొప్పులు, జ్వరం ఆగి ఆగి రావడం, వికారం, వాంతులు, త్రేన్పులు, రోగి సన్నబడి కుష్కించిపోవడం, ఎక్కిళ్ళు, పై భాగం కడుపు దగ్గర బరువుగా ఉండడం, గుండె జబ్బులు, దగ్గు, ఆహారం మ్రింగలేక పోవడం, బ్రాంభియల్ బ్రీతింగ్ ఉంటుంది. మెడ నరాలు ఉబ్బి ఉంటాయి. ఫ్లూరాలో కూడా సీరస్ ద్రవం చేరి ఫ్లూరల్ ఎఫ్యూజన్ ఉంటుంది. అసైటిస్, లివర్‌వాపు, పల్స్‌లో ప్రెషర్‌లో తేడా, బ్రాంభియల్ బ్రీతింగ్, ఛాతీలో సరసరలు, పెరికారినడయల్ గబ్‌లంగ్, కొలాప్స్, మాయోకారినడయల్ ఇన్‌ఫ్రాక్చన్ ఉంటుంది. కార్డియో మెగాలీ ఉంటుంది. గుండె దడ, గుండె కొట్టుకోవడంలో లోపాలుంటాయి. వ్యాధి లక్షణాలు వెల్లగా ఏర్పడతాయి.

థొరాక్స్, ఫ్లూరసీ, న్యూమో థొరాక్స్, సయానోసిస్, వెంట్రిక్యులార్ హైపర్‌ట్రోఫీ, కార్డియస్ అరెస్ట్ వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**మూడవ రకం కన్‌స్ట్రిక్టివ్ పెరికార్డైటిస్ :** ఫైనరబోసిస్ వల్ల కేసియేటింగ్ గ్రాన్యులోమాటస్ వ్యాధి నయమయ్యేటప్పుడు ఇది వస్తుంది. 2/3 మందిలో రెండు సంవత్సరాలకు కాని ఇది ఏర్పడదు. పెరికార్డియం రెండు పొరలు మందమెక్కి ఒక దానితో ఒకటి కలిసి అతుక్కొని వుంటాయి. దీనివల్ల పెరికారినడయల్ కవటీ సన్నబడుతుంది. దీనివల్ల గుండె, పెద్ద దమనుపై కన్‌ర్‌స్టకిటవ్ స్కార్ ఏర్పడుతుంది. దీనివల్ల దయాస్టలిటిక్ రిలాక్సే షన్‌లో మార్పు ఉంటుంది. వెంట్రికిల్స్ వ్యాకోచిస్తాయి. దీనివల్ల బి.పి (బ్లడ్‌ప్రెషర్) పెరుగుతుంది. మెడ నరాల ఉబ్బి ఉంటాయి. ఇవి ముసలి వారిలో ఎక్కువగా కన్పిస్తుంది. ముఖ్యంగా 5-75 సంవత్సరాల మధ్యవారిలో వస్తుంది. 11-30 సంవత్సరాల వారిలో కూడ వచ్చే అవకాశం ఉంది. మగవారిలో కన్నా ఆడవారిలో 3:1 ఎక్కువ. వీనస్ ప్రెషర్ ఎక్కువవడం వల్ల లివర్స్, స్లీపన్‌అబ్డామిన్‌లోని నరాలు ఉబ్బుతాయి. జలోదరం వస్తుంది సర్వైకల్ వెయిన్స ఊపిరి తీసునప్పుడు ఉబ్బుతాయి. దీన్నే కుష్‌మల్స్ సైన్ అంటారు.

**వ్యాధి లక్షణాలు :** నిదానంగా వ్యాధి లక్షణాలేర్పడతాయి. జలోదరం, (అసైటిస్). ఫ్లూరల్ ఎఫ్యూజన్, ఆయాసం, లివర్ వాపు, బిపి గుండెల్లో తేడా, ముఖం, పాదాలు వాపు, పొట్ట ఉబ్బరించి ఉంటాయి. కుడి ప్రక్క డొక్కలో కడుపునొప్పి, ఫ్లూవల్ ఎఫ్యూజన్, ఛాతీ నొప్పి, గుండె కొట్టుకునే విధానంలో లోపం, పల్స్‌లో తేడా, ఛాతీలో సరసరలుంటాయి.

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు:** ఇసిజి, ఎక్స్ రే (లంగ్ ఇన్ఫెక్షన్, పెరికారినడయల్ కాల్సిఫికేషన్), ఎలక్ట్రో కార్డియో గ్రామ్, ఎకో కార్డియోగ్రామ్. కార్డియాక్ కాథటరైజేషన్, ట్యూబర్క్యులిన్ టెస్ట్, ఎండో మయోకారినడయల్ బయాప్సీ, సిటి.ఎమ్.ఆర్‌ఐ స్కానింగ్ రక్త పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేయాలి.

**కాంప్లికేషన్స్:** కార్డియోమయోపతీ, కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్, ఎపిడిడైమిస్, లారింజైటిస్, కిడ్నీ, బ్లాడర్ ఇన్ఫెక్షన్స్, టిబి ఎంటరైటిస్, టాక్సేమియా, మయోకార్డైటిస్, మయోకార్డియల్ డిజనరేషన్, న్యూమో

**వ్యాధి చికిత్స:** వైద్య పర్యవేక్షణలో జరగాల్సి ఉంటుంది. ఇన్ఫెక్షన్ ఎక్కువగా లేనప్పుడు ఎక్కువ కేసుల్లో చికిత్స 9-12 నెలలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆక్టివ్ డిసీ.జ్ ఉండి సెకండరీ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు వైద్య చికిత్సకు టైమ్ పడుతుంది. జీవితాంతం మందులు (ఆంటి ట్యూబర్క్యులర్) వాడాల్సి ఉంటుంది.

**సైడ్ ఎఫెక్ట్స్:..** 1. లివర్ ప్రాబ్లమ్స్ (వికారం, దురదలు, జ్వరం, చర్మం పసుపు వర్ణంలో ఉండడం) 2. కంటి సమస్యలు-చూపులో తేడా, అంధ్యత్వం 3. న్యూరో సమస్యలు-తిమ్మర్లు, చచ్చుగా ఉండడం, న్యూరోపల్ తరచూ స్కానింగ్

**ఆధ్యాత్మికం**

# మహాభారతము

**వృషపర్వుడు రాక్షసరాజు.** ఆయన వద్ద పురోహితుడు శుక్రాచార్యుడు. రాకుమార్తె శర్మిష్ఠ, శుక్రాచార్యుని కుమార్తె దేవయాని. ఒక రోజు కొందరు చెలికత్తెలతో కలిసి శర్మిష్ఠ, దేవయాని వనవిహారానికి వెళ్లి ఒక కొలనులో స్నానం చేస్తుండగా పెద్ద సుడిగాలి వచ్చి వారి వస్త్రాలన్నీ చిందర వందరగా ఎగిసి పడ్డాయి. వారంతా నీళ్ళలో నుండి త్వరత్వరగా బయటికి వచ్చి ఎవరికి ఏ వస్త్రం దొరికితే దాన్ని ధరించారు. రాజకుమారి శర్మిష్ఠ దేవయాని దుస్తుల్ని ధరించింది. రాకుమారి శర్మిష్ఠ వస్త్రాలే. వాటిని ధరించటానికి ఇష్టపడని దేవయాని శర్మిష్ఠతో 'నేను బ్రాహ్మణ కన్యను, నీకు పూజ్యురాలను. నీవు కట్టిన మలిన వస్త్రాన్ని నేను కట్టుకోను అనింది. శర్మిష్ఠ కోపంతో, నా తండ్రి రాజు, నీ తండ్రి నా తండ్రిని ఆశ్రయించి బ్రతుకుతున్నాడు, అని అంటూ దేవయానిని ప్రక్కన ఉన్న పాడుబడిన బావిలోకి తీసి వెళ్లింది. వేటకై వచ్చిన యయాతి దేవయానిని బావిలో నుంచి తీసి రక్షించి వెళ్లిపోయాడు. దేవయాని పట్టణంలోకి పోవటానికి ఇష్టపడక అక్కడే కూర్చొన్నది. విషయాన్నంతా తెలుసుకొని శుక్రాచార్యుడు వచ్చి, గొప్ప యజ్ఞాలు చేసిన వారికన్నా కోపం లేనివాడే ఉత్తముడు శర్మిష్ఠపై కోప్పడక ఇంటికి వెళదాం రా' అన్నాడు. వృషపర్వుడు వచ్చి దేవయానితో, ' నీ కోరికేమో చెప్పు, నెర వేరుస్తాను, అన్నాడు దేవయానితో శర్మిష్ఠతో కలిసి వేయి మంది దాసీలు కావాలని దేవయాని కోరింది. శర్మిష్ఠ ఆమెకు దాసి అయింది. (పుటలు 40-43-ఆదిపర్వము) శ్రీ మదాంధ్ర మహాభారతం రామకృష్ణ మఠం. వ్యాస భగవానుడు ఏ గొప్ప సత్యాన్ని, నీతిని నేర్పుతున్నాడో గమనించారా? కులాన్ని గూర్చి అహంకరించరాదు, హోదాను బట్టి విర్ర వీగరాదు, యజ్ఞ యాగాదులను చేయుటకన్నా కోపాల్ని వదలటం శ్రేష్ఠం. ఏ కులస్తులైనా, ఎంత అధికారమున్న వారైన కర్మఫలితాన్ని అనుభవించక తప్పదు. పిల్లలు తప్పువారిని సమర్థించక వృషపర్వుని వలె, శుక్రాచార్యుని వలె వారికి తగిన విధంగా బుద్ధి చెప్పి సరిదిద్దాలి. ఇలాంటి వందల కథలను మనకు అందిస్తుంది మహాభారతం.

**- రాచమడుగు శ్రీనివాసులు**

# నవ్వుతూ మాట్లాడితే అంత అలుసా?

నాయకత్వ స్థానాల్లో ఉన్న చాలామంది మహిళలు ఈ లైకబిలిటీ అనే ఉచ్చులో పడుతుంటారు. అందరిలో మంచివాళ్లుగా పేరొందాలనుకునే తాపత్రయమే ఇది. అయితే, నాయకత్వం అంటే అదొక్కటే కాదు కదా! అవసరమైనప్పుడు కచ్చితత్వంతోనూ, డిమాండింగ్‌గానూ ఉండాలి.




కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వనయత్యాసం ఉంటుండుది. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. మహిళా నాయకురాలిగా ఈ రెండింటినీ సమన్వయం చేసుకోవడం సవాలే. ఎందుకంటే ఎక్కడ మన గురించి చెడుగా అనుకుంటారో అనే భయం. దాంతో బృంద సభ్యులే ఇలా ఇబ్బందికర కామెంట్లు చేస్తున్నా ఏమీ అనలేకపోతారు. ముందు మీరు ఎలాంటి సంశయాలు లేకుండా వాళ్లతో నేరుగా మాట్లాడండి.టీమ్ సభ్యులు ఎలా ప్రవర్తించాలనే విషయాన్ని వాళ్లకు అర్థమయ్యేలా చెప్పండి. మీ మధ్య ఆరోగ్యకరమైన హద్దులూ పెట్టుకోండి. వాటిని వాళ్లు దాటకుండా చూడండి. అప్పుడే మీరు పనిచేయగలుగుతారు. వాళ్లతోనూ పనిచేయించ గలుగుతారు. ఎన్ని చెప్పినా వాటిని పాటించని వాళ్లూ ఉంటారు. అటువంటి వాళ్లను ఎలా డీల్ చేయాలన్నదీ ముందే ఆలోచించు కోవాలి. దానివల్ల ఇలాంటివి మరెప్పుడైనా ఎదురైతే తేలిగ్గా ఎదుర్కో గలుగుతారు. దాన్ని చూసైనా మిగతా వారు జాగ్రత్తగా, హుందాగా మసలుకుంటారు. □

# నలుపు పోయేదెలా..

చెమట. జననేంద్రియాలు, బాహుమూలల్లో ఈ సమస్య మరీ ఎక్కువ. సరిగా శుభ్రం చేయకపోతే దుర్వాసననే కాదు ఇన్‌ఫెక్షన్లూ తోడై ఆ భాగం నల్లగా మారుతుంది. సమస్య తీరాలా.. చిట్కాలివిగో..

చెంచా బేకింగ్ సోడాకు తగినన్ని నీళ్ల పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట స్క్రబ్ చేసి ఆరాక చల్లటి నీటితో కడిగితే సరి. లేదా నిమ్మచెక్కపై వంటసోడా వేసి నల్లగా ఉన్నచోట రుద్దితే సహజ బ్లీచ్‌గా పనిచేసి, చెడువాసననూ దూరం చేస్తుంద.



✦ రెండు చెంచాల యాపిల్ సెడార్ వినెగర్‌కు అరచెంచా బేకింగ్ సోడా కలపాలి. ఈ మిశ్రమాన్ని నల్లగా ఉన్న ప్రాంతాల్లో రాయాలి. ఐదునిమిషాలాగి శుభ్రం చేయాలి. ఇది సహజ క్లెన్సర్‌గా పనిచేసి మృతకణాలను తగ్గిస్తుంది.

✦ప్రతి బ్యూటీ ఉత్పత్తుల్లో ఆలివ్ ఆయిల్‌ను విరివిగా వాడుతుంటారు కదా! అయితే రెండుచెంచాల బ్రౌన్‌షుగర్‌కి చెంచా ఆలివ్‌నూనెను కలిపి నలుపున్నచోట ఐదునిమిషాలు స్క్రబ్ చేయాలి. ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి.

# నేడే విశ్వ సమరం




## టి-20 ప్రపంచ విజేత ఎవరు?

### భారత్, దక్షిణాఫ్రికా మధ్య భీకర పోరు

### తుది అంకానికి వరల్డ్ కప్ 9వ ఎడిషన్

**న్యూఢిల్లీ:** క్రికెట్ సామ్రాజ్యంలో విశ్వ విజేతకై భీకర పోరు జరగనుంది. నేడు భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య వరల్డ్ కప్ ఫైనల్ పోరుకు సిద్ధమైంది. దీంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 టోర్నీ తుది అంకానికి చేరుకోనుంది. బార్బడోస్ వేదికగా 29వ తేదీ రాత్రి 8 గంటలకు ఫైనల్లో మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇందులో అమీతుమీ తేల్చుకునేందుకు టీమిండియా, దక్షిణాఫ్రికా సంసిద్ధులయ్యాయి. వీరిలో ఎవరు ప్రపంచ ఛాంపియన్ ఎవరనేది ఉత్కంఠత నెలకొంది. కాగా ఐసిసి టి-20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 8 ఎడిషన్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం 9వ ఎడిషన్ కొనసాగుతోంది. పూర్తయిన 8 ఎడిషన్లలో భారత్ ఒక్కసారి మాత్రమే ఛాంపియన్‌గా నిలిచింది. రెండోసారి వరల్డ్ కప్‌ను మళ్లీ సాధించుకోలేకపోయింది. టి-20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండీ 8 ఎడిషన్లలో టీమిండియా తన మొదటి మ్యాచ్‌ల్లో ఓటమి కంటే అత్యధిక పర్యాయాలు విజయాలతోనే ప్రారంభమయ్యాయి. టీమిండియా ప్రపంచ కప్ గెలిచి 13 ఏళ్లు అవుతుంది. 2011లో భారత్ చివరిసారిగా ప్రపంచ కప్ సాధించింది. గత ఏడాది వన్డే వరల్డ్ కప్‌లో ఫైనల్స్‌కు చేరినా ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలై రన్నరప్‌గా నిలిచింది. టి 20 వరల్డ్ కప్ విషయానికి వస్తే పొట్టి ప్రపంచ కప్‌ను టీమిండియా 2007 ఆరంగేట్రం ఎడిషనల్‌లో సాధించింది. ఆ తర్వాత 2014 సంవత్సరంలో జరిగిన ప్రపంచ కప్ టోర్నీలో ఫైనల్‌కు చేరినా శ్రీలంక చేతిలో ఓటమిపాలై అప్పుడు కూడా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. మళ్లీ ఇన్నాళ్లకు భారత్‌కు విశ్వ కప్‌ను గెలిచే అవకాశం వచ్చింది. ప్రస్తుత టి 20లో భారత్‌ను విశ్వ విజేతగా నిలపాలని రోహిత్ నాయకత్వంలోని భారత్ టీమ్ గట్టి పట్టుదలతో ఉంది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసి 13 ఏళ్ల విశ్వ విజేతగా నిలవాలని టీమిండియా గట్టి పట్టుదలతో ఉంది. భారత్ జట్టు ఈ టోర్నీలో ఇప్పటి వరకూ అజేయ జట్టుగా కొనసాగుతోంది. అయితే సూపర్-8లో భారత్ కెనడాతో ఆడాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. తదుపరి రెండో సెమీస్‌లో ఇంగ్లండ్‌ను 68 పరుగుల తేడాతో చిత్తు చేసి టీమిండియా ఫైనల్‌కు చేరింది. ఇక దక్షిణాఫ్రికా విషయానికి వస్తే ఈ జట్టు వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరడం ఇదే మొదటిసారి. 1992లో తొలి వన్డే కప్ ఆడిన సఫారీలు ఆ తర్వాత 8 వన్డే ప్రపంచకప్‌లు, 9 టీ 2 ప్రపంచ కప్‌లు ఆడితే తొలిసారి 2024, 9వ ఎడిషన్‌లో ఫైనల్‌కు అర్హత సాధించింది. 33 ఏళ్ల తమ పరిమిత ఓవర్ల క్రికెట్ చరిత్రలో లభించిన తొలి అవకాశాన్ని సఫారీలు అందిపుచ్చు కోవాలని తహతహలాడుతున్నారు. వరల్డ్ గెలవడం దక్షిణాఫ్రికన్ల చిరకాల కోరికగా మిగిలిపోయింది. ఇదిలా ఉంటే మార్క్రమ్ నేతృత్వంలోని దక్షిణాఫ్రికా తొలి సెమీ ఫైనల్లో పలు సంచలనా లకు కారణమైన ఆఫ్గనిస్థాన్‌పై ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఈ టోర్నీలో ఇప్పటి వకూ ఆడిన 8 మ్యాచ్‌లోల్లోన వరుస విజయాలు సాధించిన దక్షిణాఫ్రికా అజేయ జట్టుగా కొనసాగుతోంది.




## ఒక్క రోజే 525 పరుగులతో

# వరల్డ్ రికార్డ్ బ్రేక్

### డాషింగ్ స్టార్ షఫాలీ వర్మ 205తో విధ్వంసం

### చరిత్రను తిరగరాసిన భారత్ అమ్మాయిలు

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళల జట్టు యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మ విధ్వంసంతో వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేసింది. మహిళల టెస్ట్ మ్యాచ్‌లో ఒక్క రోజులో 4 వికెట్ల నష్టానికి అత్యధికంగా 525 పరుగులతో భారత్ అమ్మాయిలు చరిత్రను తిరగరాశారు. 2002లో బాంగ్లాదేశ్‌పై శ్రీలంక 9 వికెట్ల నష్టానికి 509 పరుగులు స్కోర్ చేయడంతో రికార్డు బద్దలైంది. దీన్ని అధిగమించి భారత్ తొలి రోజే 525 పరుగులు చేసింది. చెన్నై వేదికగా చెపాక్ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో శుక్రవారం ప్రారంభమైన ఏకైక టెస్టు మ్యాచ్‌లో మహిళల క్రికెట్‌లోనే డాషింగ్ ఓపెనర్ షఫాలీ అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బౌలర్లను ఉతికి ఆరేస్తూ ఆమె 197 బంతుల్లో 205 పరుగులు, 23 ఫోర్లు, 8 సిక్స్‌లతో చెలరేగిపోయింది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా బ్యాటర్ అనబెల్ 248 బంతుల రికార్డ్‌ను షఫాలీ బ్రేక్ చేసింది. కాగా టీమిండియా నుండి టెస్టుల్లో డబుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్‌గా నిలిచింది. 2002లో అప్పటి భారత్ కెప్టెన్ మిథాలీ రాజ్ ఈ మార్క్ అందుకుంది. అంటే దాదాపు 22 ఏళ్ల తర్వాత మహిళల క్రికెట్‌లో టీమ్ ఇండియా బ్యాటర్ డబుల్ సెంచరీ కొట్టింది. ఇక షఫాలీ ఓవరాల్‌గా మహిళా క్రికెట్‌లో టెస్టు డబుల్ సెంచరీ సాధించిన 10వ బ్యాటర్‌గా నిలిచింది. ఇక వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలతో మెరిసిన మరో ఓపెనర్ స్మృతి మంధాన శతక గర్జన చేసి రఫ్ఫాడించింది. షఫాలీతో కలిసి స్కోర్ బోర్డును ముందుకు నడిపించింది. ఈ మ్యాచ్‌లో మంధాన 161 బంతుల్లో 149 పరుగులు, 26 ఫోర్లు, 1 సిక్స్‌తో అదరగొట్టింది. అయితే ఒక్క పరుగు తేడాతో కెరీర్‌లో తొలి 150 పరుగులు మిస్ చేసుకుంది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 292 పరుగుల భారీ భాగస్వామ్యం నిర్మించారు. ఇది మహిళల టెస్టు క్రికెట్‌లో అత్యధిక తొలి వికెట్ పార్టనర్‌షిప్ కావడం విశేషం. ఇక క్రీజులో హర్మన్ ప్రీత్ సింగ్ 42 పరుగులు, రీచా ఘోష్ 43 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 55 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచడంలో కీలకంగా వ్యవహరించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో దిల్మి టక్కర్ 2 వికెట్లు, క్లర్క్ 1 వికెట్‌ను పడగొట్టారు.

## పోర్చుగల్‌పై జార్జియా విజయం

### ముగిసిన యూరోకప్ లీగ్ దశ మ్యాచ్‌లు



**న్యూఢిల్లీ:** యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొంటున్న తొలి సారే జార్జియాజట్టు నాకౌట్ దశకు అర్హత సాధించింది. దీంతో యూరో టోర్నీ లీగ్ దశ మ్యాచ్‌లన్నీ పూర్తయ్యాయి. గ్రూప్ ఎఫ్‌లోభాగంగా జర్మనీలోని గెల్‌సెస్ కిర్చెస్‌లో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో జార్జియా 2-0 గోల్స్ తేడాతో 2016 ఛాంపియ్ పోర్చుగల్ జట్టుపై సంచలన విజయం నమోదు చేసింది. రెండో నిముషంలోనే క్వరాత్‌స్కెలియా గోల్‌తో జార్జియా 1-0తో ఆధిక్యతను సంపాదించింది. ఆ తర్వాత 57వ నిముషంలో లభించిన పెనాల్టీ కిక్‌ను మికడ్జె లక్ష్యాన్ని చేర్చడంతో జార్జియా ఆధిక్యం 2-0కు పెరిగింది. ఆ తర్వాత ఈ ఆధిక్యాన్ని కాపాడుకున్న జార్జియా విజయాన్ని ఖాయం చేసుకుంది. పోర్చుగల్ దిగ్గజ ప్లేయర్, కెవేటన్ క్రిస్టియానో రొనాల్డో 66 నిముషాల పాటు ఆడి ఆ తర్వాత మైదానం వీడాడు. రోనాల్డోను పక్కా ప్రణాళికతో కట్టడి చేయడంలో జార్జియా డిఫెండర్లు సఫలమయ్యారు. జార్జియా చేతిలో ఓడినపపటికీ ఇదే గ్రూప్‌లో ఆడిన తొలి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన పోర్చుగల్ కూడా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గ్రూప్ ఎఫ్‌లోని మరో మ్యాచ్‌లో టర్కీ 2-1తో చెక్ రిపబ్లిక్‌ను ఓడించి నాకౌట్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. కాగా యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీ లీగ్‌దశ మ్యాచ్‌లన్నీ పూర్తికావడతో ఈ నెల 29నుండి ప్రిక్వార్టర్ ఫైనల్స్ జరుగనున్నాయి.

## ప్రపంచకప్‌లో రోహిత్ సూపర్ రికార్డ్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రపంచ కప్‌లో సూపర్ రికార్డు సాధించాడు. ఐసిసి టి20 వరల్డ్ కప్ చరిత్రలోనే నాకౌట్ మ్యాచ్‌లో అర్థ శతకం బాదిన తొలి భారత కెప్టెన్‌గా అరుదైన ఘనతను అందుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ కప్, 9వ ఎడిషన్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో 68 పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ పోరులో రోహిత్ శర్మ 39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌ల సాయంతో 57 పరుగులతో హాఫ్ సెంచరీ బాదాడు. దీంతో టి20 వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ నమోదు చేసిన మొట్ట మొదటి టీమిండియా సారథిగా నిలిచాడు. 2007 టి20 ప్రపంచకప్ సెమీ ఫైనల్‌లో అప్పటి టీమిండియా కెప్టెన్ ధోనీ 21 బంతుల్లో 36 పరుగులు చేశాడు. ఇప్పటి వరకూ నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్ కెప్టెన్ చేసిన అత్యధిక స్కోర్ ఇదే. ఇప్పుడు రోహిత్ శర్మ ఆ రికార్డును బ్రేక్‌చేశాడు. అలాగే అంతర్జాతీయ టి 20ల్లో అత్యధిక విజయాలు మోదు చేసిన కెప్టెన్‌గాను రోహిత్ శర్మ రికార్డు సృష్టించి తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలోనే అతడు బాబర్ అజామ్ రికార్డును అధిగమించాడు. ఇప్పటి వరకూ 61 మ్యాచ్‌లకు కెప్టెన్సీ వహించిన రోహిత్ శర్మ 49 మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించాడు. బాబర్ అజామ్ 85 మ్యాచ్‌ల్లో 48 విజయాలు అందుకున్నాడు. ఇక టి20 వరల్డ్ కప్ చరిత్రలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన తొలి టీమిండియా బ్యాటర్‌గా కూడా రోహిత్ శర్మ నిలిచాడు. టి 20 ప్రపంచ కప్‌లో ఇప్పటి వరకూ ఈ హిట్ మ్యాన్ 50 సిక్స్‌లు బాదాడు. కాగా టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో 5 వేలపరుగుల మార్క్‌ను టచ్‌చేశాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ 12,883 పరుగులతో అగ్రస్థానంలో నిలిచాడు. ధోనీ 11,307 పరుగులు, మహ్మద్ అజారుద్దీన్ 8,095 పరుగులు, గంగూలీ 7,643 పరుగులతో రోహిత కన్నా ముందున్నారు.

## పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ అథ్లెట్ కిరణ్



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ అథ్లెట్ కిరణ్ పహల్ అర్హత సాధించింది. జాతీయ ఇంటర్ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా పంచకులలో జరిగిన మహిళల 400 మీటర్ల రేసును 50.92 సెకన్లలో ముగించడం ద్వారా విశ్వ క్రీడల బెర్తు దక్కించుకుంది. ఇదే పోటీలో పాల్గొన్న దేవి అనిబ 53.44 సెకన్లలోను, స్నేహ 53.51 సెకన్లలోను వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచారు. 400 మీటర్ల విభాగంలో అర్హత మార్క్‌ను 50.95 సెకన్లగా నిర్ణయించగా, కిరన్ తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కనపరిచింది.


# అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా..

**ముంబై, జూన్ 28:** దేశంలోనే అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా అగ్ర స్థానంలో నిలిచింది. బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా నుంచి వెలువడిన 2024 నివేదిక ప్రకారం గతేడాదితో పోలిస్తే 9శాతం వృద్ధితో 28.6 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువతో టాటా గ్రూప్ మొదటి స్థానం దక్కించుకుంది. ఐపిఎల్ స్పాన్సర్‌షిప్ ద్వారా టాటా గ్రూప్ చాలా లాభపడింది. ఐపిఎల్‌లో టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించడం ద్వారా టాటా బ్రాండ్ విలువ గతంతో పోలిస్తే పెరిగిందని అంచనా వేస్తున్నారు. వివిధ బ్రాండ్‌ల విలువపై పరిశోధన, సలహా సేవలను అందించే బ్రాండ్ ఫైనాన్స్ కంపెనీ నివేదిక విడుదల చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ని స్పాన్సర్ చేయడం ద్వారా టాటా బ్రాండ్ విలువ 9 శాతం పెరిగిందని అంచనా వేసింది. ఒక భారతీయ బ్రాండ్ విలువ దాదాపు 30 బిలియన్ డాలర్లకు చేరుకోవడం ఇదే తొలిసారి. ఇండియన్ మార్కెట్లో టాటా తర్వాత అత్యంత విలువైన బ్రాండ్ ఇన్ఫోసిస్ నిలిచింది. గత యేడాది ఐటి రంగం మందగించినప్పటికీ, ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 9శాతం పెరిగి 14.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బలమైన భారత ఆర్థిక వ్యవస్థ ఇందుకు కారణంగా భావిస్తున్నారు. రెండవ అత్యంత విలువైన బ్రాండ్ ఇన్ఫోసిస్ యొక్క 14.2 బిలియన్ డాలర్ల విలువతో పోలిస్తే, నంబర్ వన్ టాటా బ్రాండ్ విలువ 28.6 బిలియన్ డాలర్ల వద్ద 101.41 శాతం ఎక్కువ. అంటే రెట్టింపు కంటే ఎక్కువ. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ విలీనం తర్వాత, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఇప్పుడు మూడవ అతిపెద్ద బ్రాండ్‌గా మారింది. దీని బ్రాండ్ విలువ 10.4 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఐటి రంగలో బ్రాండ్ విలువ పరంగా టిసిఎస్ బ్రాండ్ 19.2 బిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో ఉంది. గత యేడాది హెచ్‌సిఎల్ టెక్ బ్రాండ్ విలువ 16శాతం పెరిగి 7.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. విప్రో విలువ 8 శాతం తగ్గి 5.8 బిలియన్ డాలర్లకు చేరుకోగా, టెక్ మహీంద్రా అండ్ విలువ 10శాతం తగ్గి 3.1 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బ్యాంకింగ్ బ్రాండ్లలో ఇండియన్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంకు, యూనియన్ బ్యాంకులు రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. టెలికం రంగం బ్రాండ్ విలువలో 61శాతం వృద్ధి కనిపించింది. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి దిగ్గజాలు రాణించడం ఇందుకు దోహదం చేసింది. ఆతర్వాత రంగాలవారీ వృద్ధివిషయంలో బ్యాంకింగ్, గనులు, ఇనుము, ఉక్కు రంగాలు నిలిచాయి.




## టారిఫ్‌లు పెంచిన ఎయిర్‌టెల్..

**ముంబై, జూన్ 28:** టెలికం కంపెనీలు వినియోగదారులకు షాక్ ఇస్తున్నాయి. ఇప్పటికే జియో టారిఫ్‌లను భారీగా పెంచగా, తాజాగా ఎయిర్‌టెల్ కూడా టారిఫ్లను పెంచింది. భారతీ ఎయిర్‌టెల్ శుక్రవారం మొబైల్ టారిఫ్‌లను జులై 3 నుంచి 11శాతం-21శాతం పెంచనుంది. రిలయన్స్ జియో మొబైల్ టారిఫ్‌లలో 12-27శాతం పెంచిన విషయం విదితమే. దీంతో దేశంలోని ప్రధాన టెలికం సంస్థలు టారిఫ్‌లు పెంచడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అపరిమిత వాయిస్ ప్లాన్‌లలో ఎయిర్‌టెల్ టారిఫ్‌ను రూ.179 నుంచి రూ.199కి, రూ.455 నుంచి రూ.599కి, రూ.1,799 నుంచి రూ.1,999కి పెంచినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఎయిర్‌టెల్ తన మొబైల్ టారిఫ్‌లను కూడా సవరిస్తుంది. సవరించిన టారిఫ్‌లు జులై 3, 2024 నుంచి అమల్లోకి వస్తాయి. ఎంట్రీ లెవల్ ప్లాన్‌లపై చాలా తక్కువ ధర పెరుగుదల ఉండేలా మేము నిర్ధారించాము అని భారతీ ఎయిర్‌టెల్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. భారతీ ఎయిర్‌టెల్ భారతదేశంలోని టెల్కోలకు ఆర్థికంగా ఆరోగ్యకరమైన వ్యాపార నమూనాను ప్రారంభించడానికి మొబైల్ సగటు ఆదాయం ప్రతి వినియోగదారు రూ.300 కంటే ఎక్కువగా ఉండాలని పేర్కొంది. ప్రారంభ ట్రేడింగ్‌లో, భారతీఎయిర్ టెల్ షేర్లు రూ.18.25 పెరిగి రూ.1,490.05వద్ద ట్రేడయ్యాయి. వొడాఫోన్ ఐడియా కూడా టారిఫ్‌లు పెంచే అవకాశం ఉంది. ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అక్షయ మూంద్రా కూడా మే 17న ఎర్నింగ్స్ కాల్ సందర్భంగా టారిఫ్ పెంపునకు పిలుపునిచ్చారు. వొడాఫోన్ ఐడియా యొక్క టర్న్ అరౌండ్ వ్యూహం టారిఫ్ పెంపుపై ఆధారపడి ఉంటుంద న్నారు. నెట్‌వర్క్ విస్తరణలో పెట్టుబడి లేకపోవడం వల్ల కంపెనీ నష్టాలను నివేదిస్తోందని పేర్కొన్న విషయం విదితమే.




## రిలయన్స్ టర్నోవర్ రూ.21 లక్షల కోట్లు


**న్యూఢిల్లీ, జూన్ 28:** ముఖేష్‌అంబానీ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి అరుదైన ఘనత సాధించింది. మార్కెట్ విలువపరంగా రూ.21 లక్షల కోట్లతో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ కంపెనీగా రిలయన్స్ నిలిచింది. శుక్రవారం మార్కెట్ ప్రారంభంలోనే కంపెనీ షేరు సరికొత్త గరిష్టానికి చేరింది. ఒకానొక సమ యంలో కంపెనీ షేరు విలువ 1.69 శాతం పెరిగి రూ.3,129కి చేరుకోవడంతో మార్కెట్ విలువ పెరిగింది. దీంతో రిలయన్స్ ఈ ఘనత సొంతం చేసుకుంది. ఈ యేడాది ప్రారంభం నుంచి స్టాక్ విలువ ఇప్పటివరకు 20 శాతానికి పైగా పెరిగింది. తన టారిఫ్‌లను పెంచనున్నట్లు టెలికం సంస్థ రిలయన్స్ జియో ప్రకటించింది. ఒక్కో ప్లాన్ మీద కనిష్టంగా 12.5 శాతం నుంచి గరిష్టంగా 25శాతం వరకు పెంచింది. కొత్త రీఛార్జి ప్లాన్లనూ తీసుకొచ్చింది. కొత్త టారిఫ్ అమలు నాటి నుంచి రోజుకు 2జిబి కంటే ఎక్కువ డేటా ఇచ్చే ప్లాన్లలో మాత్రమే అపరిమిత 5జి డేటా సౌకర్యం ఉంటుందని వెల్లడించింది. ఈ కొత్త ధరలు జులై 3 నుంచి అమల్లోకి వస్తాయి. ఈ ప్రకటనతో షేర్లు పుంజుకున్నాయి. అదే సమయంలో బ్రోకరేజ్ సంస్థలు కూడా సానుకూల రేటింగ్‌లు ఇవ్వడం రిలయన్స్‌కు కలిసొచ్చింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## వాణిజ్యం

**ముంబై, జూన్ 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 210 పాయింట్లు నష్టపోయి 79,032 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 33పాయింట్లు నష్టపోయి 24,010 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ, ఎస్‌పిఐఎన్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో ఓఎన్‌జిసి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా మోటార్స్ అత్యధికంగా లాభపడగా, ఇండస్ ఇండ్ బ్యాంకున భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో హెల్త్‌కేర్, మెటల్, పిఎస్‌యు బ్యాంకు, ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ 0.5-1శాతం పెరగ్గా, బ్యాంకు ఇండెక్స్ ఒకశాతం, కేపిటల్ గూడ్స్ ఇండెక్స్ 0.4శాతం క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5శాతం చొప్పున పెరిగాయి. సానుకూల దేశీయ మార్కెట్లు, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోల కారణంగా భారత్ రూపాయి స్వల్పంగా 0.02శాతం లాభపడింది. జెపి మోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్స్ బాండ్ ఇండెక్స్‌లో భారతీయ బాండ్లను చేర్చడం వల్ల రూపాయి ముందు రోజు 83.3750కి పెరిగింది. అయితే సానుకూల యుఎస్ డాలర్, ముడి చమురు ధరల పెరుగుదల భారీ లాభాలను పరిమితం చేసింది.



## బ్రెజిల్‌లో ‘బజాజ్ ఆటో’ కొత్త యూనిట్

**బ్రసిలియా, జూన్ 28:** ప్రముఖ టూ వీలర్ తయారీ సంస్థ ‘బజాజ్ ఆటో’ బ్రెజిల్‌లో కొత్తప్లాంట్ ప్రారంభించింది. ఈ కొత్త సదుపాయంతో కంపెనీ సంవత్సరానికి 20వేల యూనిట్ల వాహనాలను ఉత్పత్తిచేస్తుంది. ఇప్పటికే వంద దేశాల్లో కంపెనీ తన వాహనాలను విక్రయిస్తోంది. ఈ కొత్త ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. కాబట్టి మరిన్ని దేశాలకు బజాజ్ వాహనాలు ఎగుమతి అయ్యే అవకాశం ఉంది. కంపెనీ ఈ కొత్త ప్లాంట్‌లో తన ఉత్పత్తి సామర్థ్యాన్ని 50వేల యూనిట్లకు విస్తరించనున్నట్లు తెలిసిందే. ఇందులో కేవలం వాహనాలు మాత్రమే కాకఉండా వాహనాలకు కావలసిన విడి భాగాలను కూడా ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ప్రారంభంలో కంపెనీ బజాజ్ డామినర్ బైకులను మాత్రమే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. బ్రెజిల్ దేశంలో ఉత్పత్తి చేసిన డామినార్ బైకులు లాటిన్ అమెరికన్ మార్కెట్‌లో విక్రయించనున్నారు. కంపెనీ సొంత ప్లాంట్ ఏర్పాటు చేయడంతో ఉత్పిత్తి పెరుగుతుంది. తద్వారా కస్టమర్లకు త్వరితగతిన వాహనాలను డెలివరీ చేయవచ్చని బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేష్ శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యేడాది మొదటి ఐదు నెలల్లో బ్రెజిల్‌లో మోటార్ సైకిల్ అమ్మకాలు 20శాతం కంటే ఎక్కువ పెరిగాయి. డేటా ప్రకారం 2024లో దక్షిణ అమెరికా మోటార్ సైకిల్ మార్కెట్ భారీగా పుంజుకుంది. భారతదేశంలో కూడా బజాజ్ ఆటో అమ్మకాలు ఆశాజనకంగానే ఉన్నట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ వెల్లడించింది.



## హెచ్‌సిఎల్ టెక్‌లో బ్లాక్ డీల్..

**ముంబై, జూన్ 28:** హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కు చెందిన 1.24 కోట్ల ఈక్విటీ షేర్లు జూన్ 28, శుక్రవారం విక్రయించారు. మొత్తం రూ.1,788.3 కోట్ల విలువైన బ్లాక్ డీల్ జరిగింది. విక్రయదారులు లేదా కొనుగోలుదారుల వివరాలు వెంటనే తెలియరాలేదు. బ్లాక్ డీల్‌లో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌లో 0.45శాతం ఈక్విటీ వాటా ఒక్కో షేరుకు రూ.1,440.5గామారినట్లు తెలిసింది. ఇదిక్రితం ముగింపుతో పోలిస్తే దాదాపు ఒకశాతం తగ్గింపుతో ఉంది. యుఎస్‌లో బలహీనమైన క్లయింట్ వ్యయంతో ఐటి సంస్థలు కష్టపడుతున్నందున, హెచ్‌సిఎల్ టెక్ స్టాక్ ఈ సంవత్సరం ఇప్పటి వరకు దాదాపు 2 శాతం క్షీణించింది. ఇదే కాలంలో బెంచ్‌మార్క్ నిఫ్టీ50 పది శాతానికి పైగా లాభపడింది. అయితే గత నెలలో ఈ స్టాక్ నిఫ్టీ50ని అధిగమించింది. ఈ వారం మాక్వేరీ హెచ్‌సిఎల్ టెక్ స్టాక్‌పై తన రేటింగ్‌ను ‘అవుట్ పెర్ఫార్మ్’కి అప్‌గ్రేడ్‌చేసింది. అయితే టార్గెట్‌ధరను రూ.1,800కి పెంచింది. ఇది చివరి ముగింపు ధర కంటే దాదాపు 24 శాతం పెరుగుదలను సూచిస్తుంది. హెచ్‌సిఎల్ టెక్, లాభాల మార్జిన్‌లు గత కొన్ని సంవత్సరాలుగా వేగవంతమైన నియామకాలు, వ్యాపార వృద్ధికి మద్దతుగా వర్క్‌ఫోర్స్ విస్తరణ కారణంగా ఒత్తిడిలో ఉన్నాయి. ఇది తాత్కాలికంగా ఖర్చులను పెంచింది. సంస్థ ఇటీవల తక్కువ వేతన స్కేల్స్‌లో ఫ్రెషర్లను ఆన్ బోర్డింగ్ చేయడం ద్వారా నియామక వ్యూహాన్ని మార్చిందని, వర్క్‌ఫోర్స్ ఖర్చులను తక్కువగా ఉంచిందని మాక్వేరీ పేర్కొంది. 2025లో హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్ మార్జిన్‌లుఇప్పటికీ మ్యూట్‌గా ఉండవచ్చని భావిస్తున్న ప్పటికీ, కంపెనీ కొత్త వర్క్‌ఫోర్స్, పెరిగిన వినియోగం 2026, 2027లో మార్జిన్ విస్తరణకు సహాయపడుతుందని పేర్కొంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.